

6-5-66
35పైసలు

ఆంధ్రసచిత్రవార
పత్రిక



రేఖా & మురళీ ఆర్ట్స్ వారి

పద్మనాభం

పొట్టి ప్లీడరు





దర్శకత్వం: K. హేమాంబరధరరావు

నిర్మాత: B. పురుషోత్తం

రచన: భమిడిపాటి రాధాకృష్ణ

సంగీతం: కోదండపాణి







VIJAYA

స్టూడియో: ప్రసాద్ ... వాణీ రిలీజ్

"నాన్నారు ఏడీరు వైళా రని పిల్లలే కాదు పెద్దవాళ్ళ గూడ అడుగుతున్నారు. యీ బొమ్మలకసలు బుద్ధుండదమ్మా" వెం.. మాటలు 4 సం ముల చాలాగొప్ప స్థాయిలో మాట్లాడటం వాస్తవానికి దూరంగా చా విడ్డూరంగా వుంది. మొత్తం మీద సుందరిసూమల పాత్రలలో నిండుతనం వుంది. వారి కరుణరసపు గాథ కఠినాత్ముని గూడ కదలించిందంటే అతిశయోక్తి కాదేమో.

వి. గోపీచంద్. (ఇంకొల్లు)

ఉత్తరాలు

సినిమా

"సామాన్యుని స్వగతం—అవార్డులు" అనే శీర్షికతో సద్విమర్శ చేసిన హైదరాబాద్ సామాన్యుని మేము నల్గురం అభినందిస్తున్నాము.

నిజంగా మొన్న ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల చిత్రాల్లో ఏ ఒక్కటి ఆ యా అవార్డులకు అర్హత కలదిగాలేదు. ఈ అవార్డులు వాటిని నిర్మించిన, లేక వాటిలో నటించిన వ్యక్తులనుబట్టి లేక హైదరాబాద్‌లో వారికిగల పలుకుబడినిబట్టి వచ్చినవి అనిబాగా తెలిసిపోతూంది. అవార్డు నిర్ణేతలు తమ చెప్పు చేతుల్లో ఉంటే ఏమైనా చెయ్యొచ్చు మరి.

మోహన్, రాజారావు, రెడ్డి (హైదరాబాదు)

* * *

సామాన్యుని స్వగతంతో సంపూర్ణంగా యేకీభవించే వారిలో నేనొకణ్ణి. సామాన్యుని స్వగతాన్ని స్వగతంలా వుండిపోనీక నల్గురికి విన్పించిన మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఎందరో సంప్రదించి, ఆంధ్రుల చరిత్రనూ, సంప్రదాయాన్ని కన్నులకు కట్టినట్లు తెరపై చూపే చిత్రాలనూ, సరికొత్త ప్రయోగంతో చలన చిత్ర పరిశ్రమలో నోపరిణామాన్ని తీసుకొచ్చే చిత్రాలనూ ప్రోత్సహించలేని 'అవార్డుల పథకం' వుండి సాధించే దేముంది. వ్యక్తుల పలుకుబడికి, సింహగర్జనలకు ప్రభుత్వం, న్యాయనిర్ణేతల సంఘం లొంగి ప్రవర్తించందన్న అప్రతిష్ఠ తప్పు. అయినా సామాన్యుల స్వగతాన్ని మన్నించే దెవరీకాలంలో ?

ఇకనైనా ప్రభుత్వం యిలాంటి అపోహలకు తావివ్వక ప్రతిష్ఠను కాపాడుకుంటుందని ఆశిస్తూ,

కె. వేణుగోపాల్, (తిరుపతి.)

* * *

ఫిలింఫాన్స్‌వారి ఫిలిం బాలెట్ ఫలితాలు ఆంధ్రపత్రిక ఫిలిం బాలెట్ ఫలితాలు ఒకేలా ఉన్నాయి. పత్రిక ఫలితాలు తృప్తికరంగాలేవని వై. కె. మూర్తి విజయవాడగారు, పాఠకులు ఆశించినవిధంగా వెలువడే బాలెట్ ఫలితాలు ఈసారి వారి అభిప్రాయానికి విరుద్ధంగా వెలువడ్డాయని పాటివాళ్ల శ్యామసుందర్ సత్తెనపల్లి గారు వ్రాశారు. ఈ బాలెట్ ఫలితాలనేవి లాటరీ పద్ధతిగాని, రాష్ట్ర అవార్డుల ఎన్నికవలె ఇద్దరి ముగ్గురి అభిప్రాయాలుగాని కావని, ప్రేక్షకులయొక్క అభిరుచులే నన్నసంగతి మర్చిపోయినట్లున్నారు.

కె. ఆర్. ప్రసాదరావు (గుడివాడ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం 6–5–66
పరాభవనామ సం॥ వైశాఖమాసం బహుళ విదియ
సంపుటము 58 సంచిక : 36

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
9. తంబుచెట్టి వీధి, మద్రాసు-1

క్రొత్త రేట్ల ననుసరించి 14–1–1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	24.50
అర్ధసంవత్సర చందా	12.25

వచ్చేవారమే!

కొత్త సీరియల్ ప్రారంభం

మనలో మాట

ఈవారం మధ్యపేజీలలో ప్రారంభం అవుతున్న కొత్త సచిత్ర వ్యాస శీర్షిక— ఎన్నిటి వీధుల్లో కన్నీటి జల్లులు — గురించి గత నాలుగు వారాలుగా ప్రకటనలు చేస్తూ వచ్చాము... 'సినిమా రంగం'లో కొత్తవారికి వుండే అవకాశాలకు సంబంధించిన అపోహను కొంతవరకైనా తొలగించాలనే ఆశయంతోనే యీ 'వ్యాస శీర్షిక'కు రూపకల్పన చేశాము. ఏ ఒక వ్యక్తినిగాని, ఏ ఒక్క సంస్థనుగాని మనస్సులో పెట్టుకొని, దీన్ని ప్రారంభించటంలేదని మనవి చేస్తున్నాము.

ఇందుకు సంబంధించిన కృషి ప్రారంభమయి, దాదాపు నాలుగు మాసాలవుతున్నది. తన కథ చెప్పిన నటి యమునతోపాటు, యీ రంగంలో వుండే పలువురితో చర్చించిన తరువాతనే, యీ శీర్షిక తయారయింది.

* * *

'కరుణ' సీరియల్ యీవారంతో ముగుస్తున్నది. వచ్చేవారం ప్రారంభం కాబోయే కొత్త సీరియల్‌ను గురించి పోయినవారమూ, యీవారమూ కూడా ప్రకటనలు వేస్తూనే వున్నాము.

* * *

శ్రీమతి ఇందిరాగాంధీ విదేశీ పర్యటనల ఫలితాలు క్రమంగా ఎలా వెలుగులోకి వస్తున్నదీ తెలుపుతూ, శ్రీ శ్రీకృష్ణ యీవారం తమ 'ఢిల్లీలేఖ' వ్రాశారు.

* * *

సినిమా ప్రపంచంలో తరచుగా చర్చకువచ్చే 'నల్లధనం' గురించి శ్రీ, కె. ఎస్. రాము చిన్నవ్యాసం (52 వ పేజీలో) వ్రాశారు. అదే పేజీలో మరో చిన్న 'ముచ్చట'ను ముచ్చటించిన శ్రీ. సుక్థాంకర్ మా పాఠకులకు పరిచితులే. సోవియట్ చిత్రాలను గురించి చిన్న సమీక్ష ఒకటి సినిమా పేజీలో వేశాము.

విషయానుక్రమణిక


ముఖచిత్రం : నూతన నటి 'యమున' ఫోటో: ప్రభాకర్

కథలు :
స్వయంకృతం — 10
శిథిలాంతర నిజం — 14
చివరకు మిగిలింది — 32


సీరియల్ కథ :
[illegible] — 20
కరుణ — 42


శీర్షికలు : వ్యాసాలు: సినిమా.
ఉత్తరాలు — 2, ఈవారం కార్టూన్ — 6, ఢిల్లీలేఖ — 7, వైజ్ఞానిక గాథావళి — 18, బాలసాహితి — 19 ఎన్నిట వీధుల్లో కన్నీటి జల్లులు — 28, చెల్లాయికి ప్రేమతో — 38, వారఫలం — 40, పదచిత్రోత్సవం — 46, సినిమావార్తలు — 51, వార్తలు-విశేషాలు — 53, పుస్తకాలు — 56.


సహాయం కావాలి
ఏమిటే నీ వెనుక దాచావు?


ఇండియా
పాక్ స్థావరాల నుంచి మిజోల విజృంభణ — వార్త


ఎదురు తిరిగిన తోడేలు:
ఆహార మంత్రి కృషి
ఆహారం కొరత


మరి నేనో!
మితవాద కమ్యూనిస్టులు
మితవాద రాయబార వర్గం యిటీవలనే మాస్కో వెళ్లింది!



శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని పదవికి శ్రీ మొరార్జీ దేశాయితో పోటీచేసినతర్వాత తొలిసారిగి ఏప్రిల్ 17 వ తేదీన విమానంలో ఉదయపూర్‌కు వెళ్ళినప్పుడు పాలం విమానాశ్రయంలో తీసిన ఫోటో.

న్యూ ఢిల్లీ లేఖ

వెలుగులోకి వస్తున్న ప్రధాని పర్యటన ఫలితాలు

ప్రధాని పర్యటన ఫలితాలు యిప్పుడిప్పుడే వెలుగులోకి రావటం ప్రారంభించాయి. సహాయాన్నందించే మిత్ర దేశాలతో ప్రపంచ బాంక్ వాషింగ్‌టన్‌లో సమావేశాన్ని జరిపింది. భారతదేశం ఋణాన్ని — అసలు, వడ్డీ, లేక రెండూ కలిపి—తిరిగి యిచ్చేందుకు సహాయాన్నందించే దేశాలు ఒక సంవత్సరం మారిటోరియం యివ్వాలని ప్రపంచ బ్యాంక్ సూచించిందన్న విషయం న్యూఢిల్లీలో అందిన సమాచారాన్నిబట్టి విశదమవుతున్నది. వడ్డీపై మారిటోరియం సహాయాన్నందించే దేశాలు కనుక యిచ్చినట్లయితే, అసలును తీర్చటానికి ప్రపంచ బాంక్ ఋణాన్ని అందించటానికి అంగీకరించింది. ఈ అంశం యునైటెడ్ కింగ్‌డమ్ విషయంలో స్పష్టం అవుతుంది. భారతదేశం యునైటెడ్ కింగ్‌డమ్‌కి సుమారు 3.75 కోట్ల రూపాయలు అసలు వడ్డీలతో కలిపి చెల్లించాల్సివుంది. బాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ పరిస్థితి దృష్ట్యా చూస్తే ఆ మొత్తాన్ని యునైటెడ్ కింగ్‌డమ్ అలక్ష్యం చేయదని తేటతెల్లమవుతున్నది. అది ఏటా సుమారు 45 కోట్ల ఋణాన్ని యివ్వాల్సిన ఒప్పుదల కూడా ఉంది. చాలా దేశాల విషయంలో యిది నిజమే కావచ్చు. అయితే కొన్నిదేశాలు పన్నెండు నెలల మారిటోరియంకు అంగీకరించవు. ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా వచ్చేవారం వాషింగ్‌టన్‌లో మాట్లాడే సమయంలో ఈ సమస్య సంపూర్ణంగా ప్రస్తుతమవుతుంది. ఆయన చర్చలు ముఖ్యంగా ప్రపంచబాంక్‌తోనే జరుగుతాయి.

భారతదేశం ఆర్థిక పరిస్థితిపై ప్రపంచ బాంక్ నిర్దుష్టమైన అభిప్రాయాన్ని కలిగి ఉందనటంలో రహస్యం ఏమీ లేదు. బెల్ సంఘం భారతదేశంలోని పరిస్థితిని కూలంకషంగా పరిశీలించి ప్రపంచ బాంక్ అధ్యక్షుడైన శ్రీ జార్జి వుడ్‌కి తన నివేదికను సమర్పించింది.

విదేశీ సహాయం అవసరం ఎంత అన్న విషయంపై ప్రపంచ బాంక్‌కు ఒక నిర్ణయం అంటూ ఉంది. సహాయం కావలసినటువంటి సంస్థకు విదేశీ ప్రయివేటు పెట్టుబడి లభ్యమయ్యే అవకాశం ఉందా అనేది కూడా గమనించాల్సిన అంశం. చమురు అన్వేషణ విషయంలో ఈ విషయాన్ని గమనించవచ్చు. చమురు అన్వేషణకు విదేశీ ప్రయివేటు పెట్టుబడి లభ్యంఅయ్యే అవకాశం

ఉన్నా భారతదేశం పెద్ద పెద్ద మొత్తాలతో విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చుచేస్తూ ఉంది.

శ్రీ అశోక్‌మెహతా పథకానికి సంబంధించని సహాయం కావాలంటారు. కాని ప్రపంచ బాంక్ దాన్ని వ్యతిరేకిస్తుంది—కొన్ని ముఖ్యమైన వాటికితప్ప. అంతేగాకుండా సహాయం పొందిన పథకాలు త్వరగా అమలు జరుగుతున్నాయా అనేది కూడా ప్రపంచ బాంక్ పరిశీలించాల్సి ఉంది.

శ్రీ అశోక్‌మెహతా న్యూయార్కులో మాట్లాడుతూ, తానక్కడికి వెళ్లింది భారతదేశం సమస్యల్ని వివరించడానికే నన్నారు. ఆయన ఈ సమస్యల పరిష్కారాన్ని ఎలా ముగిస్తారో తెలుసుకోవాలని ప్రపంచ బాంక్ ఉద్దేశ్యం.

ప్రస్తుతం షేర్ మార్కెట్‌లో వచ్చిన మాన్ద్యం ఆరి కరెంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి ప్రారంభమూ లేక కొద్దికాలానికి ఏర్పాటయ్యే పరిమితమైనదా అన్న విషయాన్ని కూడా శ్రీ అశోక్ మెహతా వివరించాల్సి ఉంటుంది.

4,000కోట్ల రూపాయల విలువగల విదేశీ మారకంతో ముడిపెట్టబడిఉన్న ప్రణాళిక పరిమాణంకూడా చర్చలోని మరొక అంశం. శ్రీ మెహతా ఇక్కడ కూడా బెల్‌సంఘాన్ని ఎదుర్కోవాల్సిఉంటుంది. వర్షాభావం, భారత పాకిస్థాన్ తగాదాలతో సంబంధంలేని మూడవ ప్రణాళికలోని అవరోధ తనకలకు కూడా ఆయన సమాధానం చెప్పాల్సిఉంటుంది. ప్రస్తుతం ఉన్న అభివృద్ధి ఆశించిన దానికి భిన్నంగా ఉన్నందుకు కొంత సంబంధం ఉంటుంది.

యునైటెడ్ కింగ్‌డమ్ జాతీయ ఆర్థిక అభివృద్ధి సంఘం ఈమధ్య నివేదికలో ఈ క్రింది విషయాలను తెలిపింది:—

ఉత్పత్తిని, సమగ్ర ధనాగా పెంచడం అన్నది అభివృద్ధి కార్యక్రమాలకంటే ముఖ్యమైనది, మొదట గమనించాల్సింది. ఎగుమతులను వీలైనంత ఎక్కువ చేయాలి. జన బాహుళ్యం కలిగి ఉండి అభివృద్ధి తక్కువగా ఉన్న ప్రాంతాల ప్రజలకు ఆర్థికాభివృద్ధి మానవశక్తిని స్థానికంగా వినియో-

న్యూఢిల్లీ లేఖ

గించుకోవాలి. ఆధునికమైన ఏర్పాట్లను పరిశ్రమలో ప్రవేశపెట్టి పొదుపు ద్వారా, పరిశ్రమకు కావలసిన, పెరిగిపోయే అన్ని రకాల అవసరాలకు ధనాన్ని సమకూర్చుకోవచ్చు.

ఈ సంవత్సరం భారతదేశానికి "ఉత్పత్తి సంవత్సరం." కానీ దాదాపు అవి రంగాల్లోనూ ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రోత్సాహం అవసరం. అసమగ్ర పెరగటం వల్ల ఉత్పత్తి పెరుగుదల దెబ్బతింటుంది. ధరలకు ఒక నిర్ణీతమైన స్థాయి అంటూ లేదు. ధరలు రోజు రోజుకీ పెరుగుతూ భారతదేశం వస్తువులు లాభదాయకం కానట్లువిగా తయారవుతున్నాయి. ఉత్పత్తి ఖర్చులు పెరగటంతో ధరలు పెరిగిపోతున్నాయి. కాగితాలమీద తప్పితే భారతదేశానికి ధరల విషయంలో ఒక విధానం అంటూ లేదు. సామ్యవాద దృష్ట్యా లాభాలను అదుపులో ఉంచుతారు. కానీ ప్రస్తుతంనే నడుస్తున్న పంథాలో వచ్చే లాభం చాలా తక్కువ. అవి తయారుచేసే వస్తువులధరలు సగాగ్రం ఆకాశాన్నంటుతుంటాయి. దీనివల్ల ఎగుమతులలో కలిగే నష్టాలు అధికమవుతున్నాయి.

ఈ సంఘం ధరలు, ఆదాయం విషయంలో కొన్ని ఆసక్తికరమైన విషయాల్ని తెలుపుతుంది.

జాతీయ అభివృద్ధి, ఇదివరకటి ఆదాయాల పెరుగుదల వల్ల ... ఉత్పత్తి సంబంధమైన, యితర ఆదాయాలు 1964లో ఉత్పత్తి ... కంటే, విపరీతంగా పెరగటం సంభవించింది. ఇప్పుడు మళ్లీ ఉత్పత్తి ఖర్చులు, ధరలు విపరీతంగా పెరుగుతాయి.

ఎగుమతులలో అంతర్జాతీయ పోటీని ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా కాకపోతే ఈ ధరల పెరుగుదల బాలన్స్ ఆఫ్ పేమెంట్స్‌పై బాగా దెబ్బతీస్తుంది. అభివృద్ధి అవకాశాలు కూడా కుంటుపడ్డాయి.

గత రెండు సంవత్సరాలనుంచి మన పోటీదారులు చాలామంది పరిశ్రమ ఖర్చులను మనకంటే ఎక్కువ చేశారన్నది వాస్తవమే. కాని వాళ్లు పోటీని ఎదుర్కోడానికి తగిన ధరలనే ఉంచగలిగారు. వాళ్ల ఎగుమతి ఖర్చుల పెరుగుదల మన ఎగుమతి ఖర్చుల పెరుగుదలకంటే తక్కువగా కన్పిస్తుంది. ప్రపంచ వాణిజ్యంలో మన పాత్ర నానాటికీ పేలవమైపోతున్నదనిపిస్తున్నది. దేశంలో ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి ఖర్చుకంటే అధికంగా పెరగటాన్ని మనం భరించలేము. బ్రిటన్ సమర్థతను, అధికోత్పత్తిని సాధించడానికి స్థిరమైన ధరలే ముఖ్యకారణం. ఇందువల్ల యిదివరకటికంటే ఆదాయాల పెరగటం, ధరలు మారకుండాఉండటం వల్ల పడుతున్నది. ఆదాయాలు—లాభాలు, జీతాలు కూడీ—జాతీయ ఉత్పత్తిస్థాయిని మించి మాత్రం పెరగవు.

ఆదాయాల విషయం ఈ సంఘం కూలంకషంగా చర్చించింది. ఆదాయాలు, ధరల విషయంలో జాతికంతటికీ బాధ్యత ఉందని ఎక్కువ ఉద్యోగావకాశాలను, అభివృద్ధిని సాధిస్తే అందరూ పంచుకోవాలని కూడా ఈ సంఘం గుర్తించింది. పెరిగితులు నాటికి ఆదాయాలు కూడా మారుతూ ఉంటాయి కనుక కొన్ని క్లిష్టమైన సమస్యలు కూడా తప్పకుండా ఉంటాయి. దీర్ఘకాలికమైన అభివృద్ధిని సాధించడమే ఈ సమస్యల కన్నింటికీ సరైన పరిష్కారం.

ఆదాయాలు, ధరలు విషయానికి సంబంధించిన వ్యక్తుల నిర్ణయాలలో లోపాలు ఉండకూడదని, పెరిగిపోయిన అలాంటిది సంభవిస్తే పోటీ పరిస్థితి మరింత తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందని తద్వారా అభివృద్ధి కార్యక్రమానికి ఆటంకం ఏర్పడగలదని కూడా ఈ సంఘం తెలియజేసింది.

ఈ నివేదికలోని విషయాలు ఇంతవరకూ బయటికి రాకపోయినా బెల్ సంఘం వాషింగ్టన్‌లో అశోక్‌మెహతాని ఇలాంటి ప్రశ్నలనే అడగవచ్చు.

—శ్రీకృష్ణ



అత్యంత ఆశ్చర్యజనితమైన శ్లాఘ్యులు

మృగములలో సింహం రీతి బట్టలలో విశిష్టమైన...మఫత్‌లాల్ గ్రూప్ షర్టింగులు! వాటి ఘనమైన రాత తరచుదనమును తడిమిచూడండి. మీరు చాలా వంతర సాలన తరుచు ధరించుటలో వాటి దృఢమైన గట్టితనమును గోధించండి. పొడావి లేక చారలవి, చెక్కులు లేక పక్కలవి...ఒక్కసారి వాటిని మీరు ధరించారంటే, మరల మరిదేనితోనూ మీరు సంతృప్తి చెందరు!

మఫత్‌లాల్ గ్రూప్



2×2 "టెరీన్/కాటన్, ప్రింటెడ్, టెరిలైట్, మెర్సిరైజ్డ్ అండ్ ఫైన్ క్వాలిటీ కూడా గలవు.

న్యూశోరక్ (శోరక్) అహమదాబాద్. న్యూశోరక్. నదియాడ్. స్టాండర్డ్. బొంబాయి. స్టాండర్డ్ (న్యూచైనా). బొంబాయి. స్టాండర్డ్ దేవాస్. సాస్సూన్. బొంబాయి. సాస్సూన్. (న్యూయూనియన్) బొంబాయి. సూరత్ కాటన్. సూరత్ మఫత్‌లాల్ ఫైన్. నవసారి.

మరొక క్రొత్త విషయం!
మఫత్‌లాల్ గ్రూప్

LPE Aiyars M. 90 Tb



స్వయంకృతం

క్రోవి రామమోహనశాస్త్రి





"డియర్ రామం! నా పరిస్థితులు నీకు తెలియనివి కావు. క్షణం తీరిక కాకుండా సతమతమవుతున్నాను. రాలేకపోయినందుకు మన్నించు. సరోజను నా బదులుగా క్షమాపణలు కోరు. వీలైతే లెటర్ రాయి.

నీ.....ప్రభాకరం."

గట్టిగా నిట్టూర్చాను. ప్రభాకరం నుండీ యిలాంటి ఉత్తరాలు అందుకోవడం నాకు కొత్తకాదు. ఎప్పుడూ యింతే! అయినా ఈవేళ నా మనస్సులో తీవ్రమైన కల్లోలాన్ని రేపింది వాడి, మూడు ముక్కల ఉత్తరం. దేశంలో ప్రభాకరంలా వ్యాపారం చేస్తూ లక్షలార్జిస్తున్న వాళ్ళు అనేకమంది. ప్రభాకరంలాంటి వాళ్ళకే కాదు. ప్రతి వ్యక్తికీ డబ్బు సంపాదించి జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనే ఉంటుంది. ప్రస్తుత ప్రపంచంలో డబ్బు దేవుడి కంటే ఆధిక్యత సంపాదించిందన్నా అతిశయోక్తి ఉండదు. అయితే! ఆ డబ్బుకోసం జీవితంలో సంప్రాప్తమయ్యే మధురాతి మధురమైన అనుభూతులను కాలదన్నుకుంటామా? డబ్బుతో కొనుక్కోలేని అపూర్వానుభవాలను త్యాజ్యాలు చేసుకుంటామా? ఈ చర్చకంటె ముందు ప్రభాకరాన్ని గురించి రెండు ముక్కలు చెప్పడం అవసరం.

ప్రభాకరం చాలా మధ్యతరగతివాడు కాడు. సంపన్నుడు. తల్లిదండ్రులు చిన్నప్పుడె పోయినా పిల్లా జల్లా లేని విధవ మేనత్తగారొకావిడ పెంచి పెద్దజేసి విద్యాబుద్ధులు నేర్పించింది. పాపం! వాడి పెళ్ళిచేసి తనువు చాలించాలనుకుంది కాని ఆవిడకా యోగ్యతను భగవంతుడు రాయలేదో ఏమో విశ్వనాథంగారి ఏకైక పుత్రిక సరోజను మేనల్లుడి కివ్వడానికి నాయపరుచుకున్న వెంటనే హృద్రోగంతో కన్ను మూసింది. ప్రభాకరం ఏకాకి అయ్యాడు. నా అనుకునేవాళ్ళు కరువైనా మేనత్తగారిదీ, తల్లిదండ్రులు వదలి పోయినదీ సో నాలుగు లక్షల చిల్లర ఆస్తి అతనికి తోడుగా నిలచింది.

సుందరమ్మగారు పోయిన తర్వాత విశ్వ

నాథంగారి పరిస్థితి ఇరకాటాన పడింది. ఆయనకు రక్తపుపోటు. ఆయన భార్య విమలమ్మగారూ రోగిష్టి మనిషే! ఏక్షణాన ఎలాంటి విషమ ఘడియలు సంప్రాప్త మవుతాయోనని వోపక్కా, కూతురిపెళ్లి తన చేతులమీదుగా చెయ్యగలనో లేనో అని మరోపక్కా బెంగపడిపోయారు. బెంగపడి పోయేందుకు కారణం ఆర్థికంగా వెనుక బడిన వాడేమీ కాదు. అయినా కాలపాశం ఏ క్షణాన లాగివేస్తుందో అని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుక్కూచున్న జబ్బుమనిషాయె! తను పోయాక పరిస్థితు లెలా మారతాయో అని బాధపడుతున్నా డాయన.

ఆ స్థితిలో ఒకరకంగా ఆయన మనశ్శాంతికి దోహదంచేసిన వ్యక్తిని నేను. ఈ సంగతిని నే నెన్నడూ సగర్వంగా చెప్పుకోను. వినయంగా, కృతజ్ఞుడిలా చెప్పుకుంటాను. ఆయన వ్యక్తిగతంగా నాకు చేసిన సాయం అలాంటిది. ఈవేళ నేను బి. కాం. పాసై బాంక్‌లో మూడువందల రూపాయిలు తెచ్చుకుంటూ, ఒక్కగానొక్కడి నైనందుకు మా అమ్మకూ, నాన్నకూ సంతోషాన్ని కలిగిస్తున్నానంటే అందులో నా ప్రయోజకత్వం ఏమీలేదు, విశ్వనాధంగారి చలవ. స్కూలుఫైనలు చదువుకే జీతం కట్టేందుకు నానా అగచాట్లు పడ్డ నాబోటివాడు కాలేజీ చదువులను ఆశించడం ఎలా సంభవం? కాని అనుకోనివిధంగా విశ్వనాధంగారు మా నాన్ననూ, నన్నూ ఒప్పించి తమ కుమార్తె సరోజతోపాటు కాలేజీలో చేర్పించారు నన్ను. అలాంటి విశాలహృదయులెక్కడో అరుదుగా కనిపిస్తూంటారు.

నేనే ఆరోజు ప్రభాకరంతో విశ్వనాధంగారి సమస్యాన్నిగురించి వివరంగా చెప్పాను. వాడు [illegible] నవ్వాడు.

"నాకు మా సుందరమ్మత్త మాటను దాటి నడవాలని ఏ కోశానా లేదురా రామం! అయినా సరోజ నాకు నచ్చకపోలేదా! కాని పెళ్ళికిమాత్రం కొంతకాలం వేచి ఉండక తప్పదు. కూర్చుని తింటె కొండ అయినా కరిగిపోతాయంటారు. అందులో నేను లక్షలాది ఆస్తికి యజమానిని. ఊరికే కూర్చుంటే నా ఆలోచనలే మూర్ఖాన్ని ఆవరిస్తాయో చెప్పలేను. అందుకే వ్యాపారం చెయ్యాలనుకుంటున్నాను. తెంమధ్య నాకు కలవలేదుగాని రాజధానిలో బిజినెస్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లూ చేశాను. వచ్చే వస్సున మన మకాం అక్కడికి మారుస్తున్నాను. అక్కడ స్థిరత్వం వచ్చేందుకు కనీసం అయిదారు మాసాలు పట్టవచ్చు. అంతవరకూ విశ్వనాధంగార్ని వోపికపట్టమను" అన్నాడు. ఆ మూడు ముళ్ళూ పడ్డాక ప్రారంభించవచ్చుకదా అంటూ అనేక విధాల నచ్చచెప్పడానికి ప్రయత్నించి విఫలుడ్ని అయినాను. చివరకు విధిలేక 'మాట తప్పను' అని వాడిచేత ఒట్టు వేయించుకుని తిరిగొచ్చాను. విశ్వనాథంగారి మనస్సు కాస్త తేలిక పడింది.

సరిగ్గా ప్రభాకరం రాజధానీ నగరానికి వెళ్ళి సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరకాలంలోనూ ఒకసారి విశ్వనాధంగారూ, రెండుమార్లు నేనూ వాడి దగ్గరికి వెళ్ళొచ్చాం. వ్యాపారం నాలుగింతలయింది. డబ్బు సంపాదించటమే వాడి ధ్యేయమైనట్టేవుంది పరిస్థితి చూడగా. జీవితానికి సంబంధించిన అతి ప్రధానమైన సమస్యలకంటే డబ్బే వాడికి ముఖ్యమైపోయిందేమోననిపించింది నాకు. వీలు దొరికిన వెంటనే తెలియపరుస్తాననిమాత్రం వాడి జవాబు.

పక్షం రోజుల క్రిందట అకస్మికంగా విశ్వనాధంగారికి రక్తపుపోటు వచ్చింది. నాకు కబురందిన తక్షణం ఆయన్ని చూచేందుకు వెళ్లాను. నే వెళ్ళేసరికి అప్పుడే ఇంజక్షనిచ్చిన డాక్టరు వెళ్లిపోతున్నాడు. నే నడిగిన ప్రశ్నకు "ఫరవాలేదు" అని జవాబిచ్చి వెళ్ళాడాయన.

గదిలో మంచంమీద తెరిచిన కళ్లతోనే ఉన్నారు, విశ్వనాథంగారు. నన్ను చూచి, "కూర్చోవోయ్" అన్నాడు కుర్చీచూపుతూ.

"ఎలా వుంది?" అనడిగాను.

"ఏముందోయ్! అందునా జబ్బు మనిషిని! ఎలా ఉంటాను?" అన్నారాయన పేలవంగా నవ్వుతూ!

నా మనస్సు ఆర్ద్రమైపోయింది. ఆయన వ్యధ నాకు తెలుసు. మానసిక విశ్రాంతి లేని మనిషికి జబ్బేమీ లేకపోయినా జబ్బుపడిన వాడికన్నా బలహీనుడు కావడం సహజం. ప్రత్యేకించి జబ్బు మనిషికి అశాంతి తోడైతే వేరే చెప్పేదేముంది?

"చూడు రామం! అటు చూడు!" అని గుమ్మంవైపు చూపించా రాయన. తల త్రిప్పి చూశాను. గుమ్మంలో విమలమ్మగారూ, సరోజా సజల నేత్రాలతో నిలబడివున్నారు.

"రామం! సరోజను చూశావా, ఎలా అయిపోయిందో! నేను బ్రతికుండగా దాని ముద్దూ ముచ్చటా తీర్చగలనంటావా?" అన్నారాయన, బాధగా.

"మీరలా బాధ పడితే వారికి వోదార్పేది చెప్పండి!" అన్నాను.

"ఇచ్చిన మాట తప్పాలనిలేదు రామం! ఎలా ఉంటుందో? అన్ని విధాలా నాకు నచ్చిన సంబంధం. డబ్బుంది! చదువుంది! అన్నింటిలో సమర ఉ ఉన్నాడు. కూతురి భవిష్యత్తు సుఖమయం చెయ్యాలని నా కోరిక! ఏమో!" అని నిట్టూర్చా రాయన.

"ప్రభాకరం మాట తప్పిపోడని నా దృఢ విశ్వాసం! మీరతన్ని శంకించ వలసిన పనిలేదు. నే నీరోజే అతనికి ఉత్తరం రాసి తప్పకుండా వచ్చేట్టు చేస్తాను. అవసరమైతే నేనే వెళ్తాను." అన్నాను, ధైర్యం చెప్తూ!

"ప్రయత్నించు రామం! స్వవిషయంగా భావించు" అన్నా రాయన.

"అది నా బాధ్యతండీ!" అంటూ గదిలోంచి హాల్లోకి వచ్చాను. విమలమ్మగారు నిర్లిప్తంగా నావేపు చూసింది. తలదించుకుని మెల్లిగా బైటికి నడిచాను. వీధిగుమ్మం దాటుతూండగా, "రామం" అన్న పిలుపు. వెనుదిరిగి చూశాను. సరోజ!

"రామం! ఈ వేళే ప్రభాకరానికి ఉత్తరం రాస్తావనుకుంటా!" అనడిగింది సరోజ. ఆమె గొంతు రుద్ధమైవుంది.

"అవును సరోజా!" అన్నాను.

స్వయం కృతం

"ఏం రాయదల్చుకున్నావు?"

"నేనేం రాస్తానో నీకు తెలీదా?"

"తెలుసుకాని, నే నన్నానని రెండు మాటలు రాస్తావా?"

"ఏమిటవి? పోనీ నువ్వే రాయకూడదూ?"

సరోజ క్షణం ఆగి "ఎప్పుడూ అలవాటులేనిదీ, మనస్సుకి ఇష్టంలేనిదీ చెయ్యడం నా స్వభావంకాదు రామం! అయినా పరిస్థితులకు మనం బానిసలం! సమస్యలను కాలమే పరిష్కరిస్తుంది!" అంది.

నా కా మాటలో, అర్థంగానిదేమీలేదు అయినా ఏదో నా వూహకందని భావం ఉన్నదేమో అని సందేహం కలిగింది ఆమె కళ్ళలోకి చూడాలని ప్రయత్నించాను ఆమె మొహాన్ని పక్కకి తిప్పుకుంది

"ఒకానొక నిర్ణయానికి రావడానికి చాలాకాలం పడుతుంది కాని ఆ నిర్ణయానికి వచ్చి కార్యాచరణకు పూనుకునే లోపల పరిస్థితులెలా మారుతాయో చెప్పలేం! కాలం మనకోసం కాచుకోదు రామం! కదూ?" అన్నది

"నిజమేనేమో, సరోజా! ఇప్పుడు నేనా విషయాన్ని గురించి ఆలోచించే స్థితిలో లేను" అన్నాను

"ఆలోచించు రామం! ఆరెండుముక్కలే నావిగా వ్రాయి" అంటూ సరోజ కళ్ళు తుడుచుకుని లోపలికి వెళ్ళిపోయింది

బరువుగా అడుగులువేస్తూ, రోడ్డుమీదికి వచ్చాను ఇప్పటివరకూ ప్రభాకరం ఎవర్నను గురించి నాకేటి అనుమానమూ లేదు ఇప్పుడిప్పుడే నా అవ్యక్తమైన సందేహాలు కలుగి సాగినై వాడెందుకిలా తాత్సారం చేస్తున్నాడు? అసలు వాడికి పెళ్ళిచేసుకోవాలని లేదా? లేక సరోజలంటే ఇష్టంలేదా? అదీకాకపోతే విశ్వనాధంగారు తనను అల్లుడ్నిగా చేసుకొనేంత పెద్ద అంతస్థులో లేరనా? ఇవేవీ కాకపోతే వ్యాపారం, డబ్బు సంపాదనఅనే విషవలయంలో చిక్కుకొని జీవితాన్ని మర్చిపోయాడా? ఇవన్నీ జవాబులేని ప్రశ్నలు వీటన్నిటినీ పొందుపరచి సుదీర్ఘమైన లేఖ వ్రాశాను అప్పటికప్పుడే దానికి జవాబే నేను పైన పేర్కొన్న మూడు ముక్కల ఉత్తరం స్వీయ జీవితమూ దృష్టిలోలేక, పరుల సమస్యలనూ అర్థం చేసుకోలేక, తనను నమ్ముకున్న ఒక అబలనూ అర్థంచేసుకోలేని మూర్ఖుడా ప్రభాకరం! వాణ్ణి నా స్నేహితుడుగా తలుచుకుంటున్నందుకు నాకు నిజంగా సిగ్గేసింది

తప్పకుండా వాళ్ళ పెళ్ళింకా నిర్వాటు చేస్తానని విశ్వనాథం గారికి మాటయిచ్చి ఇప్పుడీ పత్రంతో ఆయనకెలా మొహం చూపించేది? అలా అని మానెయ్యటానికి వీళ్ళని పరిస్థితి అందుకే ఆసాయంత్రమే వారింటికి వెళ్ళాను. హాల్లో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న సరోజ చిరునవ్వుతో ఆహ్వానించింది.

"ఎలావుంది మీనాన్న గారికి?" అనడిగాను.

"పరవాలేదు రామం! అలా షికారుగా వెళ్ళారు కూర్చో!" అంటూ పక్కకుర్చీ చూపించింది థాంక్స్ చెప్పి కుర్చీలో వాలాను.

"ప్రభాకరం నుండి ఉత్తరం వచ్చింది సరోజా!" అన్నాను.

ఆమె మాట్లాడలేదు

"బాధగా వుందా?" అనడిగాను.

"ఎందుకు?" అని ప్రశ్నించింది సరోజ.

తెల్లబోయాను ఆమె తనమనసువిప్పి బాధను చెప్పుకుంటుందని ఆశించి నిరాశ చెందాను


"ప్రభాకరం ఇలాఎందుకు తయారయ్యాడో అర్థంకావడం లేదు సరోజా! వాడివల్ల నీజీవితం నందనవనం కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను కాని......" అంటూ ఆగిపోయాను, ఆమె నవ్వివిని

"త్యాగమూర్తివి రామం! నిన్నభినందించవలసిందే! ఇతరుల సుఖ సంతోషాలతో పాటు నిన్ను గురించి నువ్వాలోచించుకోవాలన్న విషయం విస్మరించకు" అని

(46వ పేజీ చూడండి)

స్నేహానుబంధము

గ్లాసెడు కిసాన్ స్క్వాష్



మొనాకో బిస్కట్లతో కిసాన్ స్క్వాష్... ఎంతో రుచి, మీరెల్లా తీసుకుంటారు.

విలాసవంతమైన యువక ప్రపంచంలో అనుకోకుండా ఆవిర్భవించింది అది కిసాన్ స్క్వాష్! – ఆహా! ఎంతరుచి! – ఉల్లాసవంతమైన విచ్చేలులకు దీని ప్రత్యేకమైన రుచి ఉత్తేజాన్ని కల్గిస్తుంది. అంతకంటె కూడా సహజమైన విటమినులతో ఆరోగ్యదాయకంగా ఉంటుంది – (సీసాలో అసలు పండు కన్పిస్తోంది).

ఆధునాతన జీవిత నిర్మాతలతో సరసముగా చేరండి. ఒక గ్లాసెడు కిసాన్ స్క్వాష్ చెలిమితో.


నారింజ, నిమ్మ, మామిడి ఇంకా ఇతర రకాలనుండి మీకు ఇష్టమైనదానిని వాడండి.

కిసాన్ స్క్వాష్‌తో అసలు పళ్లరుచిని అనుభవిస్తారు

భారతదేశంలో విస్తారంగా అమ్ముడుపోయే స్క్వాష్
కిసాన్ ప్రోడక్ట్స్ లిమిటెడ్, బెంగళూరు.

కథలాంటి నిజం

యర్రంశెట్టి శాయి



చిన్నాలాచిన్న స్టేషను. ఆరోజు బెస్‌లో దిగింది మేమూ, సుభద్ర మరి ఇద్దరు ప్రయాణీకులు. మమ్మల్ని ఆస్టేషనులో వదిలి రివ్వుమంటూ వెళ్లిపోయింది బండి. మేమీ స్టేషనుకి రావడం ఇదే ప్రథమం. ప్రతి సంవత్సరం ఏదయినా అడవికెళ్లి వేటాడటం నాకు సరదా! ఎప్పుడూ లేనిది ఈసారి సుభద్రకూడా నాతోవస్తానని పట్టుబట్టింది. ఈ సంవత్సరం లేళ్లు వేటాడాలని సరదా కలిగింది. మిత్రుల నడిగితే చాకూర్ అనే స్టేషను దగ్గర జింకలు, లేళ్లు బాగా తిరుగుతూంటాయని చెప్పారు.

ప్లాటుఫారం అంతా తేరపార చూశాము. స్టేషను వెనుక రెండుమూడు రైల్వేక్వార్టర్సు తప్పితే మరో ఇల్లు లేదు. జనసంచారమూ లేదు. కాని లైన్ ప్రక్కనే టపాకీవుంది. మెల్లగా స్టేషనువేపు నడిచాము.

"అబ్బ! ఇంత నిర్మానుష్యమైన చోట ఈ రైల్వేవాళ్లు ఎలావుంటారో", అందిసుభద్ర.

"హాయిగా వుంటారు! వాళ్లకేం?" అన్నాను నేను నవ్వుతూ.

స్టేషనులోపల ఇల్లుముందు ఓ యువకుడు కూర్చునివున్నాడు. వయస్సు ఇరవై మూడు సంవత్సరాలుండవచ్చు. ఏకాగ్రదీక్షతో ఏదో చిత్రం గీస్తున్నాడు. మా రాకను గమనించనే లేదు. నేను మెల్లగా దగ్గి "మేవుఐ కమిన్ ప్లీజ్" అన్నాను. ఉలిక్కిపడ్డాడతను. మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయాడు. మరుక్షణంలోనే తేరుకొని "యస్, కమిన్ కమిన్!" అన్నాడు కుర్చీలో నుంచి లేవబోతూ.

"బైఠియే" అన్నాడు హిందీలో, మా వంకే చూస్తూ.

"థాంక్యూ! అన్నట్లు, మీకు తెలుగు వచ్చా?" అడిగాను నేను.

"ఓ! తెలుగు రాకపోవడ మేమిటండీ! మీకు రాదేమోనని హిందీలో మాట్లాడాను. ఇది మహారాష్ట్ర దేశం కదా! మిమ్మల్ని తెలుగు వాళ్లనుకోలేదు. అన్నట్లు మీ పేరు?" ప్రశ్నించాడు.

"విశ్వపతిని! ఈమె సుభద్ర! నా వైఫ్!"

"వెరీ గ్లాడ్ టుసీయూ, నాపేరు నాగేం

దరో!" అన్నాడతను.

మాటల్లో నేను వచ్చిన విశేషం చెప్పాను.

"అట్నయితే! మీరు రేప్పొద్దుట వరకూ ఆగాలి!"అన్నాడతను

"రాత్రికి వాఆతిథ్యం తీసుకొంటే చాలా సంతోషిస్తాను!" తిరిగి అన్నాడతను

"మీరేమీ శ్రమ తీసుకోకండి! మేము టిఫిన్ కారియర్ తెచ్చాము" అన్నాను నేను

"దట్సాల్ రైట్!" నవ్వుతూ అన్నాడతను

"అన్నట్లు మీరు చిత్రకారులను కొంటాను!"

కొద్దిగా ఆగి అన్నాడతను "ఒకప్పుడు!"

"అదేమిటి?" ప్రశ్నార్థకంగా చూశాను నేను

"అవునండి, ఒకప్పుడు నాచిత్రాల్లో జీవం వుండేవి ఇప్పుడులేదు కారణంఈ ఉద్యోగం!"

"ఎందుకని?" అడిగాను

"ఏ ఎస్ ఎమ్ అంటే ఎక్స్‌ప్రోప్రియేట్ మీనింగ్ మీకుతెలుసా?"

"అసిస్టెంటు స్టేషన్ మాష్టరు అనుకొంటాను?"

"అవును! అది అసలు అర్థం! కాని దానికితగిన అర్థం ఎయిమ్‌లెస్ సీయింగ్ మిషన్ అని! రాత్రి, పగలు తేడాలేకుండా తనపని తను చేసుకు పోయే మిషన్‌అది!"

గట్టిగా నవ్వేశాను నేను సుభద్రకూడా నవ్వక వూరుకోలేక పోయింది

"ఓచిన్నకథ వింటారా?" అడిగాడతను "నిజానికది కథకాలేదు నిజమైనసంగతే!"

"ఓ చెప్పండి!"అన్నానుకుతూహలంగా

"పూర్వం భారతదేశంలో అనేకమంది మునులు అరణ్యాల్లో తపస్సు చేసుకుంటూండేవారు. కాని వాళ్లు పూర్తిగా తమ తపస్సులో మునిగిపోయేవాళ్లు కాదు. ఓకంట తమచుట్టూ ఏంజరుగుతుందీ చూస్తూనే వుండేవాళ్లు! అందమయిన అమ్మాయిలు కనబడితే కొంతమంది ప్రేమించి అమాంతం పెళ్లాడేశారు కూడా. ఇలా వుండగా ఓరోజున భగవంతుడికి వీళ్లదంతా కపట తపస్సేమో అని ఓ అనుమానం వచ్చింది రావడమేతడవుగా, ఆరోజు (బెడ్ కాఫీలా) బెడ్ అమృతం దొరకలేదేమో, మాంచి కోపంగా వున్నాడేమో, ఎడ్వాన్సుశాపం ఇచ్చి పారేశాడు. ఏమని? 'మీకు మోక్షానికి ఇప్పట్లో వేకేన్సీలేదు కలియుగంలో జన్మించండి ఆతరువాత ఏమయినా ఖాళీలుంటే చూస్తాను' అని ఆతరువాత ఆయన మునులను బాధపెడుతూ రాక్షసులందరినీ, ప్రైవేటు మీటింగుతో పిలిపించి "ఒరే రాక్షసులూ! మీరు చాలా మంచివారు మిమ్మల్ని ప్రజలు తిట్టినా మీరేం ఫీలవ బోకండి. అరణ్యాల్లో మునులు నన్ను ప్రార్థించుకొంటున్నారు మీరు లేకపోతె నన్ను తలచే వాడెవడు? మీరు ఇంతసహాయం చేసి నందుగ్గాను మీరుమళ్లీ కలియుగంలో ఇదే గ్రేడ్‌లో పుట్టి నన్ను ప్రజలు అప్పుడు కూడా స్మరించు కొనేట్లు చేయండి" అని చెప్పాడు

సుభద్ర నవ్వేస్తోంది

"ఇంతకీ ఈకలియుగంలో మునులెవ్వరు? రాక్షసులెవరు?"

"ఇంకెవరు! మునులందరూ వెంటనే కలియుగంలో అసిస్టేంటు స్టేషన్‌మాష్టర్లుగా పుట్టేశారు పూర్వజీవితంలా అడవుల్లోనే వుద్యోగాలు (తపస్సు కంటిన్యూ చేయడానికి) వాళ్లపిల్లలు చదువుల్లేక పోవడం మూలాన (అడవుల్లో స్కూళ్లు వుండవుగా) నిజంగానే సన్యాసులవుతున్నారు తండ్రుల పూర్వజన్మ కీర్తి నిలబెడుతున్నారు ఇక రాక్షసులు దేముని దీవెన ప్రకారం మళ్లీ మునుల్ని బాధించడానికి వాళ్లమీద ఆఫీసరులయి పుట్టేశారు

ఇదీకథ! కాబట్టి పూర్వజన్మలో నేనో మహామునిని!"

సుభద్ర, నేనూ నవ్వేస్తున్నాము

"మీకు వివాహం అయిందా?"ప్రశ్నించాను నేను

"ఎలా అవుతుంది?"

"అదేమిటి?"

"అంతేమరి! ఇది మరోచిన్న స్కెచ్ లాంటిది. కథకాదులెండి, నేనీ ఉద్యోగంలోకి రాకముందు, నేనూ మాకాలేజీలోనే చదువుతూన్న (మా బంధువులమ్మాయేలెండి) ఓ అమ్మాయి ప్రైవేటుగా ప్రేమించుకొన్నాం ఇద్దరం పెళ్లిచేసుకోవాలని బోలెడు సినీవాగ్దానాలు కూడా చేసుకొన్నాం! అంతే! నేనీ వుద్యోగంలో ప్రవేశించాను ఆఅమ్మాయి ససేమిరా నువ్వు నాకొద్దని కూర్చుంది 'నన్ను పెళ్లాడాలంటే ఈఉద్యోగం వదిలెయ్'మంది. అడవుల్లో జీవితం గడపాలంటే నావల్ల కాదని కుండపగలగొట్టినట్లు (నిజంగా ఆసమయంలో ఆవిడకాలు తగిలి కుండ పగిలిపోయింది) చెప్పింది ఆఖరికి నువ్వు నన్ను పెళ్లిచేసుకోకపోయినా ఫరవాలేదంది"

"ఎందుకనట?"

"ఎందుకేముంది! వాళ్లింటి ప్రక్కన వాటాలో ఒక ఏ ఎస్ ఎమ్ అద్దెకుండే వాడుట అతని భార్య రోజూ అతనితో 'నేనీ ఇంట్లో ఒక్కర్తెనే వుండలేను మీరు ఎప్పుడూ రాత్రి డ్యూటీకి పోతారెందుకు. లక్ష్మమ్మగారి మొగుడూ, విమలమ్మగారి భర్తా ఎప్పుడూ రాత్రిళ్లు ఇంట్లోనే వుంటారు చక్కగా సాయింత్రం పూట సినిమాకుగాని, బజారుగాని పోతూంటారు భార్యల్ని వెంటేసుకొని! పూరీపాడుఉద్యోగంలో మంచి ఎందుకు చచ్చెయ్యరు.? అంతకష్టంగా వుంటే నన్ను పుట్టింటికి పంపించెయ్యండి' అని గోలపెడుతూండేదిట. ఆమాటలు ఈఅమ్మాయి చెవిని బడినయి మొన్నే ఉత్తరం వ్రాసింది అలా అని!"కాని ఇక్కడికొచ్చాక నాకు పెళ్లి వకపోతేనే మంచిదేమో అని పించిందినాకు!"

"ఎందుకని?" విస్తుపోయాను

"ఎందుకనేమిటి? సపోజ్ పెళ్లయిందనుకోండి! భార్యతో ఎక్కడ కాపరం వుండాలి? కొన్ని స్టేషన్లలో వుండటానికి ఇళ్లులేవు ఇక్కడా అదేపరిస్థితి. రావణాసురుడుకూడా సీతని క్వార్టర్సు ఖాళీలేక అశోకవృక్షం కింద బందీచేశాడు. అలాగే ఆ చింత చెట్టుక్రింద నా భార్యని ఉండమనాలి"

"మరి మీ రిప్పుడు ఉండటం ఎక్కడ"?

కథలాంటి నిజం

"ఇంకెక్కడ? ఇక్కడే! ఈ టేబుల్ నుంచి అటు పక్క డ్రాయింగ్‌రూమ్! అటుపక్క గెడ్‌రూమ్! అంటే మీ రిప్పుడు నా గెడ్‌రూమ్‌లో కూర్చుని మాట్లాడుతున్నారన్నమాట! ఆ మూల రెండు గజాలు స్థలం కిచెన్! బయట హోపెన్ బాత్‌రూమ్. "ఇల్లూ కమ్.... ఆఫీసూ ఇది"

ఎంత నవ్వుకున్నా నాకు కొద్దిగా జాలి కూడా కలిగింది అతనిమీద.

బాగా చీకటి పడిపోయింది అతనింకా ఏవేవో మాట్లాడుతూనే ఉన్నాడు సుభద్రకతని మాటలు తమాషాగా ఉన్నవి. నవ్వు తెప్పిస్తోంది.

"ఇక భోజనం చేద్దామంటారా?" అడిగాను నేను.

"వో యస్ అలాగే" అని బలరామ్ ఎవర్నో పిలిచాడు

వో యువకుడు పరుగుతో వచ్చాడు. "ఏంసార్?" అంటూ

"ఆ పెట్టెమీద నా భోజనం కారియర్ వుంది తీసుకురా! పేళ్ళు అవీ అన్నితే!" అంటూ టేబుల్‌మీద పుస్తకాలన్నీ తీసివేశాడు.

"ఇది హోమార్ ఆఫీస్ టేబుల్! ఇప్పుడు డైనింగ్!" అన్నాడు నవ్వుతూ. సుభద్ర మేము తెచ్చిన టిఫిన్ కారియర్ ప్లేట్లు బల్లమీదకు తెచ్చింది బలరామ్ కూడా అతని భోజనం తెచ్చాడు. సుభద్ర అందరికీ వడ్డిస్తోంది.

"చూడండి సిస్టర్! మీరు కూడా భోజనం చేసెయ్యండి!" అన్నాడు అతను.

"అవును సుభద్రా! నువ్వూ కూర్చో!" అన్నాను.

అతని భోజనం నాలుగు చపాతీలూ, కొద్దిగా కూరానూ. అన్నం అసలులేదు. అదే అడిగాను నేను.

"వో బియ్యం సంగతి చాలాకాలం క్రిందట మర్చిపోయాను! ఇక్కడ అలాంటి పదార్థమేమీ దొరకదు. ఇంటి దగ్గర నుంచి తెచ్చుకొందామా అంటే దృష్టి క్షీణ కోటి ఏడిచింది! ఇహను చపాతీలే గతి మరి!"

సుభద్ర అతనికి అన్నం వడ్డించ బోయింది

"హో వద్దండీ అక్కయ్యగారూ! మళ్ళా రేపి చూశామంటే తర్వాత రోజూ అన్నమే తినాలనిపిస్తుంది!" అంటూ వారించా డతను.

అయినా సుభద్ర వినిపించుకోలేదు

"అబ్బ! మీరు చాలా చక్కగా వంట చేస్తారు సిస్టర్!" అని, "మీరు చాలా అదృష్టవంతులు!" అన్నాడు నావేపు తిరిగి

భోజనాలయిపోయినయి.

నేనూ సుభద్రా బయట అరుగుమీద కూర్చుని మాట్లాడుకొంటున్నాము. అతను ఏదో వ్రాసుకొంటున్నాడు. వెన్నెల విరగ కాస్తోంది. అంతా నిశ్శబ్దం!

"అబ్బ! ఎంత హాయిగా ఉందో ఇక్కడ! కామ్‌లైఫ్!" అంది సుభద్ర. స్టేషను గడియారం నీరసంగా పదకొండు గంటలు కొట్టింది

"నాకు నిద్ర వస్తోందండీ!" అంది సుభద్ర

నేను ఫోల్డింగ్‌తెచ్చి రెండు ప్రక్కలు వరండాలో పరచాను.

అతనప్పటికీ ఇంకా ఏదో వ్రాసుకొం టూనే ఉన్నాడు.

"పాపం! మీరు మెలకొని ఉండాలను కొంటాను!" అన్నాను.

"అలవాటయిపోయిందిలెండి. ఒకవేళ సెలవుపెట్టి ఇంటికి పోయినా రాత్రంతా నిద్రపట్టక సతమతమవుతూం టాను!" అన్నా డతను నవ్వుతూ

నామనస్సుకి అతని మాటలు అదోలా అనిపించింది "ప్రకృతికి ఎదురీత!" నేను బయటికి నడిచాను సుభద్ర అప్పటికే నిద్రపోయింది. నాకు ఎంత ప్రయత్నించినా నిద్ర రావడంలేదు వెన్నెలలో అటూ ఇటూ పచార్లు సాగించాను. గడియారం పన్నెండు కొట్టడానికి సిద్ధమవుతోంది. హఠాత్తుగా ఆగిపోయాను ఓ స్త్రీ గొంతు సన్నగా రోదిస్తున్నట్టు వినిపించింది నాకు. అది స్టేషను వెనుకవున్న ఇంటిలోనుంచి విని పిస్తోంది.

"స్టేషనూ!, స్టేషనూ, స్టేషను! అంత ప్రేమగావుంటే ఆ స్టేషన్లోని బ్లాక్ ఇన్‌స్ట్రుమెంటుకే తాళికట్టకపోయారూ? ఆ మిషన్‌తోనే కాపురం చేయకపోయారూ? నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు? ఒక్క దాన్ని అడవిలో చంపడానికా?.....పిల్ల లందరూ ఒకచోట......నే నొక్కదాన్ని బిక్కు బిక్కుమంటూ ఈ ఇంట్లో..... చెప్పండి ఇన్నేళ్ల జీవితంలో నన్నెప్పు డయినా సుఖపెట్టారా? చక్కగా మన సిచ్చి గంటసేపు మాట్లాడారా? ఎప్పుడూ రాత్రిళ్ళు స్టేషనులో, పగలు ఇంట్లో నిద్రా! మిమ్మల్నని ఏం లాభం? నా రాత అలా ఏడిచింది "

వెనుకనుంచి ఎవరో నా భుజంమీద చెయ్యి వేశారు


నాగేందర్ నుంచొని ఉన్నాడు "చూడండి! మీరేమి ఖంగారు పడకండి అది మా స్టేషను మాష్టరు గారింట్లో దిన చర్య ఆయన భార్య పాపం ఈ జీవితంతో విసిగెత్తిపోయింది రోజూ ఆయనకి రాత్రిళ్ళు నిద్రపట్టదు ఏదో పోట్లాడు తూంటాడు నాళ్ళావిడతో!"

"కాని.. "

'కాని.. అడగండి?"

"అవన్నీ నిజాలేనా?"

"నూరుపాళ్ళూ! నాకు రోజూ ఆవిడ మాటలు వింటూంటే ఏమిటో అంతా... .అయోమయంగా అంధకారంగా అనిపిస్తూంటుంది. మీరు నిద్రపొండి చాలా రాత్రయింది" అన్నా డతను వెళ్ళి పోతూ.



తెల్లవారింది సుభద్ర నన్ను లేపుతూంటే మెలకువ వచ్చింది నాకు లేచి స్టేషను లోకి నడిచాను నేను నాగేందర్ అక్కడ కనిపించలేదు. ఓ ముసలాయన అదే కుర్చీలో కూర్చుని ఉన్నాడు.

"రండి! బాగా నిద్రపట్టిందా? నాగేందర్ మీ గురించి చెప్పాడులెండి' అన్నాడు నవ్వుతూ

"ఆ బాగానే నిద్రపట్టిందిలెండి! ఆయన ఏడీ?" అడిగాను

"అతను వెళ్ళిపోయాడు!" అన్నాడో ఏదో వ్రాసుకొంటూ

"ఎక్కడికి?" ఆశ్చర్యంగా ప్రశ్నించాను. "మాతో ఏమీ చెప్పలేదే?"

"అవును! అతను అనుకోకుండా వెళ్ళి పోయాడు అప్పుడప్పుడు అతనికి ఒంటరి తనంమీద విరక్తి కలుగుతుంది వెంటనే బండికి ఇంటికివెళ్ళిపోతాడు మళ్ళీ ఎప్పుడొ వస్తాడో అతనికే తెలియదు అతనిలా గా ఉద్యోగం ఎంతోకాలం చెయ్యడని అనుమానం నాకు...."

నేనేమీ మాట్లాడలేదు తిరిగి వచ్చే శాను.


"మనం వెళ్ళిపోదాం సుభద్రా! నా మనస్సు బావుండలేదు!"అన్నాను నాకెందుకో నేటాడాలనిపించలేదు మరో అరగంటలో మమ్మల్నిక్కడ వదలిన రైలుబండి తిరిగి తీసుకుపోడానికి వచ్చింది ఇద్దరం బండి ఎక్కాము. కూత వేసి కదిలింది రైలు. స్టేషనుమాష్టరు చెయ్యి వూపుతున్నాడు. నాళ్ళావిడ ఇంటిలోనుంచి బండి వంకే చూస్తోంది. అదే దృశ్యం కనుమరు గయేంతవరకూ చూస్తూండిపోయాను

సుభద్ర కన్నీరు తుడుచుకోవడం చూసి చకితుడనయ్యాను.

"సుభద్రా!" అన్నాను

"పాపం! ఆవిడ జీవితం! రాత్రినేనూ ఆవిడ మాటలు విన్నాను!" ●

వైజ్ఞానిక గాథావళి-59:





చిరకాల గాథలు

స్థలపురాణాల్లోనూ, రాజవంశ చరిత్రలలోనూ చిత్ర విచిత్రమైన కథలు వినబడుతుంటాయి, మనకి ఒక క్షేత్ర చరిత్రగాని, వంశము చరిత్ర గాని నమ్మకంగా తెలియనప్పుడు ఆ చరిత్రను వ్రాసిపెట్టే మొదటి పెద్దమనిషి, జనశ్రుతిగా చిరకాలం నుంచి దిగివచ్చిన కథకు చిలవలూ పలవలూ చేర్చి వ్రాసిపెట్టాడు. ఆయనగారి పుస్తకము అతని తరువాత ప్రమాణ గ్రంథమైపోతుంది ఇలాటి కథలు చాలా వినబడతాయి దేశమొత్తమ్మీద. ఏ కథకి ఆ కథని చదివితే దానిలో కొంతమాత్రమైనా చరిత్ర ఉంటుందేమో అనిపిస్తుంది గాని ఒకే కథ రెండు మూడు చోట్ల వినబడినప్పుడు మాత్రము అవి కల్పనా కథలే అని తెలిసిపోతుంది ఈ విజ్ఞానాన్ని రేపడం కోసము అలాటి కథలు కొన్ని ఇస్తాను.

పెద్ద పెద్ద దేవాలయాల్ని దేవతలు కట్టేరనడము ఒక కట్టుకథ మామూలు స్థాయికి మించినవో, అందంలో విలక్షణమైనవో అయితే సరి, దేవతలు కట్టేరనీ, ప్రహ్లాదుడు, నారదుడు, అగస్త్యుడు, మార్కండేయుడు ప్రతిష్ఠ చేశారనీ అంటారు. ప్రతి ఆలయమూ నరమానవులు కట్టినదే, ప్రతి ఆలయానికీ ఒక రాజవంశము వారి నిర్మాణాలు నమూనాలుగా ఉంటాయి. ప్రతిష్ఠించినవారూ క్రీస్తుకు తరువాతి మానవులే తెలుగునాట గాని, భారతదేశంలో గాని క్రీస్తుకు పూర్వంనాటి దేవాలయాలేవీ లేవు ప్రహ్లాద వరద నరసింహస్వామిని ప్రహ్లాద ప్రతిష్ఠ అనడము సులువు అలాగే మార్కండేయేశ్వరుడు మార్కండేయ ప్రతిష్ఠ!

శ్రీశైలస్వామిని గురించిన ఆవు కథ తిరుపతిలోనూ వినబడుతుందీ, చిన్న క్షేత్రాలు బిక్కవోలూ, నిడదవోలూ,లలో కూడా ఉన్నది. ఈ చిన్న క్షేత్రాలలో స్వామి పేరు "గోలింగేశ్వరుడు"

"ఒక మందలోని ఆవు ఏ పుట్టమీదనో, ఏ స్వయంభులింగము మీదనో పాలు కురిసేసి వట్టి పొదుగుతో ఇంటికి మళ్లితే, యజమాని ఈ లోటును పెక్కుమార్లు గుర్తించి అనుమానించి ఆవు వెంట పోయి ఆ లింగమునో పుట్టలోని విష్ణువునో గుర్తించి క్షేత్రము పెరగడానికి కారణమయ్యాడు" అన్నది ఈ క్షేత్రా లన్నిటా వినవడే కథ ఇవి కాక ఇతర క్షేత్రాలూ ఈ కథను వినిపించేటివి ఉండవచ్చును, ఆవు శివలింగంమ్మీద పాలు కురిసే శిల్పాలు చాలా ఉన్నాయి ఇవన్నీ శిల్పుల కథనాలు ఆక్షేప మేమిటీ?

కాకతి మాధవవర్మ కథ ఒకటి ఇలాటిదే. సోమదేవరాజా గజపతితోడి యుద్ధములో మరణిస్తే ఆయన భార్య సిరియాలదేవి, గర్భిణి, ఎవరో ఒక సోమయాజి ఆశ్రయాన్ని పొందిందనీ, సోమదేవరాజా శత్రువు ఆమెను వెతికి వెతికి ఆమెను కనుక్కుంటే ఆ సోమయాజీ అతని బంధుకోటే 'ఆమె మా బిడ్డ'. అని పరిక్షీ పరీక్షలకు నిలిచి ఆ శిశువును రక్షించారనీ కథ ఇలాటి కథే పశ్చిమ గాంగవంశాంకురాలను గురించి —కడప మండలానిది — చదివిన జ్ఞాపక మున్నది నాకు బెజవాడ మాధవవర్మ ధర్మ పక్షపాత గాథ చిత్రమైనది. విశ్వనాథ సత్యనారాయణగారు ఖండ కావ్యముగా రచించారు కూడాను. "వినోదార్థము రాజకుమారుడు నవరథాన్ని పుర వీధులగుండా పరుగెత్తించినప్పుడు ఒక పేదరాలి కొడుకు దాని చక్రాలక్రింద నలిగిపోయాడట. ఆమె న్యాయము కోరిందీ రాజా కుమారునికి బలి వన్మరణ దండన విధించాడు దుర్గాదేవి అతని ధర్మ పక్షపాతానికి సంతోషించి కనక వర్షము కురిపించినది" అన్నది ఆ కథ. లేపాక్షి వర్ణ చిత్రాలలో ఈ కథే 'ఆవూ గాయపడిన దూడ' కథగా చిత్రింపబడి ఉన్నది దక్షిణదేశపు చోళ గాథలలో ఇది ఉన్నట్లు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు గారు వ్రాశారు.

అలంపురములో దేవళాలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి వాటిని రససిద్ధుడు ఒకడు కట్టించాడని కథ. ప్రతిదినమూ కట్టుడు పని ముగిసిన తర్వాత కూలివారిని తామూ చేసిన పనికి తగినట్లుగా ఇసుక కుప్పలు చేసుకోమనేవాడట ఆయన. వారు అలాగ చేయుకున్నతర్వాత, మంత్రజలము జల్లేవాడట వాటిమీద ఎవరి శ్రమకు తగిన సొమ్ము వారికి ఆ కుప్పతో ఏర్పడి లభించేదట ఈ కథ ఫలానిచోట అని చెప్పడానికి జ్ఞాపకము చాలదుగాని, రాయలసీమలో రెండు మూడుచోట్ల విన్నాను.

మాత పురాణము అన్న కథలో కాబోలు రాజా చచ్చిపోతే, పూర్ణకుంభమూ, పూల


దండ ఇచ్చి; మంత్రులు పట్టపుటేనుగును పుర వీధులలోనికి పంపినారనీ, ఆ ఏనుగు బాలురతో బొంగరాలాడే కాకతి రుద్ర మహారాజును అభిషేకించి మెడలో దండ వేసి తెచ్చినదనీ చదివినాను తరువాత, తిరుగబడిన సామంతులకు ఆ బాలరాజు తాను ప్రోలరాజు కుమారుడనే అని చెప్పి నిరూపించినాడట. ఇలాటికథ శ్రీకాకుళము జిల్లా బాలకే పవు గాథలలో వినవస్తుంది. "వారసులులేని రాజ్యానికి అర్హుడైన ప్రభువును గుర్తించే పద్ధతి ఇది" అని ఎవరిదో వ్యూహ ఇది.

ముఖలింగ క్షేత్ర మాహాత్మ్యములో శబర వీరుడొకడు భార్యల తగవునకు కారణమైన మధూక వృక్షమును నరకినాడనీ, ఆ చోటినుండి లింగము బయటపడినదనీ కథ వున్నది. తాడిపర్తి చింతల వెంకటేశ్వరాలయమును గురించిన గాథా ఇలాటిదే చింతచెట్టు చీలి, వెంకటేశ్వరస్వామి స్వయంభువుగా వెలసెనంటారు బాపట్ల భావనారాయణస్వామికి పాలచెట్టుకి కలిపే కథ ఉన్నది. మరి కంచి ఏకామ్రేశ్వర గాథయేమో?

కాశీ, గంగకు ఉత్తర తీరాన్న ఉన్నదీ, అక్కడ గంగ ఉత్తర వాహిని. దక్షిణ దేశంలో ఏ నది అయినా ఉత్తర వాహిని అయి, అక్కడ శివాలయముంటే, అది కాశీ అనడము పరిపాటి. తెన్‌కాశీ, పెదకళ్లేపల్లి, అలంపురమూ, రాజమహేంద్రవరపు కోటిలింగక్షేత్రమూ దక్షిణ కాశీలే!

తిక్కనగారికి హరిహరనాథుడు కలలో కనబడి అర్థించడము మొదలూ, దేవుళ్లు కవులకు కలలలో కనబడి అంకితాలకొరకు అడగడము ప్రారంభించారు!

ఈ గాథలన్నిటికీ చారిత్రిక సత్యము ఎంతపాటిదీ అన్న జిజ్ఞాసకు తోడ్పడాలని వీటిని చేర్చి ఇచ్చాను ఇవి అజ్ఞాత కారణాలకోసము తెచ్చుకున్న విజ్ఞాత కల్పనలు పాండవుల గుహలూ, సీతమ్మ పెంపులూ, వాలి సుగ్రీవ కొండలూ, శ్రీరామగిరులూ, రాములవారి లింగపు ప్రతిష్ఠలూ ఇలాటివే.





మౌల్వీ నసీరుద్దీన్ దగ్గర ఉన్న గాడిద ఒకరోజున తప్పిపోయింది దానికోసం చుట్టుపక్కల ఊళ్లన్నీ గాలించేశాడు కాని, ఎంత వెతికినా దొరకలేదు. అంత నమ్మకమైన చక్కని గాడిద పోయినందుకు చాలా విచారించాడు. ఆఖరికి దానిమీద ఆశ వదులుకుని "ఆ గాడిద కనక దొరికితే ఒక్క రూపాయికి అమ్మిపారేస్తాను" అన్నాడు స్నేహితులతో.

మరో రెండు మూడు రోజులకి అదృష్టవశాత్తూ ఆ గాడిద దొరికింది. ఎక్కడినుంచో దానంతట అదే వచ్చి, మామూలు దానిని కట్టివేసే గుంజ దగ్గర నిలబడి ఉంది తెల్లారేసరికి మౌల్వీ దానిని చూసుకుని పరమానంద పడ్డాడు. దాని మెడ కౌగలించుకొని కన్నీళ్లు కార్చేడు.

ఈ సంగతి తెలిసిన జనం మౌల్వీ ఇంటికి వచ్చి, అతడు ఇదివరలో చేసిన ప్రతిజ్ఞను గుర్తు చేశారు "గాడిద దొరికితే రూపాయికి అమ్మేస్తానని అల్లామీద ఒట్టు పెట్టుకున్నావు కదూ, రేపే సంత. అమ్మకపోయావో నీగుట్టు బయట పెట్టేస్తాం" అన్నారు.

ఏం చెయ్యడానికీ తోచని పరిస్థితిలో పడ్డాడు మౌల్వీ అతని ఆస్తి అంతా ఆ గాడిదే మరి. చాలాసేపు ఆలోచించాడు. ఒక పిల్లిని పట్టుకుని, దానిని తాడుతో గాడిద నడ్డికి కట్టి, సంతకు తోలుకుపోయాడు.

"ఎవరైనా సరే కొనుక్కోవచ్చు గాడిద ఒక్క రూపాయి మాత్రమే! పిల్లి ఖరీదు నూరు రూపాయలు! రెండూ కలిపే అమ్ముతాం! చవక బేరం! రండి రండి!" అని అరిచేడు ●



ఒకనాడు మౌల్వీ నసీరుద్దీన్‌కీ ఒక దర్వేష్ (సాధువు లేక మత గురువు) కీ పెద్ద వాగ్వాదం జరిగింది ఆ దర్వేష్ తనను గురించి తాను చాలా బడాయిగా మాట్లాడ సాగేడు.

"ప్రతిరోజూ రాత్రివేళ పాప పంకిలమైన ఈ ప్రపంచాన్ని వదిలి స్వర్గంలో విహరించి వస్తూ ఉంటాము."

ఆ మాటలను తాను నిజంగా నమ్మినట్లే నటించాడు మౌల్వీ.


"తమరెప్పుడైనా నాలుగో స్వర్గంలోకి వెళ్లేరాండీ?" అని అడిగేడు.

"ఒక్కసారికాదు. అనేక పర్యాయములు వేంచేశాం అక్కడికి" అన్నాడు దర్వేష్ గర్వంగా

"ఆ నాలుగో స్వర్గంలో తమ పెదవులకి ఎప్పుడైనా మెత్తగా ఏదైనా తగిలిందా?"

మౌల్వీ ఎందుకు ఇల్లా అడుగుతున్నాడో దర్వేష్‌కి అర్థం కాలేదు. అయినా ధైర్యంగా "ఆ! ఆ!" అనేశాడు.

"అది నేను ఎక్కిన గాడిద తోక!" అన్నాడు మౌల్వీ. ●



జరిగిన కథ

జీవితంమీద విరక్తితో ఆత్మహత్య చేసుకో బోతున్న రాధను, రక్షిస్తాడు ఆ ఊరి డాక్టరు వేణు. వేణుకు తన దయనీయ జీవితగాథనంతా వినిపిస్తుంది రాధ చిన్నతనంలోనే తండ్రిని కోల్పో తుంది స్కూలు ఫైనలు ప్యాసయిన రాధను ఒక మంచి సంబంధమే అనుకుని, భాస్కరానికిచ్చి పెళ్లి చేస్తాడు అన్న ప్రకాశరావు కాని భాస్కరాన్ని గురించి వారూహించినదంతా పొరపాటని తెలు స్తుంది పైగా డబ్బుకోసం రాధ పుట్టింటివారిని తరచూ పీడిస్తుంటాడు భాస్కరం అనుకోని విధంగా ఒక ప్రమాదంలో భాస్కరం మరణిస్తాడు రాధకు అన్నగారింట్లో కూడా ఆదరణ కరువవుతుంది కూతురిని గురించిన బెంగతోనే తల్లి శాంతమ్మ ప్రాణాలు విడుస్తుంది ఆంజనేయులు రాధపై అభాండాలను సృష్టిస్తాడు రాధను తనవెంట తీసికెళ్లి ఉద్యోగం యిప్పిస్తానని ఊరడిస్తుంది పార్వతి. వేణు తనను వివాహం చేసుకోమని కోరిన సంగతి పార్వతికి చెప్తుంది రాధ

7

సాయంత్రం ఆరుగంటలయింది. అస్త మిస్తున్న సూర్యుని ఎర్రని కాంతిలో ఆ పరిసరాలన్నీ వింత సోయగాన్ని వెదజల్లు తున్నాయి ఊరికి దూరంగా, ఏవిధమైన రొద గందరగోళం లేకుండా ప్రశాంతంగా, నిర్మలంగావున్న ఆ పరిసరాలు, మందంగా వీస్తున్న స్వచ్ఛమైన చల్ల గాలి, ఉదయంనుండీ అలసిపోయిన శరీ రానికి మెదడుకి హాయిని కలిగిస్తుండగా క్షణ క్షణానికి లేచి వాచి చూసు కుంటూ రాధకోసం ఎదురు చూస్తు న్నాడు వేణు.

కొద్ది క్షణాల తరువాత దూరంగా, వయ్యారంగా నడుచుకుంటూ వస్తున్న రాధ కనిపించింది లేచి నాలుగు గడుగులు ఎదురు వెళ్లి, చిరునవ్వుతో పలకరించి, "ఏం యింత ఆలశ్యం? ఇవాళ విప్పటిలాగే వేస్తా వేమో ననుకున్నాను" అన్నాడు నడకలో, కళ్లల్లో, చిరునవ్వులో ఏదో క్రొత్తఅందం నింపుకుని వచ్చిన రాధని పరీక్షగా చూస్తూ.

అతని చూపులనుండి తప్పించుకుంటూ మొఖం ప్రక్కకి తిప్పుకుని, "పార్వతి నిన్న వూరికి వెళ్లిపోయింది" అంది రుమాలు క్రింద పరుచుకుని కూర్చుంటూ.

"అప్పుడే వెళ్లిపోయారే పాపకి మూడో నెల వచ్చిందా?" అన్నాడు ఆశ్చర్య పోతూ

"బాగుంది ఇంక వారం రోజులకి మూడు నెలలు వెళ్లిపోతాయి కూడాను రోజులు మనకి తెలియకుండానే పరుగు పెడు తున్నాయి పదిహేను రోజుల క్రిందటే తను వెళ్లిపోవలసింది పాపకి వంట్లో బాగుండ లేదని ఆగిపోయింది మళ్లీ మంచిరోజు కుదరని, అప్పటికప్పుడు ప్రయాణం పెట్టుకుని నాకు కబురు చేసింది అందుకే నిన్న యిక్కడికి రావడానికి వీలుండదని ముందుగా చెప్పలేకపోయాను

వెళ్లగానే అక్కడి పరిస్థితులన్నీ కనుక్కుని ఉత్తరం వ్రాయమన్నాను. కొద్ది రోజులలోనే స్కూళ్లు తెరుస్తారు కదా నేను ఏం నిశ్చయించుకున్నదీ తనకి వ్రాస్తే... ."

"ఏం. నీకు నామీదేమైనా అను మానంగా ఉందా? ఇంక నీ వా ఉద్యోగం ప్రసక్తి తీసుకురావద్దు. ఇంతకీ అసలు సంగతి నీకు చెప్పనేలేదు నాకు శలవు దొరి కింది. రేపు సాయంత్రం బయలుదేరి మా వూరు వెళ్తున్నాను అమ్మని ఒప్పించ గలననే నాకు ధైర్యంగావుంది ఒకవేళ ఆవిడ అభ్యంతరపెట్టినాసరే నేను నిన్న వదులుకుంటానని అనుకుంటున్నావా? ఎవరు అడ్డు పెట్టినా, అభ్యంతరపెట్టినా పంచ భూతాల సాక్షిగా ఆనాడు చేసిన ప్రమాణానికి కట్టుబడియే ఉంటాను. మన వివాహాన్ని సమర్థించలేనివాళ్లకి కొన్నాళ్లు కోపాలు వస్తాయి. నెమ్మదిగా అవే సర్దు కుంటాయి.

నేను మళ్లీ వారం రోజులలో వచ్చే స్తాను. అప్పటికి మా అన్నయ్యావాళ్లు కూడ వచ్చేస్తే ముహూర్తం పెట్టుకోవడమే. అసలు నీ కా శుభవార్త ఎప్పుడు చెప్దామా అని ఎదురుచూస్తుంటే రాగానే నువ్విం కేదేదో మొదలు పెట్టావు నువ్వింకేమీ ఆలోచించకు నామీద అమాంతం నమ్మకముంచు" అన్నాడు ఆప్యాయంగా రాధ చెయ్యి తన చేతిలోకి తీసుకుని, అను రాగంతో ఆమె కళ్లలోకిచూస్తూ.

"ఈ రోజుననే అంత మంచి వార్త విన గలగడం ఒక విశేషమే చాల కాలం తరువాత ఈమాత్రం సంతోషంగానూ, ఉత్సాహం గాను ఈరోజు గడపగలుగుతున్నందుకు నా కెంతో సంతోషంగావుంది ప్రొద్దుటి నుండీ ఆ సంతోషాన్ని ద్విగుణీకృతం చేశాయి మీ మాటలు ఇవాళ నా పుట్టిన రోజు." దాచుకోలేని ఆనందం సంతృప్తి తొణికిసలాడాయి ఆమె ముఖంలోను కళ్ల ల్లోను.

"నిజం!! విష్ యూ హేపీ బర్త్‌డే" అంటూ మన్నితంగా ఆమె చేయి నొక్కి "అసలు నిన్ను చూస్తూ అనుకున్నాను. ఏదో విశేషం ఉండి ఉంటుందని. అయినా నాకు మొన్ననే ఎందుకు చెప్ప లేదు ఈ సంగతి ఇప్పుడుమాత్రం మించి పోయిందేముందిలే. పద ఏదైనా హోట లుకి వెళ్దాం. నీ పుట్టిన రోజుకి పార్టీ యిస్తాను" అని లేవబోతుంటే,

"ఇప్పు డలాంటివేమీ పెట్టకండి. మనిద్దరం కలిసి ఏ హోటలు కెళ్లినా, రేపు మీరు నేను కూడ నల గురిలో తలెత్తుకు తిరగలేం. నే నిలా అంటున్నందుకు మరేమీ అనుకోకండి" అంది ప్రబతిమాలుతున్నట్లు.

"సరే అయితే యింకో పని చేద్దాం

ఇంటికే వెళ్దాం పద. ఇప్పుడక్కడెవరూ ఉండరు వంటచేసిపెట్టేసి, ఈపాటికి వెళ్లిపోతాడు వంటవాడు రోజూ బోలెడు మిగిలిపోడం, అది ప్రొద్దున్నే పనిమనిషి తీసుకెళ్లడం అవుతోంది. ఇవాళ తృప్తిగా ఇద్దరం తిందాం. మరేమీ అభ్యంతరం చెప్పకు" అంటూ తను లేచి, రాధని కూడ బలవంతంగా చేయి పట్టుకు లేవదీశాడు ఆమెకి మరేమీ ఆలోచించడానికి అవడానికి కూడ వ్యవధి నివ్వకుండా

రాధ మరేమీ మాట్లాడకుండా తలొంచుకుని అతని ప్రక్కనే నడవ సాగింది.

"ఏమిటలామూగనోము పట్టావు. నేను మొదట్లో అడిగిన దానికి సమాధానం చెప్పనేలేదు మీ అన్నయ్య వారం రోజులలో వచ్చేస్తారా?"

"అసలు ఈ పాటికే రావల్సింది. వెళ్ళి ఇరవైరోజులు కావస్తోందా. అన్నయ్య ఎక్కడా కూడ ఇన్నాళ్ళుండలేదు ఎప్పుడూ అసలు యిల్లు అమ్మకం అదీ అంటే ఎలాగూ ఆలశ్యం అవుతుందని, అన్నయ్య వెళ్లనన్నాడు మొదట తన తమ్ముడివల్ల అవని అవలే కాదని వదినకి భయమేమో అన్నయ్యనికూడ బలవంతపెట్టి తీసుకెళ్లింది. ఇంకా ఎక్కువ ఆలశ్యం అయేటట్లుయితే అన్నయ్య ఒక్కడైన వస్తాడు. మళ్లీ స్కూళ్లు తెరిచేరోజులొస్తున్నాయిగా."

"నేను తిరిగి వచ్చేవరకి అయినొక్కరైనావస్తే బాగుండును" అన్నాడు స్వగతం లాగ.

రాధ ఇంకేమీ సమాధానం చెప్పలేదు ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది.

గేటు చప్పుడు విని, పూలచెట్లకి నీళ్లు పోస్తున్న నౌకరు కుర్రాడు నోసారి తలెత్తిచూసి ఆ వచ్చింది డాక్టరుబాబే కావడంతో, మళ్లీ తన పనిలో మునిగిపోయాడు.

"ఎలావుంది ఇల్లు" అన్నాడు లోపలికి వెళ్ళాక వేణు, ఇంతసేపూ ఒక్కమాట కూడ మాట్లాడకుండా మౌనంగా తన్ననుసరిస్తున్న రాధతో.

"చాల బాగుంది."

"అయితే నీకు నచ్చిందన్నమాట. ఇంక ఇబ్బందిలేదు" అన్నాడు కొంటెగా రాధ కళ్లలోకిచూస్తూ

రాధ సిగ్గుపడుతూ చూపులు మరల్చుకొని వంటింటి పర్యవేక్షణలో మునిగిపోయింది



ఆ గది చిన్నదైనా చక్కగా పొందికగా ఎక్కడి వక్కడ సర్దిపెట్టడంచేత చూడ ముచ్చటగావుంది వంటచేసి, టేబిలు మీద అన్నీ సిద్ధంగా అమర్చి వెళ్లిపోయాడు వంటవాడు.

"ఇంక ఆలోచనమాని కాళ్లు చేతులు కడుక్కురా. ఆ ప్రక్కనేవుంది బాత్‌రూమ్. నేను బట్టలు మార్చుకుని వస్తాను" అంటూ గదిలోకి వెళ్లిపోయాడు వేణు.

రాధ అదేం వినిపించుకోకుండా, నో కుర్చీలో కూర్చుని, టేబిలుమీద ఆనించుకున్న రెండు చేతుల్లోనూ మొఖం దాచుకుని దీర్ఘాలోచనలో మునిగిపోయింది

"ఏమిటలా వచ్చేశావు? నిజంగా ఈ యిల్లు నీదే అయిపోతుందనుకుంటున్నావా? నీకు అతనికిమధ్య ఎంతటి అగాధం వుందో ఒక్కనాడైనా ఆలోచించావా? ఆ అగాధానికి ఆవతలి అంచున నిలబడివున్న

నిరీక్షణ

అతను నీ చెయ్యి అందుకుంటాడనే ఆశిస్తున్నావా?

కొడుకంటే ఎంత గారం అయితే మాత్రం భాగ్యాచారి పరాయిపురుష స్పర్శ, పరువు ప్రతిష్ఠ, డబ్బు హోదా అన్నీ వున్న స్త్రీ, తన కొడుకు ఒక వితంతువుని, అందులోనూ మొదటి భర్తతో మూడు సంవత్సరాలు కాపురం చేసిన నిన్ను పెళ్లి చేసుకోడానికి అంగీకరిస్తుందా? ముందూ వెనకా ఆలోచించకుండా మురిసిపోతూ కళ్లు మూసుకు ప్రవర్తించకు" అంటూ వివేకం వీపు తట్టింది.

"ఛ. ఆయనలాంటివారుకారు? ఎలాంటి పరిస్థితిలోనైనా ఎదుర్కొని నిన్ను చేపడతానని వాగ్దానం చేశారు. ఆ మాట ఎప్పటికీ తప్పరు. ఆయన క్కావలసింది నేను. నా గత చరిత్రకాదు. అదైనా ఏమీ దాపరికం లేకుండా ఆయన కంతా చెప్పేశాను. అన్నీ తెలిసి చేసుకున్న నిర్ణయం ఇంక ఎప్పటికీ మారదు. ఒక నెల రోజులు కళ్లు మూసుకుంటే నేను ఈ యింటికి యజమానురాలిగా వస్తాను" అంటూ మనస్సు సర్దిచెప్పింది.

తనలో వెలరేగుతున్న మానసిక సంఘర్షణని అదుపులోకి తెచ్చుకుని మామూలుగా ఉండడానికి ప్రయత్నిస్తూ పరధ్యానంగా కూర్చున్న రాధని చూసి,

"అదేమి టలా కూర్చుండిపోయావు?" అన్నాడు వేణు, బట్టలు మార్చుకుని కాళ్లు చేతులు కడుక్కు వంటింట్లోకివస్తూ.

రాధ మౌనంగా లేచి వెళ్లి కాళ్లు కడుక్కొచ్చి వడ్డించడం మొదలు పెట్టింది.

"పుట్టినరోజు పూట మామూలు భోజనం ఏమిటి? రాముడ్ని బజారుకి పంపించి స్వీట్సేమయినా తెప్పిస్తాను" అంటూ వేణు నౌకరు కుర్రవాడిని పిలవడానికి బయటకివెళ్తుంటే, రాధ చటుక్కునలేచివచ్చి, గుమ్మందాటబోతున్న వేణు భుజం అంది పుచ్చుకుని

"ఇప్పుడు మీ రెవర్నీ పిలవక్కర్లేదు, మీకు నౌకర్లున్నారని నాకు తెలుసు కాని వాళ్లెవరికీ యిప్పుడు నేను కనబడదలుచుకోలేదు.. ఈ వున్నదేదో తిందాం. నా పుట్టినరోజు అని మీరేం హడావిడి చెయ్యక్కర్లేదు. నా కలాంటి పండగలు చేసుకునే అలవాటులేదు" అంది ఆవేశంగా.

ఆమె ధోరణికి మొదట ఆశ్చర్యపోయినా, వెంటనే అర్థం చేసుకుని, "పోనీలే, యింక లేకపోతే నా భుజం వూడి నీ చేతిలోకి వచ్చేస్తుందేమో" అన్నాడు నవ్వుతున్న కళ్లతో రాధ వంక చూస్తూ.

అంతవరకు తను చేసిన పనిమీద ధ్యానం లేని రాధ చటుక్కున అతని భుజం వదిలేసింది సిగ్గుపడుతూ.

భోజనాలు అయిపోయాయి. రాధ వంటింటి తలుపులు వేసేసి, ఎంగిలి కంచాలు ఒక ప్రక్కగా సర్దుతూంటే,

"అవన్నీ నీ కెందుకుగాని నోసారి లారా" అని పిల్చాడు వేణు గదిలోంచి.

రాధ వెళ్లి గుమ్మంలోనే నిలబడింది. "నే నింక వెళ్లిపోతా" అంటూ.

"వెళ్దువుగానిలే. అరే. అలా నిలబడిపోయావేం. రా ఇలా" అన్నాడు బీరువాలో దేనికోసమో వెతుకుతూ.

"ఇందాకటినుండి తెగ ఆలోచిస్తున్నాను. నీకేం ప్రెజెంటేషన్ ఇవ్వడమా అని. హఠాత్తుగా ఇప్పుడే ఈ ఉంగరం సంగతి జ్ఞాపకం వచ్చింది. ఎలా వుంది?" అన్నాడు చిన్న అట్ట పెట్టెలోనుండి ఉంగరంతీసి చూపిస్తూ.

"బాగుంది. ఇప్పుడేమంత తొందరొచ్చిందని......" రాధ మాట పూర్తి చెయ్యకుండానే,

"అదేమిటి? పుట్టినరోజునాడు బహుమానం ఇవ్వడం కూడ వింతేనా? అదే ఏమిద్దామా అని ఆలోచించాను ఉంగరం అయితేనే బాగుంటుందనిపించింది" అంటూ రాధ చెయ్యి తీసుకుని, ఆ ఉంగరం ఆమె వ్రేలికి తొడిగి, ఆ చెయ్యి అలాగే మృదువుగా పట్టుకుని తన పెదిమల దగ్గరకి తీసుకున్నాడు.

అప్రయత్నంగానే రాధ తల పైకెత్తింది. క్షణం వారి చూపులు కలుసు

కున్నాయి. ఆమె అమాయకమైన చూపులలో ఏదో భయం, బెదురు స్పష్టంగా కనిపిస్తోంది. అతని చేతులలోవున్న తన చేతిని తీసేసుకోడానికి ప్రయత్నించింది.

ఒక చేత్తో ఆమె చేతిని ఇంకా గట్టిగా పట్టుకుని, ఇంకో చేయి ఆమె భుజాలచుట్టూవేసి నిండుగా హృదయానికి హత్తుకున్నాడు వేణు.

మానవుడు అనుకున్నట్లు ఆశించినట్లు ఏదీ జరగదని ఆ క్షణంలో మరోసారి ఋజువయింది. మనిషికి తన ఆలోచనల మీద, నిగ్రహశక్తిమీద, సద్వర్తనమీద ఎంత విశ్వాసం!! నేనలాంటి వాడినికాను. అలాంటి పరిస్థితులు నా కెదురుకావు. ఒకవేళఅయినా నేను నిగ్రహంతో తప్పించుకుంటాను. అని విర్రవీగుతూంటాడు. కాని ఆ బలీయమైన విధి ముందు అడుగడుగునా తాను తలఒగ్గవలసి వస్తుందని, తను

విధి చేతి కీలు బొమ్మ అనే సంగతి విస్మరిస్తుంటాడు మూర్ఖ మానవుడు!!

"బాధపడకు రాధా! మానసికంగా మన వివాహం ఈనాడే అయింది. సాంఘికంగా కూడ సాధ్యమైనంత త్వరలోనే అయే ఏర్పాటు చేస్తాను.

ఎలాంటి పరిస్థితులలోనూ చలించని నా నిగ్రహశక్తిని ఈనాడిలా ఎందుకు కోల్పోయానో నాకూ ఆశ్చర్యంగానేవుంది. అయినా నీ కెలాంటి భయంలేదు. నాలో నమ్మకం విశ్వాసం ఉంచు" అన్నాడు రాధ చెంపలమీద జలజల రాలుతున్న అశ్రుకణాల్ని మృదువుగా ఒత్తుతూ.

"ఒక్కసారలా పూజ గదిలోకిరండి. ఆ దైవంముందు యిద్దరం ప్రణమిల్లి మరోసారి ప్రమాణం చేద్దాం" అంటూ మెల్లిగా దారితీసింది రాధ.

అచంచల భక్తి విశ్వాసాలతో వారిద్దరూ పూజామందిరం ముందు సాగిలపడి, తమకి సర్వశుభాలూ ఒనగూర్చమని ఆ అంతర్యామిని ప్రార్థించారు.

భారం తీరిన హృదయాలతో వెను తిరగబోతూ, హఠాత్తుగా ఏదో స్ఫురించి వెళ్ళి వేణు కొంచెం పూజా కుంకం తీసి రాధ నొసట దిద్దాడు.

ఎలాంటి సంకోచమూ లేకుండా చనువుగా, ఆప్యాయంగా ఆమెని హృదయానికి హత్తుకున్నాడు వేణు.

ఇంటి కెళ్ళాలని వరండాదాకా వచ్చిన రాధ నిలబడిపోయింది ఏదో సంశయం కలిగినట్లు. చేతిలో తాళం పట్టుకుని ఆమె వెనకనే వచ్చిన వేణు, "నిన్నెవరూ చూడరులే, రాముడెక్కడో వెనకాల ఉన్నాడు." అన్నాడు వీధి గుమ్మానికి తాళం వేస్తూ.

"నేను వారం రోజులలోనే వచ్చేస్తాను. రాలేకపోతే పరిస్థితుల్ని వివరిస్తూ ఉత్తరం వ్రాస్తాను నీకేంభయం లేదు."

"పదిమంది ఎదుటా త్వరలో వివాహం అయితే మంచిది. అది గుర్తుంచుకుంటారు కదూ?"

'అన్నిసార్లు చెప్పాలా రాధా. నా బాధ్యత నాకు తెలియదూ"

"ఈ రిక్షా అయినా పిలవండి. మనం మాటల్లోపడి అన్ని రిక్షాలు తప్పించేసుకుంటున్నాం" అంది రాధ.

వెళ్తున్న రిక్షా ఆపి రాధని ఎక్కించి, ఆ రిక్షా కనుమరుగయేదాకా అక్కడే నిలబడి, యింటికి వచ్చేశాడు వేణు.

* * *

టాక్సీ దిగి యింట్లో అడుగుపెడుతున్న వేణుని చూస్తూనే, "బాబాయి వచ్చాడు. బాబాయి వచ్చాడు" అంటూ గొడవ చేసుకుంటూ ఇంట్లోకి పరుగుపెట్టారు పిల్లలు.

ఆఫీసురూంలో పదిమంది క్లయింట్ల మధ్యవున్న కృష్ణమూర్తి ఆ గొడవ విని పైకి వచ్చి,

"అదేమిట్రా, ఉత్తరం ముక్కయినా వ్రాయకుండా వచ్చావు. ఒంట్లో కులాసాగా ఉందా?" అని పలకరించాడు.

"అనుకోకుండా బయలుదేరాలే. ఆరోగ్యానికేం నిక్షేపంలావుంది. అమ్మ వంట్లో బాగుందా?"

"ఏం బాగో. ఈమధ్య వెళ్ళాక్ల నుండి మళ్ళీ బ్లడ్‌ప్రెషర్ కొంచెం ఎక్కువయింది. డాక్టరురోజూ వచ్చి చూచి మందులు అవి యిస్తున్నాడులే. భయం ఏం లేదు. లేకపోతే నీకు వ్రాసేవాడినే. నువ్వు లోపలికి వెళ్ళు. నేనూ పది నిముషాల్లో వచ్చేస్తా" అంటూ మళ్ళీ ఆ గది లోకి వెళ్ళిపోయాడు.

చిన్న కొడుకుని చూస్తూనే ఎంతో సంబరపడిపోయింది అన్నపూర్ణమ్మ. "ఆ వూరునీళ్లు పడలేదేమిటి? మరీ అల్లా చిక్కిపోయావు. నల్లబడిపోయావు కూడాను" అంటూ, కుర్చీమీద కూర్చోబోతున్న వేణుని చెయ్యి పట్టుకుని తన మంచంమీద కూర్చోపెట్టుకుంది.

"నేను ఎప్పుడు ఊరునుండి వచ్చినా ఈమాట అనడం నీకు మామూలేగా" అన్నాడు వేణు చిన్నగా నవ్వుతూ.

"ఏ మాటలకేంగాని......చూశావా నా ఆరోగ్యం ఎలా ఉంటుందో. త్వరలో నువ్వో యింటివాడవయితే నేను విశ్రాంతిగా కళ్ళు మూసుకుంటాను" అంది ఆప్యాయంగా కొడుకు వెన్ను నిమురుతూ.

"ఇంక మరేం ప్రతిమాలక్కరలేదు. అందుకోసమే అతనూ వచ్చినట్లున్నాడు కదు వేణూ" అంది అప్పుడే కాఫీగ్లాసుతో అక్కడికి వచ్చిన రుక్మిణి నవ్వుతూ.

అవునన్నట్లు నవ్వుతూ తలవూపేడు కొంటెగా వదినగారి కళ్ళలోకి చూస్తూ. అది చూసి ముచ్చటగా నవ్వుకుంది అన్నపూర్ణమ్మ. వదినా మరదుల అనుబంధమెటువంటిదో ఆమెకి తెలుసు......

రుక్మిణి ఆ యింటి కోడలుగా వచ్చేసరికి తనకి తొమ్మిదేళ్లు. నలుగురూ వదినా అనమంటే అనడమేకాని, ఎందుకో వాడికి రుక్మిణిని అక్కయ్యా అని పిలవాలనుండేది. ఇన్నాళ్లకి తనకి అక్కయ్యలేని లోటు తీరిందికదా అనిపించేది. రుక్మిణికూడ వేణుని స్వంత తమ్ముడిలాగే చూసుకునేది. ఆనాటి కాలంలో అన్నపూర్ణమ్మ అనారోగ్యానికి గురి అయినప్పుడు, మొదట్లో ఆమె వేణుకోసం బెంగపెట్టుకున్నా, "ఏం భయం లేదు, వాడిని కన్న కొడుకులా చూసుకునే రుక్మిణివుంది" అని ధైర్యం చెప్పుకుంది. అప్పటినుండి ఆవిడ ఆరోగ్యం అంతంతమాత్రమే. ఇంటి పెత్తనమంతా కోడలికే అప్పగించేసింది. ఆ అధికారాన్ని పెత్తనాన్ని ఆమె ఏనాడూ దుర్వినియోగం చేయకుండా అత్తగారి మనసు నెరిగి మసలుకుంటూ బంధువులందరిలోనూ అవుననిపించుకుంది.

వేణు పట్నంలో చదువుకునే రోజులలో శలవలకి వచ్చినప్పుడల్లా, "వదినా యిది నీకు" అంటూ పిల్లలందరితో పాటు రుక్మిణికిక్కూడా ఏదో ఒకటి తెచ్చేవాడు. కాలం గడిచినకొద్దీ ఆ ఆత్మీయతా అనుబంధం బలపడినదేకాని ఏనాడూ దానికెలాంటి అఘాతం కలుగలేదు.

"ఊరికే తలలూపితేకాదు ఈ వూళ్ళోనే రెండు సంబంధాలున్నాయి. మొన్న రాజమండ్రీనుండి కూడ ఎవరో వచ్చివెళ్ళారు. నువ్విలా వస్తున్నట్లు ముందుగా తెలిస్తే వాళ్ళకి ఉత్తరం అయినా వ్రాయించివుండే

వాన్ని. నాకే మూడు వూళ్ళొస్తున్నాయి చూసుకుంటె సరి.''

''అవన్నీ, నేనువచ్చి యింకా గంట కూడా కాలేదు. నాలుగ్గురోజులుండటానికే వచ్చాను. పెళ్లి సంబంధాల సంగతి తర వాత తీరుబడిగా మాట్లాడుకుందాం'' అని.

''రెండు గం. నాకోసం ఎదురుచూస్తున్నారు. పాపం యింటిదగ్గరనుండి కాచుకొనున్నారు. నా గొడవ ఎవరం పట్టించుకోలేదు'' అంటూ రెండేళ్ల చంటిబాడిని చేతిలోకి తీసుకుంటూ తన గదిలోకి బయలుదేరాడు.

''అమ్మయ్యాళ్ళ ఇప్పటికైనా నాయన అనుకుంటూ మెల్లగా యిద్దరూ లేచారు.

సరిగ్గా నేను గుమ్మం దాటబోయేంతలో తలో పోల్చంటి ఎవరో అమ్మాయి వెళుతూ నేనుచూసి చటుక్కున తప్పుకుని వెళ్లిపోయింది.

నిరీక్షణ

వేణు తెల్లబోతూ, "ఎవరమ్మా ఆవిడ. చుట్టా లెవరైనా వచ్చారా?" అన్నాడు వెనక్కి తిరిగి తల్లివంకచూస్తూ.

"ఎవ్వరా?" అంది అన్నపూర్ణమ్మ అర్థం కాక.

"అక్కయ్య నాయనమ్మా. బాబాయిని చూసి సిగ్గుపడి వెళ్లిపోయింది" అన్నారు వాళ్ళు. ఆ సమస్యని అంతటితో తేల్చేస్తే త్వరగావెళ్లి బాబాయి తమకోసం తెచ్చినవి తీసికోవచ్చునని.

"సరోజని గుర్తు పట్టలేదా నువ్వు. ఈమధ్య పమిటలువేస్తోందిలే. అందు కోసం నిన్ను చూసి సిగ్గుపడినట్లుంది. అయినా, దాన్నిలా పిలవండిరా, అలా తప్పించుకు తిరుగుతోందేమిటి? బాబాయి దగ్గర సిగ్గేమిటే పిచ్చిపిల్లా?" అంటూ ఆవిడ అందర్నీ ఉద్దేశించి మాట్లాడేసింది గబ గబా.

"అక్కయ్యని పిలవండిరా. ఆరు నెలలకే అంత గుర్తుపట్టలేనంత మారిపోయిందా" అన్నాడు వేణు.

ఇంక ఆట్టే సిగ్గుపడకుండా, పది సార్లు పిలిపించుకోకుండా సరోజ తలొంచు కుని నాయనమ్మ దగ్గరికివెళ్లి నిలు చుంది కొంగు వేలికి చుట్టుకుంటూ.

"నువ్వింకా చిన్నదానివే అనుకుని వాళ్ళతో పాటు నీక్కూడా బొమ్మలు తెచ్చాను. ఈసా రొచ్చినప్పుడు మొగుడ్ని తెస్తాలే" అన్నాడు వేణు హాస్యంగా.

"ఛీ. పో." అంటూ ఆ గదిలోంచి తుర్రుమంది సరోజ.

"పాతికేళ్లొచ్చినవాడివి నువ్వు చేసుకున్నావు పెళ్లి. ఇంక అది చేసుకుంటుంది." అని నిష్ఠురమాడింది అన్నపూర్ణమ్మ.

వేణు నవ్వుకుంటూ పిల్లల్ని వెంట బెట్టుకుని బయలుదేరాడు.

"ఇంక మళ్లీ ఎవరూ రాకుండా బాబాయి గది చేరితే బాగుండును. నాన్న గారొస్తే మళ్లీ ఖబుర్లేసుక్కూర్చుంటారు" అనుకుంటూ వేణు కంటే ముందే అతని గదిలో ప్రవేశించారు వాళ్ళు.

(సశేషం)

పన్నీటి వీధుల్లో కన్నీటి జల్లులు

'సినిమా' అనేది ప్రత్యేకమైన ప్రపంచం. ప్రత్యేక దృక్పథంతో యీ చిన్ని ప్రపంచంలో కాలు పెడితే ప్రతిదీ వింతగానే ఉంటుంది. ఈ ప్రపంచంలో నివసించే వ్యక్తులు, యీ వ్యక్తులలో రకరకాలు, ప్రతి వ్యక్తికీ మధ్య అగాధమంతటి వ్యత్యాసాలు, వేష భాషలు, ప్రవర్తన, నడవడి, సభ్యతలతీరు, వీటన్నిటికీ మించిన మనస్సు—అన్నీ చిత్రంగానే ఉంటాయి.

ఈ విచిత్రాల వెనుక ప్రధానంగా కనిపించేది "ఆకర్షణ'—'గ్లామర్' అనే ఈ వ్యామోహాన్ని పెంచుకొంటున్న యీ రంగంలో ప్రతిచోటా ఆకర్షణలే కనిపిస్తాయి. ముఖ్యంగా బయటినుంచి చూసేవారికి, యిదోస్వర్గంలాగా, ఇక్కడి వారంతా దేవతల్లాగా కనిపించటం చాలా సహజమైన విషయం. ఇప్పుడిప్పుడే మనతోపాటు మనచుట్టూ ప్రపంచాన్ని అర్థం చేసికోటానికి ప్రయత్నిస్తున్న "ఇండియా"లాంటి దేశాల్లో సినిమాలను గురించి 'అపోహలు' మరీ ఎక్కువ!

ప్రతి పూర్ణిమ నిత్య జీవితంలో ప్రదర్శితం అయ్యే సినిమాలను చూచి, వాటికి ఆకర్షణకు బానిసలయిపోయి, తాము సినిమా తారలం కావాలని, రాయం ఛల్లాంటి కార్లలో మదరాసు వీధుల్లో విహరించాలని, దేవేంద్ర భవనాల అంతఃపురాల్లో నివసించాలని చాలామంది కలలు కంటూ వుంటారు. ఆ కలలే నిజాలవుతాయన్న భ్రమతో, ఆశతో, స్వగ్రామాలను వదిలి మదరాసు చేరుకొంటారు, ప్రతి ఏటా ఎందరో అమ్మాయిలు......

కాని వీరందరి కలలు నిజమవుతాయా? లేక 'కల్లలు' గానే మిగిలిపోతాయా?......అన్న ప్రశ్నను చర్చించేందుకు, వాస్తవాలను చెప్పేందుకు ఈ శీర్షిక తయారయింది.

సచిత్రంగా దీనిని రూపొందించాలనే ఆశయానికి రూపకల్పన 'నటి యమున' ద్వారా జరిగింది.



'ఇంటర్వ్యూ'కి సిద్ధమవుతున్న యమున

సాయంత్రం ఆరుగంటలయింది. సినిమా ప్రపంచంలోని నైతికవిలువల్లాగా, సూర్య దేవుడు పశ్చిమకొండల్లోకి మాయమవుతున్నాడు. పగలల్లా స్టూడియోల్లో పని చేసిన వారంతా యిళ్ల ముఖం పట్టారు, గూళ్లకు చేరే పక్షుల్లాగా!

ఒక స్టూడియో ముందు,

"రిక్షా, టి. నగర్ వెళ్తావా?" అంటూ సన్నని మృదువైన కంఠం సన్నిరాని తమి ంతో ప్రశ్నించింది. ఆ కంఠంలో ఎంతో మాధుర్యము, అంతకుమించిన సౌకుమార్యమూ వినవచ్చాయి.

అవైపు చూసేవరికి,

"గుండ్రం ముఖం, మేలిమి బంగారు ఛాయ" అన్న రెండు విలువైన ఆభరణాలను ధరించిన ఒక అమ్మాయి కనిపించింది. వయస్సులో చిన్నదే అయినా, ఆ ముఖ కవళికల చాటున విశేషమైన అనుభవం, అనుభవానికి ఆలవాలంగా అశేషమైన బాధ్యతలు కనిపించాయి.

ఇంతలో రిక్షా దగ్గర కొచ్చింది. ఆ అమ్మాయి వెళ్లిపోయింది. ఇది ఒకనాటి సంఘటన!

* * *

మరో రెండురోజుల తరువాత, వేరే స్టూడియోలో అదే అమ్మాయి కనిపించింది. అదే ముఖం, అదే మాటతీరు! ఆ సమయంలో షూటింగు జరుగుతోంది. పెద్దవాళ్లతోపాటు వున్న చిన్నవాళ్లతో ఆ అమ్మాయి కూడా వుంది. ఇలాంటి చిన్నవాళ్లు ఆ'సెట్టు'లో చాలామంది, వున్నారు. ఎంతకాలంగా "చిన్నవాళ్ళు"గా వుండిపోయారో మరి?

వృత్తి ధర్మాన పత్రికా విలేఖరిని గనుక దగ్గరి కెళ్లి చొరవ తీసికొని అడిగాను "ఏం పేరమ్మా, మీది?" అని

ఆ అమ్మాయి మొదట్లో ఎగా, దిగా చూసింది. 'మీకెందుకు' అన్న అర్థం

వాశిరాజు ప్రకాశం



నిరాశ [illegible]పినవేళ!

[ఫోటోలు : ప్రభాకర్]

ఆ చూపులలో గోచరించకపోలేదు. కాని వెంటనే తన్ను తాను సంబాళించుకొని, "యీ వూరే, యిప్పటికి" అని చెప్పింది.

అవును, ఆ అమ్మాయిది, అప్పటికి ఆ వూరే! అంటే, అంతకు క్రితం మరో వూరని వేరే చెప్పక్కర్లేదు. ముమ్మొందు ఏ వూరు అవుతుందోననే సందేహం కూడ అందులో లేకపోలేదు..ఇలాంటి సమాధానం, యింతటి నిర్లక్ష్యపు సందేహం చెప్పటానికి ప్రబలమైన కారణం ఏదో వుండి వుండా లనుకొన్నాము.

"మీరెవరు?.. ఏంకావాలి?"... అంటూ ఆ అమ్మాయి ప్రశ్నించింది. నేనెవరో ఆ అమ్మాయికి తెలియదు, తెలిసికొనే అవకాశం కూడాలేదు. నా ప్రక్కనే వున్న ఒక డైరెక్టరు నన్ను పరిచయం చేశారు, ఆ అమ్మాయికి.

ఆ అమ్మాయి వెంటనే, "నా పేరు యమున..యిక్కడ చిన్నవేషం వేస్తున్నాను." అంటూ సమాధానం చెప్పింది. ఈసారి ఆ అమ్మాయి చెప్పిన సమాధానం ఎంతో వినయంతోను, నమ్రతతోను నిండి వుంది. ఇంతకు క్రితం 'నిర్లక్ష్యం'గా సమాధానం చెప్పవలసి వచ్చినందుకు, కొంత నొచ్చుకొన్నట్లు కూడా కనిపించింది!

తర్వాత, మెల్లిగామాటల్లోకి దిగింది యమున. తన వివరాలు కొన్ని చెప్పింది— అప్పుడు చెప్పటానికి వీలున్నంత వరకు.

ఆ అమ్మాయి అప్పుడు చెప్పింది కొన్ని సంగతులే అయినా, అవన్నీ ఎంతో కుతూహలంగాను, ఆలోచనలను ప్రేరేపించేవిగానూ వున్నాయి...అలాగే మరోసారి, మరో స్టూడియోలో కనిపించింది. వారం తిరిగేలోగా, ఒకరోజున చెల్లెలిని స్కూలుకు తీసికెళ్తూ కనిపించింది. ప్రతిసారీ నవ్వుతూ, ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది!

"ఒకసారి మాయింటికి వస్తారా? చెల్లెళ్లను చూద్దురుగాని!" అంది యమున.

ఈ ఆహ్వానం ఆశ్చర్యంగానే వుంది...! బొత్తిగా ముక్కూ, మొహం తెలియని ఒక కొత్త అమ్మాయి, మరో కొత్త వ్యక్తిని ఆహ్వానించటం ఆశ్చర్యం కాక మరేం అవుతుంది?

సమాధానం ఏంచెప్పాలో తెలియలేదు. సినిమాతారల యిళ్లకు వెళ్లే అలవాటు చాలాతక్కువ. అలాంటి దశలో, యీ ఆహ్వానం అంగీకరించాలో, అక్కర్లేదో తెలిసింది కాదు.

చూస్తూ, చూస్తూ యింత అభిమానంతో వచ్చిన ఆహ్వానాన్ని కాదనలేక పోయాము. "అలాగే.." అన్నాను.

తరువాత చాలారోజులవరకు, వాళ్ల యింటికి వెళ్లటానికి అవకాశం రాలేదు. ఈలోగా, యమునను గురించి అక్కడక్కడ వినటం జరిగింది. ఒక రెండు చిన్న పత్రికల్లోను, కొన్ని తమిళ పత్రికల్లోను యీ అమ్మాయి ఫోటోలు చూచి, "ఆ అమ్మాయే కాబోలు" అనుకొన్నాను. నాకు తెలిసిన చాలామంది మిత్రులు యమున ప్రసక్తి వచ్చినప్పుడల్లా ఎంతో మంచి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. 'సినిమాప్రపంచం' అనే క్రీనీడ క్రిందకు ఆ అమ్మాయి యింకా చేరలేదన్నారు. చాలామంది కొత్తవాళ్లకు యమునకు, ఎంతో వ్యత్యాసం వుందని చెప్పారు. నిజం ఎంతో, మరి?

సచిత్ర వ్యాస శీర్షిక ప్రారంభం!

పస్నిటి వీధుల్లో...

వీరంతా చెప్పిన మాటలు విన్న తరవాత ఆ అమ్మాయిని తప్పకుండా కలవాలన్న, కలిసి మాట్లాడాలని అనిపించింది.

*　*　*

యమున, కొన్నాళ్ల తరువాత తన కథంతా పూసగ్రుచ్చినట్లు చెప్పింది!

తాను, తన కథను మా విలేఖరికి చెప్పటమే పెద్ద విశేషం, పెద్ద కథ!

జీవితంలో మరెన్నో మైళ్లదూరం వెళ్ల వలసిన ఆ అమ్మాయి, భావిజీవితాన్ని గురించి ఆశలను మేడలను అంతస్తుల మీద అంతస్తులను నిర్మించుకొన్న ఆఅమ్మాయి తన కథను చెపుతుందని వే నాశించనూలేదు. ఊహించనూలేదు.

సినిమాల్లో చేరాలని చాలామందికి ఎన్నెన్నో ఆశలుంటాయి. యమునకూడా అలాంటి ఆశలే వున్నాయి.

*　*　*

ఒక్క యమునకేకాదు, యీ ఆశ వుంది. యమున లాగా జీవితం మీద మమకారాన్ని, వృత్తి మీద ఆశలను పెంచుకొని తీయని కలలు కంటూ మదరాసు నగరానికి చేరిన వారెందరో వున్నారు.

ప్రతివ్యక్తికీ ఆశలుండటం సహజం. కాని, ఆ ఆశలు ఆయా వ్యక్తుల పరిధిలోనే వున్నాయా?..లేవా అన్నదే సందేహమూ, సమస్యా!

అందరిలాగానే యమునకూడా ఆశ లున్నాయి. 'సినిమా'లను చూస్తూ, చూస్తూ ఆ వ్యామోహంలో పడిపోయిందా అమ్మాయి, చిన్నతనంలోనే.

తొమ్మిది సంవత్సరాల నాటిమాట. అప్పటికి యమునకు 10 సంవత్సరాల వయస్సు: ప్రపంచం అంటే ఏమిటో తెలియని వయస్సు. ఆవయస్సులో మదరాసు వచ్చింది.



స్టూడియోలు! ఎక్కేగడప, దిగేగడప!

"అసలు మదరాసు ఎందుకొచ్చారు?.." సినిమాల్లో చేరదామనేనా..?"—ప్రశ్న.

"సినిమాలో చేరాలని నేననుకోలేదు. మా నాన్నకు ఆ అభిప్రాయం వుంది. అందువల్ల ఆయనే నన్ను యిక్కడికి తీసుకొచ్చారు.." ఆ అమ్మాయి జవాబు.

"అసలీవూరు వచ్చిన కారణం అదేనా..?"

"ఆరోజుల్లో, మేము ఎన్నో కష్టాల్లో వుండేవాళ్లం. అప్పుడు నా పేరు యమున కాదు. సరోజిని! 'యమున'గా యిటీవలనే మార్చుకొన్నాను. తొమ్మిది సంవత్సరాల క్రితం మా స్వంతవూరయిన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిలో మా నాన్నగారికి వ్యాపారం వుండేది. కాని పరిస్థితులు బాగుండక ఆ వ్యాపారంలో నష్టం వచ్చింది. ఇక ఆ వూళ్లో వుండలేకపోయాము. మదరాసు లాంటి వూరికి వచ్చేద్దామని మా పెద్ద వాళ్లంతా ఒక నిశ్చయానికొచ్చారు. మరు క్షణంలో, పెట్టె బేడ సర్దుకొని, మానాన్న గారు, అమ్మగారు చిన్నపిల్లలమైన మమ్మల్నందరినీ తీసికొని యీ వూరొచ్చేశారు."

"అసలు సినిమాల్లో చేరాలనే అభిప్రాయం ఎలా కలిగింది."

"ఈ అభిప్రాయం మొదట కలిగింది నాకు కాదు, మా నాన్నకు. ఆ రోజుల్లో, నేను చిన్నదానినే కనుక, నాకు అలాంటి అభిప్రాయాలు లేవు. నన్ను పెంచి పెద్ద దానిని చేసి, యిక్కడ సినీమారంగంలో మంచి అవకాశాలు యిప్పించాలని మానాన్న గారు అన్నివిధాలా కృషి చేశారు. ఈనాడూ కృషి చేస్తున్నారు." అన్నది.

యమునను సినిమాలో చేర్పించాలనే కృషి నాలుగైదు సంవత్సరాల క్రితమే ప్రారంభమయింది. వాళ్ల తండ్రి అహరహమూ కృషి చేయటం ప్రారంభించారు. కాని, యీ కృషి రకరకాలుగా వుండాలి. ఎన్నో అవాంతరాలు, ఎన్నో సమస్యలు. ప్రతి అడుగునా ప్రతిబంధకాలు.....

54 వ పేజీ చూడండి

చివరకు మిగిలింది!

యామిని



(గత సంచిక తరువాయి)

"చూస్తున్నాను. ఇంతటి అందమైన మనిషిని దేవుడు ఎలా సృష్టించేడా అని, ఇంత విశాల హృదయాన్ని ఇంత చిన్న శరీరంతో ఎలా ఇమిడ్చేడా అని, ఈ దీనురాలి జాతకంలో ఇంత నిధిని దేవుడు ఎలా దాచేడా అని చూస్తున్నాను" అంటూ ప్రేమాతిశయంలో అతని చేయి తన చేతుల్లోకి తీసుకొని మృదువుగా చుంబించింది.

"ఏమిటే పిచ్చిదన్నా ?" ఆర్ద్ర హృదయంతో ప్రశ్నించేడతను.

"నాకీరోజు పిచ్చే ఎక్కింది. నా కదే ఎంతో సంతోషంగా ఉంది..... ఏమండీ ! మిమ్మల్ని నా ప్రాణం కంటె ఎక్కువగా ప్రేమిస్తున్నానంటే నమ్ముతారా ?"

"నేనది గుర్తించేను అనసూయా!" ఆమె చెదరిన జుట్టు సవరిస్తూ అన్నాడతను.

కొంచెంసేపు ఇద్దరూ మాట్లాడలేదు.

"ఏమండీ !" ఉన్నట్టుండి పిలిచింది అనసూయ.

"ఊఁ!" అన్నాడతను.

"నేనొక్కమాట అడుగుతాను చెప్తారా?"

"అడుగు."

"మన పెళ్లిముందు మీరో అమ్మాయిని చూసి వచ్చేరని విన్నాను. చాలా అందంగా ఉంటుందిట. మీ కెప్పుడైనా గుర్తుకు వస్తుందా !"

"నీకు నిజంగానే పిచ్చెక్కింది. ఏమిటీ యక్షప్రశ్నలు ? ఇం కో టే ద యి నా మాట్లాడు."

"ఇది ఒక్కటే చెప్పండి !" బ్రతిమాలుతున్నట్టుగా చూసింది అతనివైపు. ఒక్క క్షణం అతడేమీ మాట్లాడలేకపోయాడు. అతనికి అబద్ధం చెప్ప బుద్ధికాలేదు.

"కొత్తలో అప్పుడప్పుడు గుర్తుకు వస్తూండేది. కాని నీ ఆత్మ సౌందర్యాన్ని చూస్తూ నేనామెను మరచిపోగలిగేను..... అయినా అనసూయా! భగవంతుని సృష్టిలో సౌందర్యానికి అంతమేలేదు. ఒకటి రూపములో ఉంటే ఒకటి భావంలో ఉంటుంది. అత్యాశతో మనం దాని

వెనుక పరుగుపెడుతూంటే ఒకదానికి మించింది మరొకటి కనబడుతూనే ఉంటుంది. ఒక్క మనిషికి అన్ని సౌందర్యాలనూ అనుభవించగల శక్తీ, హక్కూ లేవు కూడా. అలా పేరాశతో తీరనిదాహం తీర్చుకుందామనే మనిషికి అసంతృప్తే మిగులుతుంది."

"అసలు మీ అంతటి వెర్రివాళ్లెవరూ ఉండరు. తప్పుచేసిన మనిషి దాన్ని తప్పించుకు తిరుగుతూంటే ఎవరైనా కావాలని నెత్తిన రుద్దుకుంటారా ? అంత అందమైన అమ్మాయిని వదులుకుంటారా ?" అభం శుభం తెలియని చిన్నపిల్లాడులా కనిపిస్తున్నాడతను ఆమె కళ్లకు.

"నువ్వీ మాటలు మానకపోతే నేను వెళ్లిపోతాను." అతను లేవబోయాడు.

"అమ్మో ! కొంచెంసేపు కూర్చోండి!" అతని చేయి గట్టిగా పట్టుకుందామె. అతను లేవలేకపోయాడు. తిరిగి ఆమె కళ్లనిండా నీళ్లు నిండిపోయాయి.

"ఏమండీ ! మీకు చేసిన అన్యాయానికి దేవుడు నన్ను క్షమిస్తాడా ?" కన్నీళ్లు తలగడమీదికి జారిపోయాయి.

ఆమె మానసిక పరిస్థితి అర్థమైందతనికి.

"నిన్ను క్షమించాల్సిన అవసర మేముంది అనసూయా ? నిన్ను విడచి నేను బ్రతగ్గలనా ? నన్నింక చిత్రవధ చెయ్యవు కదూ ! ఒక్కసారి నవ్వు" ఆమె ముఖం దగ్గరగా ముఖంపెట్టాడతను.

ఎండా వానా కలిసినట్లు నవ్విందామె. అతని చేతిని చెక్కిలి కాన్చుకుంది.

"నే నింటికి వచ్చేస్తానండి !" అంది ఉత్సాహంగా.

"ఇదేమిటి మళ్లీ ?"

"నేను మిమ్మల్ని విడచి ఉండలేను. ఒక్క క్షణం కూడా ఉండలేను. ఎప్పుడూ మీ ముఖంలోకి చూస్తూ మీ మాటలు వింటూండాలనిపిస్తూంది." రెప్పవాల్చకుండా అతనివైపు చూస్తూంది.

"దానికేం భాగ్యం. ఇప్పటికి రెండు మూడు రోజులు ఇక్కడ ఉండడం అవసరం. తప్పేదు!" అని "బొద్దుగా బాగున్నావు కాదా ?" అన్నాడతను పిల్లవాడికేసి నవ్వుతూ చూస్తూ.

ఆమె ఇంకా అతని ముఖంలోకే చూస్తూంది. నిష్కల్మషమైన అతని ఆనందం, అనసూయ స్వార్థాలకు మించిన అతని చిరునవ్వే ఆమెకు అనంత సముద్రంలా కనిపించేయి.

రామమోహనరావు వివాహంతోనే అతనికీ తండ్రికీ మధ్య పూడని అగాధం ఏర్పడిపోయింది. అతనెంత ప్రయత్నించినా తండ్రి అతనికి సన్నిహితం కాలేదు. దానికోసే ఎంతో బాధపడుతూన్న అతనికి తల్లిదండ్రుల ఆకస్మిక అకాలమరణం తట్టుకోలేని దెబ్బయింది. ఏదో అసంతృప్తితోకే బ్రతికినన్నాళ్లూ కాలం గడుపవలసి వచ్చిందనీ, వారిని సుఖపెట్టే అదృష్టం తనకు లేకపోయిందని ఎంతో బాధపడ్డాడు.

అది చాలదన్నట్లుగా రఘుకు నాలుగేళ్లు వెళ్లకుండానే, ఒకనాడు నోరువిప్పి మాటాడలేని పరిస్థితిలో, కళ్లు విప్పి చూడలేని పరిస్థితులో మశూచి వార్డులో కుళ్లిపోయిన అనసూయ శరీరం శ్వాస పీల్చడం మానివేసింది. వార్డులోంచి ఆమె శరీరం బయటకు తెస్తూంటే వెనకాలే రేగిన జుట్టుతో, విరిగిన మనస్సుతో పిచ్చివాడులా బయటకు వచ్చేడు రామమోహనరావు.

ప్రపంచంలో ప్రతీ వస్తువుమీదా అసహ్యం కలిగింది రామమోహనరావుకు. దేవుడు తనకు చేసిన అన్యాయానికి నిరసనగా రెండోపెళ్లి మాట అసలు తలపెట్టలేదతను. ఆ పరిస్థితుల్లోనే అతన్ని స్వాతంత్ర్యోద్యమం ఆహ్వానించింది. ఫలితంగా రెండుసార్లు జైలుకు వెళ్లాడు. సుస్థిరమైన పిల్లు దుస్తుల్లోంచి ముతక ఖద్దరులోకి దిగింది అతని శరీరం. బిగపట్టిన కోరికలతో, తీరని కోరికల కలలతో అయ్యో ఇవి కలలేనా అనే నిట్టూర్పులతో దొర్లిపోయింది కాలం ఇరవై సంవత్సరాల మేరకు.

రామమోహనరావు .... కాదు .... రావుగారి తల యాభయి ఏళ్లు నిండకుండానే ముగ్గుబుట్టయిపోయింది. ఆస్తంతా దేశసేవతో కరిగిపోయి నాలుగెకరాలమాత్రం మిగిలింది. రఘు బి. ఎస్. సి లో చాలా మంచి మార్కులతో వచ్చినా పైకి చదివించడానికి భూమి అమ్మడం తప్ప మరో ఉపాయం లేకపోయింది రావుగారికి. కాని రఘు దానికి ఒప్పుకోలేదు.

"అవకాశం వచ్చినప్పుడే చదువుకోవచ్చు నాన్నా, భూమి అమ్మడం నా కిష్టంలేదు. ప్రస్తుతం నేను చదవను." అంటూంటే కంట తడి పెట్టకుండా ఉండలేకపోయారు రావుగారు.

నాలుగేళ్లనుంచి రఘు ఎ.జీ'స్ ఆఫీసులో పై తరగతి గుమాస్తాగా ఉంటున్నాడు. రాత్రి కాలేజీలో చదివి 'లా' మొదటి తరగతిలో పూర్తిచేశాడు. తండ్రిని వచ్చి తన దగ్గర కొన్నాళ్లుండమని ఉత్తరాలు వ్రాయగా వ్రాయగా చివరకు బయల్దేరి వెడుతున్నారు రావుగారు రఘు దగ్గరికి.

* * *

బెజవాడ స్టేషను వచ్చింది. రావుగారికి కాళ్లు తిమ్మిరెక్కినట్లయింది. ఒక్కసారి లేచి నుంచున్నారు. పైన చూస్తే బెర్తంతా ఖాళీ అయిపోయింది. రెండు చిన్న పెట్టెలు ఒక్క సంచీ మాత్రం ఎవరివో ఉన్నాయి. తన బెడ్డింగు విప్పి బెర్తుపై పక్క పరిచేరు రావుగారు. ఆవులిస్తూ పైకెక్కేరు. క్రిందికి చూస్తూ పండుకున్నారు.

సీతామహాలక్ష్మి సంచిలోంచి పొట్లాం తీసి విప్పింది. పూరీలున్నాయి అందులో.

"ప్రకాశం ! ఇంద ! ఇవి తిను." అని పూరీలు తుంచి పంచదారతో అతనికి తినిపిస్తూంది.

రావుగారు ఆమె కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఆమె చేసే ప్రతి పనిలోనూ ఆమె ప్రతీ కదలికలోనూ సౌందర్యం ఉట్టిపడుతూంది.

పిల్లనాడు తిన్న తరువాత మిగిలినవి తను తిని మరచెంబులో మంచినీళ్లు పిల్లవాడికి త్రాగించి తను త్రాగింది.

చివరకు మిగిలింది!

"అమ్మా ! మనం హైదరాబాదులోనే ఉండిపోతామా ?" పిల్లవాడు అడుగుతున్నాడు.

"ఓ నెల ఉండి మళ్ళీ వచ్చేద్దాం" అంటూందామె అతని ముఖంపై పడిన జుట్టును వెనక్కి తోస్తూ.

"తిరిగి వచ్చేటప్పుడు మనం మన కొత్త కారులోనే వస్తామా !"

"ఏమో ! అది బొంబాయినుంచి రావాలిట. వచ్చిందో లేదో ! వస్తే కారుమీదే వద్దాంలే !"

"మరి నాన్న కారు నడపడం ఎప్పుడు నేర్చుకున్నాడమ్మా !"

"ఈపైన నేర్చుకుంటారు. నువ్వూ నేర్చుకుందువుగాని మరి, అన్నయ్యలా బాగా చదువుకుంటే" పిల్లవాడి బుగ్గలు సంతోషంతో మెరిసేయి.

బెజవాడలో బండి కదిలింది. కుదుపుకు మెల్లగా రావుగారి కళ్ళు మూతలు పడ్డాయి.

రావుగారి భుజంమీద చేయి పడ్డట్టయింది.

"ఎవరు ?" ఉలిక్కిపడి కళ్ళు తెరిచేరు రావుగారు

"ఉష్ ! గట్టిగా మాట్లాడకండి. అందరూ పడుక్కున్నారు. లేస్తారు." సీతామహాలక్ష్మి మెల్లగా రావుగారి ప్రక్కలో కూర్చుంటూ అంది.

"సీతా!" రావుగారి కళ్ళు ఆనందాశ్చర్యాలతో వెలిగేయి.

"ఊఁ !" అంటూ మత్తుగా ఆయన మీదకు వంగింది సీతామహాలక్ష్మి.

"ఆశ్చర్యంగా ఉంది కదూ ! మీ మనస్సులో ఆలోచనలన్నీ నెమరు వేసుకున్నారు గాని మిగిలినవాళ్ళకూ మనసులుంటాయనీ, వాళ్ళకు ఆలోచన లుంటాయని తోచలేదా ?" ఆమె నవ్వు రావుగారికి కన్నులపండువ చేసింది.

"ఆనాటి నుంచి ఈనాటివరకూ నన్ను గుర్తుపెట్టుకున్నావా సీతా ?"

"మన పరిచయం కాలంతో మాసిపోతుందా ?"

"కాని కాలంతో నీ స్మరణ తప్ప మిగిలినవన్నీ మాసిపోయాయి సీతా నా జీవితంలో!" రావుగారి కళ్ళు అశ్రుపూరితా లయ్యాయి.

"మీరు కంట తడిపెడితే నేను చూడలేను. పాతవి మరచిపోండి ! ఇప్పుడు నేను వచ్చేనుగా !" సీతామహాలక్ష్మి తన పైట కొంగుతో ఆయన కళ్ళు తుడిచింది. మృదువుగా ఆమె పెదవులు ఆయన పెదవులకు తగిలించింది. ఆమె ఎత్తయిన మెత్తని హృదయం ఆయన హృదయానికి మెత్తగా ఆనుకుంది.

"ఈ జన్మ చివరివరకూ నన్ను విడువకుండా ఉంటావా సీతా ?"

"మీరే నేను. నేనే మీరు. మన కింక ఎడబాటులేదు."

"సీతా !" పరవశంతో రావుగారు నరాలు తెగిపోయేంత బిగువుగా కౌగిలించుకున్నారు.

పడిపోతున్నట్లనిపించి చేతి కందింది గట్టిగా పట్టుకున్నారు రావుగారు కళ్ళు తెరచి చూసేరు. బెర్త్‌కు బిగించిన గొలుసు చేతిలో ఉంది. మళ్ళీ కళ్ళు నలుపుకు చూసేరు ఏది సీత ? ఏవి ఆమె పెదవులు ? గొలుసును చుంబించిన పన్ను బాధగా లాగుతూంది. "ఈ ఇనుపగొలుసేనా నా చేతుల్లో ఇమిడింది ? సీత శరీరం కాదా ? అంతా కలేనా ".

రావుగారి మనస్సు దుఃఖపుటగాధాలోకి జారిపోయింది.

"ఏమిటీ పాడు ఆలోచనలు ? ఆమె పర పురుషుని భార్య ! ఇదేనా నీ నీతి ?" అంతరాత్మ హెచ్చరించింది రావుగారిని. అయినా మనసు బాధగా మూలిగింది.

"నే నామెతో మాటాడలేదు నాతో మాటాడమనలేదు. దేవుడిచ్చిన కళ్ళతో కనీసం నాకా సుందర దృశ్యాన్ని చూసేందుక్కూడా అధికారంలేదా ? ఏళ్ళతరబడి ఎండిపోయిన నా బ్రతుకీనాడు ఆమె దర్శనంతో పన్నీటిజల్లులా తలెత్తింది. కళ్ళూ చెవులూ మూసుకొని కూర్చోడమే నీతయితే నాకా నీతి వద్దు. నేను అవినీతినే !

నన్ను మాటాడించకు. ఆమె రూపం నా హృదయంలో ప్రతిష్ఠించుకోనీ ! ఆ సుందర స్వరూపాన్ని ఆరాధించనీ ! నన్ను నేను మరచిపోయి ఒక్కసారి ఆమె పాదాల ముందు సాగిలపడనీ ! వాస్తవ జీవితంలో పొందలేని ఆనందాన్ని కనీసం.... కనీసం .... ఒక్క ఊహలోనైనా చవి చూడనీ !" దీనాతిదీనంగా విలపించింది ఆయన మనస్సు.

రావుగారు తెగువగా క్రిందికి చూసేరు మళ్లీ.

పెట్టెలో అందరూ నిద్రపోతున్నారు. ఆమె కూడా నిద్రపోతూంది కిటికీకి తల వాల్చుకొని పరవశించిన ప్రణయదేవతలా. నీలిరంగు ఎలక్ట్రిక్ బల్బు కాంతిలో విశాలమైన కనురెప్పలు సుకుమార పుష్ప దళాల్లా ఉన్నాయి. ఎర్రని చెక్కిళ్లపై ఎగురుతూంది చెదరిన జుట్టు. తెల్లని మెడ కాంతివంతంగా ప్రకాశిస్తూంది..... రావుగారి మనస్సు సలసలా కాగుతూంది.

గాలికి ఆమె పైట మెల్లగా క్రిందికి జారిపోయింది. నాలుగైదు పేటలున్న గొలుసు, బంగారు పుస్తెల తాడు ఎత్తుల మీద వంకరగా సర్దుకొని వ్రేలాడు తున్నాయి. వెంటనే ఆయన దృష్టి ఆమె భర్త మీదకు పోయింది. "ఆ బంగారు పుస్తె కట్టి ఆమె సౌందర్యం తనది అని ముద్ర వేసుకున్న ఆ అదృష్టవంతు డెవరు ? ఇన్ని సంవత్సరాల నుంచీ రోజూ ఆమె అందాన్ని అనుభవిస్తున్న అత వెంత అదృష్టవంతుడు?" రావుగారి మన స్సులో ఏదో అసూయ తలెత్తుతూంది. కళ్లెం తెగిన గుర్రాల్లా ఏవో కోరికలు ఆయనకు అందకుండా పరుగెడుతున్నాయి.

"ఆమెకూ తనకూ మధ్య దూరం మూడడుగులు ! ఒక్కసారి ఆ గులాబి పెదవులను స్పృశిస్తే ! ఒక్కసారి ఆమెను కౌగలించుకుంటే ! ఒక్కసారి ఆ నల్లని హృదయోన్నతాల మధ్య తన ముఖం దాచు కుంటే !" రావుగారు గుర్తుపట్టలేని ఉద్రేకంతో అసహాయంగా తల గొలుసుకేసి కొట్టుకున్నారు.

"అబ్బా !" అలసిపోయిన ఆయన మనస్సుపై ఆయనకే అసహ్యం వేసింది. బలవంతాన రెండోవైపు తిరిగేరు రావు గారు.

"తక్కువ సామానుతో ప్రయాణం ఆనందకరం." అని ముద్రించిన అక్షరాలను చూస్తూ ఆమెను మరచిపోడానికి ప్రయ త్నించేరు. ఒక్కొక్క అక్షరమే పట్టి పట్టి చదువసాగేరు కళ్లు వాటిమీద నిల్పి. కాని మనస్సుకు ఆమే కనబడుతూంది.

రావుగారు బెర్తు దిగేరు. ఆమె ముందు సీటులో కూర్చున్నారు ఆమెనే చూస్తూ.

రాత్రంతా చక్కని సినిమా చూస్తు న్నట్లు గడచిపోయింది. పలుదోము పుల్ల తీసుకొని కిటికీ దగ్గర కూర్చున్నారు రావుగారు.

ఆకుపచ్చని దృశ్యాలు దూరంగా తిరుగు తున్నాయి ఆయన మనస్సులోని గతంలాగే. ఎందుకో తనలాంటివాళ్లు ఈ ప్రపంచాని కంతకూ బహిష్కృతు లనిపించింది. రావుగారికి.

సీతామహాలక్ష్మి ముఖం కడుక్కొని వచ్చి తన సీట్లో కూర్చొని కుంకుమ దిద్దుకుంది. రావుగారు కూడా వెళ్లి ముఖం కడుక్కొని వచ్చి కూర్చున్నారు. ఆమె బయటకు చూస్తూంది.

హైదరాబాదు దగ్గరవు అవుతూన్న కొలదీ రావుగారిలో ఆందోళన ఎక్కువవు తూంది.

"ఆమె ఒక్కసారి తనవైపు చూడ కూడదూ ! ఒక్కమాట తనతో మాట్లాడ కూడదూ ? .... ఆమె మరచిపోయింది తనను ! అసలు చూసిందో లేదో! అయినా ఆమె ఎందుకు గుర్తు పెట్టుకోవాలి ? ఆమె అత్యంత సౌందర్యవతి కనుక తానా సౌందర్యాన్ని ఆరాధించేడు కనుక గుర్తు పెట్టుకున్నాడు. తనకేముంది ? అదీకాక ఆమెకేం లోటు. ముచ్చటగా ముగ్గురు సంతానం ! పెద్దకొడుకు ఇంజనీరు ! భర్త కారు కొనగలిగిన స్తోమత కలవాడు. తీరని కోరికలు పేరుకొంటూన్న జీవితం తనది. కోరిక కలుగకుండానే అనుభ వించి ఆనందిస్తూన్న జీవితం ఆమెది..."

వచ్చేది హైదరాబాదు స్టేషను అన్నా రెవరో. సీతామహాలక్ష్మి కొంచెం కంగారుగా సామానులన్నీ సర్దుకొని కూర్చుంది. రావు గారు కూడా బెడ్డింగు చుట్టుకుందా మనుకున్నారు. స్టేషను దగ్గర కొస్తూన్న కొలది ఆమె సాన్నిధ్యం మరీ విలు వైనదిగా కనిపిస్తూంది ఆయనకు. లేచి బెడ్డింగు చుట్టుకుంటేనే ఆమెను కొంత సేపు చూడడానికి వీలుండదని అలాగే కూర్చున్నారు. ఆ ప్రయాణం అంతమే కాకూడదనిపించింది రావుగారికి. కాని పది హేను నిమిషాలు ఒక్క నిముషంలోనే గడిచిపోయాయి.

హైదరాబాదు స్టేషను వచ్చేసింది. రైలు ఆగిపోయింది. ఆమె కంగారుగా లేచి "ప్రకాశం! నాన్న కనబడతారేమో చూడు!" అంది. గాలికి ఎగిరిన ఆమె పైట కొంగు రావుగారి ముఖాన్ని కప్పివేసింది. ఆయనకు ఆమెను ఆలింగనం చేసు కున్నట్లే అనిపించింది. ఆ పైటకొంగు స్పర్శలోనే ఆయన పరవశించిపోయారు. ఆమె కొంగుతీసి ప్రక్కకు దోపుకుంది. ఆమె సిగలోంచి వాడిపోయిన రెండు మల్లె పూవులు రావుగారి ఒడిలో రాలేయి. ఆయన హృదయం ఏదో ఆనందంతో పొంగిపోయింది. మహాప్రసాదంలా ఆ రెండు ఎండు పూవులూ చేతుల్లోకి తీసుకొని వాటిలో దేవలోకంలోని పారిజాత పరిమ ళాల్ని చవిచూసేరు.

"నాన్నా !" అంటూ రఘు పెట్టెలోకి వచ్చేడు రావుగార్ని చూపి. రావుగారి దగ్గ రకు రాబోతున్న రఘును సీతామహాలక్ష్మి ప్రక్కగా చూసి "కృష్ణా! నాన్న కూడా వచ్చేరా !" అంటూ అతని ముఖం రెండు చేతులతోనూ తనవైపు తిప్పుకొని తెల్ల బోయి అలాగే చూస్తూ నిల్చుండి పోయింది. రఘు కూడా ఆమెను చూసి స్తబ్ధుడై నిలబడిపోయాడు. రావుగారు ఈ దృశ్యాన్ని చేష్టలుడిగి చూస్తు న్నారు.

"అమ్మ ఇక్కడ ధర్డు క్లాసు పెట్టెలో ఉంది నాన్నా !" అన్న కంఠం విని ఆమె అటు తిరిగింది. "అన్నయ్యా !" అంటూ

చివరకు మిగిలింది!

ఆమె కొడుకు పరిగెత్తుకెళ్ళేడు కిటికీ దగ్గరకు.

ఆమె భర్తను చూడాలనే కుతూహలంతో రావు నో అడుగు ముందుకేశారు.

"సీతా! నిన్ను సెకండ్‌క్లాసులో రమ్మంటే ఇందులో వచ్చేవేం ?"

"ఇదీ బాగానే ఉంది లెండి. ఎటూ కాకుండా వాళ్ళ కెందు కింత డబ్బు పొయ్యడం !"

"మొత్తానికి నీ గుణం పోగొట్టుకున్నావు కాదు." లోపలకు వచ్చేడు ఆమె భర్త.

"ఎవరతను ? ఎక్కడో చూచినట్లుంది ? అదే నవ్వు ! అదే మాట !"

రావుగారి గుండెలు చీల్చినట్లయింది. కళ్ళు చీకట్లు కమ్మేయి.

"మధూ ! నువ్వా చివరకు నా అదృష్ట దేవతను తన్నుకొనిపోయింది? నువ్వా ఈ సౌందర్య దేవతను పాలిస్తూన్నది ?" మబ్బు రంగు ఉలెన్ సూట్‌లో మధు ఇంకా యువ్వనాన్నే కోల్పోయినట్లు లేడు. మధు చేయి ఆసరాగా సీతామహాలక్ష్మి పెట్టె దిగింది.

"ఇంకా బెడ్డింగేనా చుట్టుకోలేదు. అలా నిలబడ్డావేమిటి ? దిగు నాన్నా !" రఘు బెడ్డింగు దగ్గర కెళ్ళాడు చుట్టడానికి.

రఘు వెనుక రావుగారు పెట్టె దిగేరు.

అయినను జరిగిన దృశ్యం చటుక్కున జ్ఞాపకం వచ్చింది. చూస్తే రఘుకూ, కృష్ణకూ, మధుతో చాలా పోలికలు కనబడ్డాయి.

"అనాడు నీ నోటికొచ్చినట్లు మాట్లాడేవు. ఈరోజు కన్నతల్లి కూడా భ్రమ పడేంతగా రఘుతో ఉన్న నీ పోలికల నేమనగలన్ మధూ !" దెబ్బతిన్న పిచ్చుకలా మనసులో అనుకొని ముందుకు నడిచేరు రావుగారు.

మధు కూలీలను పిలచేందుకు వెడుతూంటే అని ... రావుగారికి తగిలి మల్లెపూవులు క్రింద పడిపోయాయి. ఆతృతగా రావుగారు వాటిని తీసుకొనే అంతలో అవి విసురుగా నడుస్తూన్న మధు ఎంబాసడర్ 'షూ' కు అతుక్కుని పోయాయి. రావుగారి హృదయాన్ని పిండేసినట్లయింది. కళ్ళనిండా నీళ్ళు నిలచేయి. కన్నీటిపొరల్లోంచి కళ్ళు కనబడక నిలబడి కళ్ళజోడు తీసి కళ్ళు తుడుచుకున్నారు.

"అదేమిటి నాన్నా !" అన్నాడు బెడ్డింగుతో ప్రక్కనే నడుస్తూన్న రఘు.


"ఏంలేదు. కంట్లో నలుసు పడింది." అన్నారు రావుగారు కళ్ళు తుడుచుకుంటూ.


రావుగారు రఘుతో స్టేషను బయటకు వచ్చేరు. మధూ, సీతామహాలక్ష్మి, పిల్లలూ స్టేషను ముందున్న నీలిరంగు కొత్త కారు ముందు ఆగేరు. పిల్లలు ముందు సీట్లో కూర్చున్నారు. వెనుక సీట్లో మధు కూర్చొని చేయి చాచగా సీతామహాలక్ష్మి ప్రక్కను కూర్చుంది. సామాన్లు వెనకాల పెట్టగానే మెత్తగా కారు కదిలిపోయింది. మధు ముఖందగ్గర ముఖంపెట్టి సీతామహాలక్ష్మి నవ్వుతూన్న దృశ్యం కారు వెనుక అద్దంలోంచి కనబడుతూంది. సడెన్‌గా సూర్యకిరణాలు అద్దంమీద పడి రావుగారి కళ్ళల్లో పొడిచేయి.


"మధు చేసిన పాప ఫలాన్ని నేను అనుభవిస్తున్నాను. నా అదృష్టాన్ని అతడు అందుకొని ఆనందిస్తున్నాడు. ఇదేమి న్యాయం ప్రభూ ! ఈ ఆరనిమంటలను నే నెలా భరించను ? నేను చేసిన ఏ తప్పుకు నాకీ శిక్ష భగవాన్ !" రావుగారి హృదయంలో అణగని తుఫాను లేచింది. తండ్రి కళ్ళల్లో కన్నీళ్ళు చూసి బెదిరిపోయి ఏమీ అర్థంకాక "ఏమయింది నాన్నా ?" అన్నాడు రఘు. దుఃఖంతో బిగిసిపోయిన గొంతులోంచి మాట పెగలక, సానుభూతి లభించక ఆవేదనతో గుటకలు మింగేరు రావుగారు. రెండు మరి వేడి కన్నీటి చుక్కలు, ఆ ఆదర్శవ్యక్తి, ఆ దేశభక్తుడు .... కాదు .... ఆ దైవోపహతుడి ముతక ఖద్దరు లాల్చీపై పడి ఇంకిపోయాయి నిర్థి చేతిగ్రాలులో ఇంకిపోయిన అతని ఆదర్శాలులాగే.

"నాకు చెప్పు ! ఏమయింది నాన్నా ?" అన్నాడు రఘు. రావుగారి పరిస్థితికి ఆందోళనపడుతూ.

"ఎవరికి ఏమని చెప్పాలి ? ఎవరేమి చేయగలరు ?" అనుకుంటూనే "నా జీవితంలో చివరకు మిగిలింది నువ్వే రఘూ !" అమాంతం మధు చిన్నామైన రఘును కౌగలించుకుంటూ ఆక్రోశించారు రావుగారు బాధగా కళ్ళు మూసుకొని. ●







ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

వనితాలోకం

చెల్లాయికి ప్రేమతో... 7

'పి. ఎస్.'

చెల్లీ,

మీ ఆయనకి బొత్తిగా ఓర్పులేకుండా పోయిందంటూ నీవు వ్రాసిన పదిహేను పేజీల ఉత్తరం చదివాను. అయితే నేను వ్రాయబోయే సమాధానం కోపం తెప్పిస్తుందేమో. సహృదయంతో అర్థం చేసుకుంటావనే ఆశతోనే వ్రాయడానికి పూనుకున్నాను సుమా. ఏక రక్తం కనుక నాకు నీవంటే ప్రేమ ఉంటుందనీ, నీ లోపాలను చూపడం ప్రేమతోనే నని నీకు తెలుసునని నా ఆశ. మీవారికి ఓర్పు నశించడానికి నీకేమీ కారణం కనపడడం లేదన్నావు. అదే నాకు నమ్మకం చిక్కడంలేదు. ఏ కారణమూ లేకుండా ఓర్పు ఎలా నశిస్తుందో. ఎప్పుడూ విసుక్కుంటూ, కేకలువేస్తూ ఉంటారా! నీకు కోపంవచ్చి సమాధానం చెబితే ఇంకా ఎక్కువ విసుక్కుంటారా! నిజమే. స్త్రీలకి ఉన్నంత ఓర్పు పురుషులకి సహజంగా ఉండదు. పొద్దుటినుంచీ సాయంత్రం వరకూ ఆఫీసులో పనిచేసి వచ్చిన విసుగు. వాళ్ళని ఏమాత్రం కదిలించకూడదు. పిల్లలని అల్లరి చేయనివ్వకూడదు. తన విసుగంతా వాళ్ళముందు ప్రదర్శించకూడదు వాళ్ళ 'మూడ్' కనిపెట్టి స్త్రీలే కొంచెం ఓర్పు వహించడంలో తప్పులేదనే నా అభిప్రాయం. విసుగు ప్రదర్శించడానికి కష్టనిష్ఠూరాలు చెప్పుకోడానికి సమయా సమయాలు ఉంటాయి. తెలివిగా ప్రవర్తించడమే స్త్రీలు నేర్చుకోవాలి. ఆవేశం వచ్చినప్పుడు గట్టిగా కేకలు వేయడం కొందరికి అలవాటు. అలాంటి సమయంలో మనం కూడా సమాధానాలు చెప్పడం మొదలుపెడితే చినికి చినికి గాలివాన అవుతుంది. పెన్ ఎక్కడో పెట్టుకుని, అది కనపడలేదన్న విసుగు భార్యమీదచూపే మగవాళ్ళను అనేక మందిని చూస్తూవుంటాము. పెన్ వెతుక్కుంటూ భార్యను కేకలు పెడ్తూ గంతులువేస్తూవుండే ఆ మగవాళ్ళతో "మీ కెప్పుడు చికాకే, మీ కెప్పుడూ కోపమే" అనకూడదు. నవ్వి ఊరుకోవాలి అంతే. స్త్రీలు కూడా ఇంటి పనితో ఉక్కిరి బిక్కిరి అవుతూ ఉంటారనీ, ఏ సాయంత్రం వేళనో కొంచెం విశ్రాంతి చిక్కినప్పుడు భర్తతో ఒక అరగంట సరదాగా గడపాలని కోరుకుంటారనీ పురుషులు కూడా గ్రహించవలసి ఉంటుందన్నావు. తప్పకుండా గ్రహించాలి. జీవితం మరీ గానుగెద్దు తరహాగా లేకుండా, జీవించాలనే ఉత్సాహం చచ్చిపోకుండా సత్కాలక్షేపాలు చాలా అవసరం అందుకే కదా, సినిమాలు, షికార్లు, పార్టీలు అంటూ ఏర్పాటు చేసుకున్నాం. అవి కూడా మనం మంచి మూడ్‌లో వున్నప్పుడే ఏర్పాటు చేసుకోవాలిగాని, అలసిపోయివున్న మనం ఇంకా అలసిపోయేటట్లు చేసుకో కూడదు. దాంపత్య జీవితంలో విసుగూ, అసహనం ప్రవేశించకుండా మనమే చూసుకోవాలి. ఒకరిని ఒకరు అర్థం చేసుకోడంకన్న ఇందుకు వేరే మార్గమేమున్నది? ఒకరి కష్ట సుఖాలు ఒకరు పంచుకుని సహజీవనం చేయదలుంటే ఇద్దరికీ ఒకరిపైన ఒకరికి సానుభూతి ఉండడం ఎంతో అవసరం. సానుభూతిలోనుంచే అనురాగం జనిస్తుంది. అదే దాంపత్య జీవితానికి ఎంతో అవసరం అన్నీ నీకు తెలియనివికాదు నేను వ్రాయడం. "ఒకవిధంగా ఆయనకి ఓర్పు నశించడానికి నేనే కారణం కాదుకదా!" అని ప్రశ్నించి చూసుకో.

"కాదు" అనే సమాధానం ధైర్యంగా చెప్పగలిగితే అప్పుడు లోపం అంతా ఆయనదేనని ఒప్పుకుందాం. జీవితాన్ని సుఖమయం చేసుకోడమూ, దుఃఖ భాజనం చేసుకోడమూ మూడు వంతులు మన చేతుల్లోనే ఉంటుంది. జీవితం చతురంగంలాంటిది. తెలివిగా, ఓర్పుగా, నేర్పుగా ప్రవర్తిస్తూ ఇతరులను నొప్పించకుండా మనం నొవ్వకుండా బ్రతకడం నేర్చుకోవాలి. పరిస్థితులు మన చేతికి అందనంతగా విషమిస్తే ఎవరూ ఏమీ చేయలేరు. వీలున్నంతవరకూ మనం సుఖపడి ఇతరులని సుఖపెట్టడం నేర్చుకుంటే సుఖంగా ఉంటుంది. జీవితంలో నవ్యత, మాధుర్యం, అంతరించకుండా కాపాడుకుంటూ అనురాగజ్యోతి ఆరిపోకుండా రెండు చేతులూ అడ్డు పెట్టి రక్షించుకుంటూ జీవితాన్ని గడపాలని బలవత్తరంగా కోరుకోవాలిగాని, "బ్రతుకుని ఎలాగో ఈడుద్దాం!!" "రోజులు గడచిపోక ఆగుతాయా," అనుకోడం ఆరోగ్యకరం కాదు. జీవితానికి ఉత్సాహం, ప్రాణం, బ్రతకాలనే కోరిక, ఇంకా బాగా జీవించాలనే ఆశ, ఏదో సాధించాలనే తపన, మనం చేసింది చాలదనే అసంతృప్తి, ఇవ్వే సుఖజీవన సంప్రాప్తికి పునాదిరాళ్ళు. ఉత్సాహం ఓరిమి మూర్తీభవించిన ఇల్లాలే ఇంటి దీపం. కాదనలేవు. వెట్టి వేయలేవు. వాళ్ళ తెలుసు. మీ ఆయన నువ్వు చెప్పినంత చెడ్డవాడేమీకాదు. చాలా బుద్ధిమంతుడో అంటే నీకు కోపం వస్తుంది కనుక అనను కానీ, ఆయన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించు. అతని బలహీనతలని ఏవగించుకోకూడదు. వాటిమీద జాలిపడడం కావాలి. ఆయన బలహీనత లన్నింటితోనూ ఆయన్ని ప్రేమించడం నేర్చుకో. ఆత్మవంచన చేసుకోమని వ్రాయడంలేదు. ఏ విషయాన్నైనా సరిఅయిన దృక్పథంలో ప్రేమతో ఆయన లోపాలను నువ్వు సరిదిద్దగలవేమో ప్రయత్నించు. అంతేకానీ, నా అనుభూతి వలన నీకేమీ ప్రయోజనం సమకూరదు వెర్రి తల్లీ.

త్వరగా ఉత్తరం వ్రాస్తావని ఎదురు చూసుంటాను.

ని

అక్క.

వారఫలం

6-5-1966 శుక్రవారం మొదలు 12-5-1966 గురువారం వరకు.

మేషం : వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వ్యాపారంలో కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో కొత్త సమస్యలు తల ఎత్తగలవు. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాల్లో బంధువుల మూలంగా భేదాభిప్రాయాలు రావచ్చును.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు బంధుమిత్రులను కలుసుకొంటారు

వృషభం : వృత్తివ్యాపారాల్లో ఆదాయం పెరిగినా, దానికి తగినట్లుగా వ్యయం కూడా పెరుగుతుంది. ఇదివరకు కొన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండిపోయిన డబ్బు ఇప్పుడు చేతికి వస్తుంది వారం మధ్యంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయడం తగదు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలించగలదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరగడం వలన తీరిక లభించదు. దైవకార్యాలు నెరవేరుతాయి.

మిధునం: వారం ప్రారంభంలో అన్ని వ్యవహారాలు బాగా ఉంటాయి. కాని వారాంతంలో చికాకులు యేర్పడతాయి. భారీ యెత్తున చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో యెవరితోను మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. ఉద్యోగంలో యెదుటి వారిదే తప్పు అయినా, మీరే సర్దుకొని పోవలసి వస్తుంది. వారం మధ్యలో చేసే ప్రయాణాలు లాభిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

కర్కాటకం : గతవారంకంటే ఈవారం బాగా ఉంటుంది. వ్యాపారంలో ఇదివరకు యేవో కారణాల వలన ఆగిపోయినవ్యవహారాలను ఇప్పుడు లాభదాయకంగా పూర్తి చేయగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి ఇతరులకు వాగ్దానాలు చేయడం తగదు. మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని సంతానానికి అనారోగ్యం చేయగల సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

సింహం : మీ ఆలోచనలు మీ స్వంత వ్యవహారాల్లో కంటే ఇతరులకు సలహా రూపంలో బాగా ఉపకరిస్తాయి. వృత్తిలో కొత్తవారితో పోటీ యేర్పడడం వలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. వ్యాపారం భారీయెత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం యిదివరకటి కంటే బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో మీ ప్రయత్నాలు ఫలించగలవు

కన్య: కొన్ని వ్యవహారాలు అదుపు తప్పి మీరు ఊహించని పరిణామాలకు గురికాగల సూచనలు ఉన్నాయి వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ప్రారంభంలో లాభించవచ్చును. ఉద్యోగంలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది సాంఘిక కార్యక్రమాల్లో గౌరవం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : వృత్తి వ్యాపారాల్లో మీరు ఘనవిజయాలు యేమీ సాధించలేకపోవచ్చునుగాని అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో ప్రయోజనం గల వార్తలను వింటారు. స్థిరాస్థి వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా, కొంచెం బలహీనత కనిపిస్తుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

వృశ్చికం : ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. వ్యాపారంలో నూతనావకాశాల కోసం చేసే ప్రయత్నాల్లో మిత్రుల సహకారం లభించగలదు. ఆర్థిక వ్యవహారాలలో మొగమాటాలకు లొంగిపోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

ధనస్సు : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో ఇతరుల జోక్యం వలన ఆటంకాలు కలుగుతాయి. అవసరానికి మించి ఉదారంగా డబ్బు చేతికి వస్తుంది వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. సాంఘిక వ్యవహారాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. మీ విలువగల వస్తువులు పోయే ప్రమాదం ఉంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. మీకు అంతగా సంబంధంలేని వ్యవహారాల్లో మీరు చిక్కుకొనే ప్రమాదం ఉంది వృత్తిలో మీకు ముందుముందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం తగదు. వారం మధ్యలో ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. బంధువుల వ్యవహారాల్లో మీరు శ్రమపడి కృషి చేసినా, మాట దక్కకపోవచ్చును.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. ఉద్యోగినులకు మంచి సమయం.

కుంభం : కొన్నివ్యవహారాలలో మీరు భవిష్యత్తును గురించి ఆలోచించడం వలన ప్రస్తుతం పొందవలసినంత ప్రయోజనం పొందలేకపోవచ్చును వృత్తిలో పోటీవారితో యేర్పడిన పోటీ తగ్గడం వలన మానసికంగా విశ్రాంతి లభిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు. బంధువులు సహాయం చేస్తారు.

మీనం : వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్థిరాస్థి వ్యవహారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.


స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

—మహేష్

సీరియల్

కరుణ






కొండముది శ్రీరామచంద్రమూర్తి

జరిగిన కథ

జమదగ్ని భార్య శారదాంబ తన కుమారుడు ప్రసన్నతోబాటు విశ్వనాథంగారమ్మాయి కరుణను కూడా పెంచి పెద్దచేస్తుంది. పెద్దకుమారుడైన మన్మథను జమదగ్ని తమ్ముడు చలపతి పెంచుకుంటాడు. కరుణ — ప్రసన్నలకు వివాహమవుతుంది. కరుణ, మన్మథ, వీరభద్రం ఎం. ఏ. లో చేరటానికి వాల్తేరు వెళ్తారు. ప్రసన్న ఉద్యోగ ప్రయత్నం సఫలమవుతుంది. పెడదారిపట్టిన వీరభద్రాన్ని మార్చటానికి మన్మథ చేసిన ప్రయత్నం విఫలమవుతుంది. పరిస్థితుల ప్రభావానికి లోనై నాటకంలో మన్మథతో నటించడానికి ఒప్పుకున్న కరుణకు ప్రసన్న వాల్తేరు వస్తున్నట్లు రాసిన ఉత్తరం కలవరపాటును కలిగిస్తుంది. మన్మథతో తను నటించలేనని చెప్తుంది కరుణ. మన్మథ దగ్గరికి వచ్చిన ప్రసన్న అతని ప్రవర్తన చూసి విస్తుపోతాడు. చలపతి తన భార్యను, కుమార్తెను కల్సుకుంటాడు. వాళ్ళ చరిత్ర తెల్సిన మన్మథ అసహ్యించుకుని వెళ్ళిపోతాడు. ఎవరో కల్గించిన అనుమాన భూతానికి లోనై మన్మథ కరుణల నవమానించి వారి ఆత్మహత్యలకు కారకుడవుతాడు ప్రసన్న.

28

రెండు మూడు రోజులు సముద్రుడు వాళ్ళిద్దర్నీ తన కడుపులో పెట్టుకుని కాపాడి ఆ దుఃఖం ఆపుకోలేక ఆ రెండు శరీరాల్నీ ఒడ్డుకు విసిరివేశాడు. సముద్రం లోంచి శవం కొట్టుకురావడం విశాఖలో వింత కాకపోయినా, ఒకేచోట ఒక ఆడదీ, ఒక మగవాడూ చచ్చి కలిసి కొట్టుకు రావడం అక్కడ కూడా కొంత సంచలనం కల్గించింది.

"పాపం! ప్రేమ ఫలించక ఆత్మహత్య చేసుకుని వుంటారు" అని తీర్మానించారు. లోకం పోకడను శ్రద్ధగా గమనిస్తూ వస్తున్న తల నెరిసినవారు.

"యూనివర్సిటీ విద్యార్థుల ఆత్మహత్యలు!" అన్న పేరుతో పత్రికలు మన్మథ, కరుణల మరణవార్తను ప్రముఖంగా ప్రచురించాయి. విద్యార్థుల సానుభూతి మహాసభలో సింహాద్రి అప్పలస్వామి ఘనంగా ఉపన్యసించాడు.



వీరభద్రానికిమాత్రం, వాళ్ల ఆత్మహత్యలను చూసినప్పటినుంచి కడుపులో దేవుతున్నట్లనిపించింది. ఆ హత్యలకు తానే బాధ్యుడననిపించింది. అట్లా అని ఒకరితో చెప్పుకోడానికి ధైర్యంలేకపోయింది. పిచ్చి పట్టినట్లు రోడ్లవెంట తిరగడం ప్రారంభించాడు. తిరుగుతూ, తిరుగుతూవుండగా, బీచిలో సముద్రంలోకి రాళ్లు విసరివేస్తూ ప్రసన్న కన్పించాడు.

"బావా!" ప్రసన్న అన్ని బంధాలూ తెగిపోయినాయన్న విరక్తిలో వేదాంతాన్నలవర్చుకొన్న స్థితిలో, తన వింకా ప్రేమతో ఎవరో పిలవడంవిని వెనక్కుతిరిగిచూశాడు. వీరభద్రం పరుగెత్తుకునివచ్చి అతన్ని కావలించుకుని, "క్షమించుబావా! పొరపాటు జరిగిపోయింది" అన్నాడు కళ్లల్లో నీళ్లతో.

ప్రసన్న వేదాంతిలా నవ్వాడు. "ఎవరి పాపం, వాళ్లను కాల్చితీరుతుంది. మనం చేయకల్గిందేముంది?" అన్నాడు.

వీరభద్రం వణికిపోయాడు. తను చేసిన తప్పు, చెప్పేసి, ప్రసన్నను క్షమాభిక్ష వేడుకొందామనుకొన్నాడు. మళ్లీ ప్రసన్న మాటలు విని ఆగిపోయాడు. "ఒకరిచేత వేలు ఎత్తి చూపించుకోకుండా బ్రతకడమన్నది ఒక కళ. ఆ కళ తెలియనివాళ్లకు, హృదయాలు మరింత సమున్నతములైనా నాశనం తప్పదు."

యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు

యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు....చురుకైన ఆటగాళ్లు, విద్యార్థులు....చాలామంది స్నేహితులుగల విలాసవంతులు. .మంచి భవిష్యత్తును ఆశించే యశస్కాములు. ఒక్కమాటలో చెప్పాలంటే మీవంటి యువకులు.. .ఫిలిప్స్ ఎందుకు? వాళ్ళే అంటారు మీతో. ఫిలిప్స్ దిట్టంగా ఉంటుంది. (ఇది అసలైన టెంపర్ ఉక్కుతో తయారైంది). ఎంత చెడతొక్కినా తట్టుకోడానికి వీలుగా ఉంటుంది. ఇంకా ఫిలిప్స్ అందంగా ఉంటుంది. దీని స్నిగ్ధత, గంభీరత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. విశిష్టకరమైన బైక్. మొత్తంమీద నేటి చురుకైన యువకులకు ప్రత్యేకంగా విధానింప బడినది.

మీరు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు-

(ప్రొప్రైటర్స్: ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లి. మద్రాసు)



వీరభద్రం ప్రసన్న చెంత చేరుతూ పట్టుకుని, "మేమట్లా బ్రతుకుతాము! ఒకరికి కష్టం కల్గించము. ఒకరిచేత మాట అనిపించుకోము. నా కీ చదువు వద్దు. చదువుమూలాన నేను నేర్చుకో వలసింది నాకు కన్పించడంలేదు. రా బావా! ఇంటికి పోదాం రా!" అంటూ దీనంగా ప్రాధేయపడ్డాడు.

"అట్లాగే వస్తాను. నేను జీవితంలో ఓడిపోయిన, కర్తవ్యాలనుండి పారిపోయిన వాణ్ణి కాను. బాధ్యతలు మనం తప్పించు కోవాలన్నా తప్పేవి కావు! అమ్మా నాన్నా బ్రతికి ఉన్నన్నాళ్లూ నాకు వాళ్లకు సేవగా ఉండడం తప్పదు."

ఇద్దరూ తిరిగి స్వగ్రామం చేరుకున్నారు.

"పెద్దబ్బాయిని విశాఖకు అప్పగించి వచ్చావా?" అంటూ ఆవురుమన్నది శారదాంబ.

"నా కరుణ, నా కంటి వెలుగు ఏది నాయనా?" అంటూ విలపించాడు విశ్వనాథం.

"సముద్రం వాళ్లను మింగేసింది!" ప్రసన్న అంతకన్నా సమాధానం చెప్పలేక పోయాడు.

"చలపతి బాబాయ్ ఏడీ? విశాఖపట్నంనుండి తిరిగి వచ్చాడా? అక్కడ నాకు కనబడలేదు. ఈ వార్త తెలిసిందా ఆయనకు?" అంటూ ప్రశ్నించాడు ఇంట్లోవాళ్లను.

శారదాంబ విరక్తిగా సమాధానం చెప్పింది. "పోయిన పెళ్లాం దొరికిందట! కూతురు కనబడిందట! ఆ మోజులో స్వంత ఇంట్లో ఉన్నాడు."

ప్రసన్న చలపతి ఇంటికి స్వయంగా వెళ్లాడు, మరణవార్తలు అందించటానికి. అంతావిని ఘోరుమని ఏడ్చాడు చలపతి చిన్న పిల్లవాడిలా! "వాళ్లే కాదన్నానని కోపంతో ఈ పని చేసివుంటాడు. ఉత్త మతిమెత్తని గుండె!"

ప్రసన్నకు ఆమీద జాలివేసింది. చలపతిమీద జాలివేసింది. మాట్లాడకుండా కాసేపు కూచుని ఇంటికి తిరిగి వచ్చేశాడు. వచ్చేస్తుండగా, గుమ్మంలోవుండగానే, కళ్యాణితో మాటాడుతున్న మాటలు వినబడ్డాయి.

"నన్ను మళ్లీ మానవుణ్ణి చేసిం దెవ రనుకుంటున్నావ్—మీ వదిన కరుణ! కొందరు బ్రతికి కొన్ని సాధిస్తారు. మీ వదిన చచ్చి నన్ను బ్రతికించింది!"

కళ్యాణి అర్ధంకాక, మగనివేపు అయోమయంగా చూసింది. "ఇది ఎవరికీ అర్థం కాదు, నాకు తప్ప" అంటూ, కళ్యాణిని దగ్గరకు తీసుకున్నాడు వీరభద్రం.

ఒకటి రెండు రోజులు పోయింతర్వాత శారదాంబ, ప్రసన్నతో ఆ విషయం ప్రస్తావన చేసింది." కరుణ ఉన్నన్నాళ్లూ ఈ ఇల్లు మనది నాయనా! ఆ ఋణానుబంధం తీరిపోయింతర్వాత ఇక్కడ మనం ఉండకూడదు. ఇంకో ఇల్లు చూడు. వెళ్లిపోదాం."

"ఎల్లుండింటికి వెళ్దాం" అన్నాడు జమదగ్ని, మంచంలో లేచి కూచుని. వీళ్ల తర్జన భర్జనలు విని విశ్వనాథం కళ్లలో నీళ్లతో అక్కడకు వచ్చాడు.

"అవును. అందరూ వెళ్లండి. వెళ్లిపోరేం? నాతల్లే నన్ను విడిచి వెళ్లిపోయింది. మీరు వెళ్తే నాకు లెక్కేమిటి" ఆయన ఆగి, శారదాంబ వైపు చూసి డగ్గుత్తికతో అన్నాడు. "కరుణను కూతురు కన్నా ఎక్కువగా పెంచావు నువ్వు? ఇదేనా దాన్ని జ్ఞాపకం పెట్టుకునే పద్ధతి?" అంటూ భోరుమంటూ కూలబడిపోయాడు.

ప్రసన్న ఆయనకు దగ్గరగావచ్చి ఆయనను సముదాయిస్తున్నట్టుగా అన్నాడు.

"మేం ఈ ఇంట్లోనుంచి వెళ్లి తీరాలి. కరుణ గాలి మాకు తగలకూడదు. అది మేం భరించలేము. మమ్మల్ని బలవంత పెట్టకండి మీరు!"

విశ్వనాథం ప్రసన్నవేపు గాజు కళ్లతో చూశాడు. ఉన్నట్టుండి పెద్దగా అరవడం ప్రారంభించాడు. "స్వార్థపరులు, హృదయంలేని మనుష్యులు! కరుణకు మీ జీవితాల్లో స్థానంలేదు. కరుణాపూరితాలు, పునీతాలుకావు మీ బ్రతుకులు. అవును మీలాంటివారికి, కరుణ తిరిగిన ఈ కొంపలో క్షణం గడిపే యోగ్యతలేదు. వెళ్లండి. వెళ్లండి."

రోడ్డుమీద పోతున్నవాళ్లు ఆగి, హాల్లోనుండి కన్పిస్తున్న ఆయనవేపు చూశారు. బయటనుండి ఎండ పొడ లోపలికి పడుతున్నది. ఆయన కూచున్న చోటునుంచి లేవలేదు. జమదగ్ని కుటుంబం అక్కడినుంచి లేచిపోవడానికి ప్రయత్నం చేస్తోంది.

(అయిపోయింది)

రచయితలకి మనవి

1—4—1966 తర్వాత వ్రాత ప్రతులని తిప్పి పంపే విషయమై కొత్త పద్ధతిని అవలంబించవలసి వస్తున్నది. 1—4—1966 వరకూ మా కార్యాలయం చేరే వ్రాత ప్రతులతోబాటు తగు మాత్రం తపాలా బిళ్లలు జత పరచినట్లయితే తిప్పి పంపే ప్రయత్నాలు ఎప్పటిలాగే జరుగుతాయి.

1—4—1966 తర్వాత మా కార్యాలయానికి చేరే వ్రాత ప్రతులతో బాటు రచయిత (త్రు) లు తమ పేరు: చిరునామాతోబాటు తగు మాత్రం తపాలా బిళ్లలు అతికించిన కవరులు పంపాలి. ఆ తేదీ తర్వాత ఇటువంటి (సెల్ఫ్ ఎడ్రెస్డ్ ఎనవలప్ విత్ పోస్టేజ్) కవరులతోబాటు వచ్చిన వ్రాత ప్రతులే తిప్పి పంపటం జరుగుతుంది.

ఉత్త తపాలా బిళ్లలు జతపరచి పంపరాదు!

రచయితలు ఈ నిబంధనని గమనించి ఎప్పటివలె మాతో సహకరించ గలరని ఆశిస్తున్నాము.

సంపాదకుడు,
ఆంధ్ర సచిత్ర వార పత్రిక.





స్వయం కృతం

(12వ పేజీ తరువాయి)

సరోజ చెప్తూతూండగా విశ్వనాథం గారు వచ్చారు.

"రామం! ఎంతసేపైందోయ్ వచ్చి? ఇప్పుడేముఖ్యమైన పనివుండి మీనాన్న దగ్గిరికే వెళ్తున్నా. తనను తాము తక్కువగా చూసుకునే వాళ్లను దారికి తీసుకురావడం చాలా కష్టం సుమా!" అంటూ ఆయన సరోజకు పక్కగా వున్న కుర్చీలో కూర్చున్నారు. ఆయన ముఖంలో ఆనంద రేఖలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"సరోజా! రెండు గ్లాసులతో మాకు కాఫీలు పట్రా అమ్మా!" అన్నారాయన సరోజతో. సరోజ లేచి లోపలికి వెళ్లింది.

ప్రభాకరం వ్రాసిన ఉత్తరాన్ని గురించి వీలా చెప్పడమా అని తటపటాయిస్తున్నంతలోనే విశ్వనాథంగారు అన్నారు.

"ప్రభాకరం ఉత్తరం వ్రాశాడురామం! ఇప్పుడే సీజన్ ఐపోయిందట. తలలిప్పి చూసేందుకు క్కూడా వ్యవధిలేదట. ఏప్రిల్, మే ప్రాంతాల్లో వస్తానంటాడు. అతని పద్ధతి నాకేమీ నచ్చలేదోయ్! నామనస్సే మార్చుకున్నాను. సహనానికి కూడా కొన్ని హద్దులుంటాయి. కాదంటావా?"

సరోజ కాఫీతెస్తోంది లోపల్నుంచి. నామనస్సు పరిపరి విధాల ఆలోచించసాగింది.

* * *

సాయంత్రం అయిదు గంటలుదాటింది. బాంకువదలి బైటకి వచ్చి పేవ్‌మెంటు మీద మెల్లిగా నడవసాగాను.

"ఒరెయ్ రామం!" అంటూ ఓ ఆకారం గబ—గబ నన్ను సమీపించింది. అతను ప్రభాకరం!

"ఇన్నాళ్లకు కనిపించిందన్నమాట మా వూరు!" అన్నాను వ్యంగ్యంగా.

"మనవూరనవోయ్! రైలుదిగి సరాసరి ఇక్కడికె వచ్చాను, దొరగారింకా బాంకులోనే ఉంటారనుకుంటూ. పద! ఇంటికి పోదాం." అంటూ వాడు నాజవాబుకు ఆగకుండానే వాడికోసం ఆగివున్న రిక్షావేపు దారితీశాడు. ఇద్దరం రిక్షాలోకూర్చున్నాం. మాయింటి ముందు రిక్షా ఆగే వరకూవాడేవేవో వ్యాపార విషయాలు చెప్తూనే వున్నాడు. అందులో నాకొక్కటి కూడా వినిపించలేదు. నాఆలోచనలు వేరు.

తలుపులు తాళం తీశాను. ఇద్దరం లోపలికి నడిచాం.

"మీ అమ్మా, నాన్న సరి?" అడిగాడు ప్రభాకరం గదిలో పడక్కుర్చీలో వాలుతూ.

"విశ్వనాథంగారింటికి వెళ్లారు." అన్నాను. వాడికెదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాను.

"సరోజ కులాసాగా వుందా?" ప్రభాకరం, ప్రశ్నించాడు.

"లేకేం? హాయిగా వుంది" అన్నాను.

"ఆమెను చాలా క్షోభపెట్టాను బ్రదర్. ఆమెకాదు. ఆమెతల్లిదండ్రుల్ని, చచ్చిపోయిన మాముందరమ్మత్త ఆత్మనుకూడా బాధపెట్టాను. మూర్ఖుణ్ని." అంటూ ప్రభాకరం కుర్చీలోంచి లేచి కిటికీ ముందున్న టేబిల్ దగ్గిరికి నడిచాడు. దానిమీదున్న ఆల్బమ్ చేతికి తీసుకున్నాడు.

"సరోజ నన్ను క్షమిస్తుందంటావా?" అన్నాడు నామొహంలోకి చూస్తూ. పశ్చాత్తాపం ధ్వనించింది వాడి స్వరంలో.

మౌనంగా ఉండి పోయాను.

ఆల్బమ్‌చూడకుండానే తిరిగి టేబిల్ మీద పడేసి, "రామం! జీవితంలో డబ్బుకన్న మించింది లేదన్న గుడ్డి నమ్మకంతో బతికానా ఇన్నాళ్లూ! ఛీ! వెధవబతుకు అదీ ఒక బతుకేనా? లక్షలు సంపాదించాను. ఎందుకు? ఏంచేసుకునేందుకు? ప్రపంచంలో నా అన్నవాళ్ళు లేరు. ఇంటికొస్తే ఏమ్చానా—అని పలకరించేదిక్కులేదు. తలనొప్పి వస్తే—బాధఎక్కడ—అని సాంత్వన పలికేవాళ్లలేరు." అని ఆగాడు.

వింటూ ఉండిపోయాము.

"సాయంత్రం వేళల్లో అలాపబ్లిక్‌గార్డెన్‌లో కూర్చుంటే నాకనిపించేది—నాదీ ఒకజీవితమేనా—అని. జంటలు జంటలుగా నవ్వుతూ కేరింతాలతో తిరిగే యువతీ యువకులు నాహృదయంలో ఉత్తేజాన్ని రేకెత్తించారు. నాలో నిద్రాణమైపోయిన ఆశలను పునరుజ్జీవింప జేశారు. జీవితానికి లోటేమిటో చూపించారు. రామం! నాజీవిత భాగస్వామిని కోసం వచ్చాను. సరోజకోసమే వచ్చాను." అన్నాడు ప్రభాకరం, ఆవేశంతో.

నాహృదయం వేగంగా స్పందించింది. అంతలో వీధి తలుపు చప్పుడైంది.

"ఉండు బ్రదర్! ఇప్పుడే వస్తాను......" అంటూ వెళ్లి వీధితలుపు తెరిచాను. ఎదురుగా నా శ్రీమతి చిరునవ్వుతో నిలబడి వున్నది.

"ఎంతసేపైంది మీరువచ్చి?" అనడిగింది.

"ఒ పావు గంట అవుతుంది. పిల్లలేరి?" అన్నాను.

"కోవెల్లో పురాణానికి వెళ్లారు. దొరగారు వచ్చి వుంటారని పరుగులతోవచ్చాను" అందావిడ నవ్వుతూ!

"సరేగాని నాస్నేహితుడొకతను వచ్చాడు, మంచి కాఫీచేసి తీసుకొస్తావా?" అనడిగాను.

"చిత్తం!తమ ఆజ్ఞ!" అంటూ నా శ్రీమతి వంటగదికేసి వెళింది. వీధితలుపు గడియపెట్టి తిరిగి గదిలోకి వచ్చాను.

"ఎవర్రా?" అన్నాడు ప్రభాకరం పడక్కుర్చీలో వాలి, సిగరెట్టు పొగవదులూ.

"ఇంకెవరు! నా శ్రీమతి!" అన్నాను.

"వాట్! శ్రీమతి! అంటే నీభార్య! ఎంత వాడివిరా! చెప్పకుండా పెళ్లా డేసేవ్? దుర్మార్గుడా!" అనరిచాడు, ప్రభాకరం బిగ్గరగా!

"ఉత్తరాలు వ్రాశాను ప్రభాకరం! నువ్వు చూశావో లేదో! నీకు నీవ్యాపారమూ, డబ్బూ—ఈరెండే ప్రధానం! వాటికోసం నువ్వేం చెయ్యడానికైనా సిద్ధపడున్నావాడవు. నాఉత్తరాలు చూసే తీరికేది? మాబోటివాళ్ళకు డబ్బుకన్న జీవితమే ఎక్కువ. జీవితసౌభాగ్యంకోసం కానివాళ్లను కూడా మేమే హృదయపూర్వకంగా అభిమానిస్తాం. నువ్వు డబ్బుకోసం అయినవాళ్లనూ, నమ్ముకున్నవాళ్లనూ దూరం చేసుకుంటావు. నువ్వు జీవితాలనుండి డబ్బు పిండుకోవాలని చూస్తావు, మేము

సుఖాలను పొందాలని తపిస్తాం. అదే నీకూ, మాకుఉన్న అంతరం. అందుకే మాకు డబ్బుకు దొరకని ప్రేమాభిమానాలు సులభ సాధ్యం. వాటిని డబ్బుతో కొనాలనుకునే నీకు దుర్లభాలు."

"లేదు బ్రదర్! నువ్వు దూషించిన వాడు వేరు. కాని యిప్పుడు నీముందున్న ప్రభాకరం పూర్తిగా మారిపోయాడు. వీడూ ఇప్పుడు నీలాంటి వాడే! నిన్నభినందిస్తున్నాను. నీ శ్రీమతిని పరిచయంచెయి. ధన్యుడినవుతాను." అన్నాడు ప్రభాకరం.

"ముందీ ఫోటో ఆల్బమ్ చూడు." అంటూ టేబిల్‌మీది ఆల్బమ్ తీసివాడి కందించాను. అట్టతీయగానే మొట్టమొదటి పేజీలో మాపెళ్ళిఫోటో! అదిచూసి అవాక్కయి పోయాడు, ప్రభాకరం.

"ఏమిటి! సరోజా— నీ శ్రీమతి!" ప్రభాకరం మాటలు తడబడిపోతున్నాయి.

"అవును బ్రదర్! విశ్వనాధంగారిఅమ్మాయి సరోజ! నాభార్య" అన్నాను. వాశరీరమంతా ముచ్చెమటలు పట్టేశాయి.

"ఎంతమోసం చేశావురా! ద్రోహి!" అరిచాడు, ప్రభాకరం.

"ఎవరు ద్రోహి?" అని ప్రశ్నించింది సరోజ కాఫీ కప్పులతో గదిలోకి వస్తూ. కప్పులను టేబిల్‌మీద వుంచి తిరిగి వెళ్ళి గుమ్మంవారగా నిలబడింది.

క్షణంపాటు మా యిద్దరివంకా చూసి "మీ యిద్దరూ!" అన్నాడు, ప్రభాకరం.

"మేమెవరికీ ద్రోహం చెయ్యలేదే! ఇందులో ద్రోహం అనే పదానికి అస్కారం ముందో లేదో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి! చెట్టున కాయపండుతుందని ఆశించాం. కాని అది పండకుండానే ఎండిపోయింది. పండు తినాలన్న ఆకాంక్ష కు పర్యవసానం ఏమిటి?" అన్నదిసరోజ గంభీరంగా.

ప్రభాకరం మాటాడలేదు.

"ఓర్పుకూడా హద్దులున్నాయి హద్దు మీరిన ఓర్పు అనర హేతువు. మనసు ఎదురుతిరుగుతున్నా, అది సూర్యోదయాన్ని కోరుతున్నా, కనిపెంచినవారి సంతోషం కోసం, సంతృప్తికోసం నా ఆశలనుచంపుకోవాలనుకున్నాను. అందుకు కూడా మీరు

స్వయం కృతం

ద్రోహం చెయ్యలేదు. ఇందులో మేము ద్రోహం చేసిందేముంది?" అన్నది సరోజ.

"ప్రభాకరం! నన్ను నిందించకురా! విశ్వనాధంగారు నాకు ఎలాంటి మహోపకారం చేశారో నీకు తెలీందికాదు. ఆయన కోరిన మీదట ఆయన మాటను త్రోసిపుచ్చలేక పోయాను. అదీగాక సరోజ ఎన్నాళ్ళగానో నామీద మనసు నిలుపుకున్నదన్న విషయం ఆమె నోటిమీదుగానే విన్నప్పుడు స్వార్థమే అను, ద్రోహమే అను, తిరస్కరించటం నాకు చేతకాలేదు." అన్నాను.

ప్రభాకరం కుర్చీలోంచి లేచాడు. మా యిద్దరి వైపూ క్షణకాలం చూశాడు. అతని కనుకొలకుల్లోంచి రెండశ్రు కణాలు జారాయి.

"కాలం నిరంకుశమైనది. మన నిర్ణయాలు నిరాటంకంగా కార్యరూపందాల్చే లోపల పరిణామాలెలా ఉంటాయో ఊహించలేం! నేరం మీదే! మాదికాదు" అన్నది సరోజ.

ప్రభాకరం మౌనంగా, భారంగా అడుగులు వేస్తూ బైట అలుముకుంటున్న చీకట్లోకి సాగిపోయాడు. నేనుగానీ, సరోజగానీ అతన్ని ఆపడానికి ప్రయత్నించలేదు. నా కళ్ళు సజలాలయ్యాయి.

"బాధ పడుతున్నారా?" అనడిగింది సరోజ, లాలనగా.

"వాడి స్థితి తల్చుకుంటే జాలేస్తున్నది. సరూ!" అన్నాను గద్గద స్వరంతో.

"తప్పదు. సృష్టివైచిత్ర్యమే అది. కొందరు బాధల్లో పెరిగి, బాధల్లోనే జీవించి, బాధగానే రాలిపోతారు. మరికొందరు సుఖాల్లో పెరిగి, సుఖాల్లోనే జీవించి సుఖంగానే మరణిస్తారు. ఘోరాన్ని భావాలను స్వయంగా కొని తెచ్చుకుని క్రుంగి కృశించే వారూ వుంటారు. అలాటి వారి కోసం రెండు కన్నీటి కణాలు రాల్చడం కంటె చెయ్యగలిగిందేమీలేదు." అంటూ సరోజ కాఫీ కప్పును నా పెదవుల కందించింది. నా బుగ్గలమీదున్న కన్నీరుమ పైటచెంగుతో తుడుస్తూ!


మద్రాసులో సోవియట్ చలన చిత్రోత్సవం

సోవియట్ చలన చిత్రోత్సవానికి మద్రాసులో ఏప్రిల్ 15వ తారీకున మద్రాసు గవర్నర్ శ్రీ చంద్రారెడ్డి సఫైర్ థియేటర్‌లో ప్రారంభోత్సవం చేశారు. భారతదేశంలోని అయిదు ముఖ్య కేంద్రాలలో జరిగే ఈ చిత్రోత్సవానికి ప్రదర్శనార్థం ఏడు చిత్రాలు ఎన్నికచేసి పంపబడినాయి. వీటితో పాటు వివిధ విషయాలను వివరించే డాక్యుమెంటరీలు కూడా ఈ చిత్రోత్సవ చిత్రాలతోపాటు ప్రదర్శించడం జరిగింది. ఏప్రిల్ 16వ తేదీనుంచి 21వ తేదీ వరకూ ప్రతిరోజూ సఫైర్‌లో పత్రికలవారికీ, మామూలు ప్రదర్శన కృష్ణవేణి థియేటర్‌లోనూ జరిగింది. ఈ చిత్రోత్సవంలో ప్రదర్శించిన చిత్రాలు సోవియట్ యూనియన్ ప్రజల జీవితాన్ని, చరిత్రను, అలవాట్లు మొదలగు వాటిని ప్రతిబింబించే విధంగా చక్కగా ఉన్నాయి. ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ నుంచి సినీ పరిశ్రమ ప్రతినిధులుగా టర్క్మేనియా సినిమాటోగ్రాఫర్ల సంఘం ఛైర్మన్, చిత్రోత్సవంలో ఒకటైన 'ది డెసిసివ్ స్టెప్' చిత్రానికి దర్శకుడు అయిన ఆల్టి కార్లీవ్, దర్శక నిర్మాత అలెగ్జాండర్ రోవ్, "ది ఉమన్ విత్ వైట్ లెవ్స్"లో నటించిన ప్రముఖ సోవియట్ నటి స్వెటా నాసెట్కెవిచ్ నాయా భారతదేశానికి వచ్చారు. వీరిని సినీ పరిశ్రమకు సంబంధించిన అనేక సంఘాలు ఆహ్వానించి సన్మానించాయి.

ది టూ

సోవియట్ చిత్రోత్సవంలో ప్రదర్శింపబడిన ఏడు చిత్రాల్లో ఒకటి 'ది టూ' 1965 లో మాస్కోలో జరిగిన నాలుగవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో, పిల్లల చిత్రాలలో, ఉత్తమ చిత్రంగా ఎన్నికైంది. వాస్తవాన్ని ప్రతిబింబించే చక్కని చిత్రం. ఒక అబ్బాయి ఒక అమ్మాయిచే ఆకర్షింపబడ్డాడు. ఆ అమ్మాయిని మాట్లాడించాలనే ఉద్దేశంతో ఆమెను వెంబడించి పలకరిస్తాడు. ఎక్కడనుంచి ఎక్కడికి? కన్నెత్తి చూసి నవ్వుతుందిగాని సమాధానమ్మాత్రం రాదు. ఆమె అలా నడుస్తూ ఒక యింటి గుమ్మంవద్ద అదృశ్యమవుతుంది. అబ్బాయి రోజూ ఆ అమ్మాయికోసం ఎదురుచూస్తాడు. తర్వాత సర్కస్ స్కూల్‌లో అభ్యాసం చేస్తున్న ఆమెను గమనిస్తాడు. చివరికి సర్కస్ స్కూల్ నుంచి స్నేహితులందరివద్దా సెలవు తీసుకుని ఆమె బయల్దేరుతుంది. ఆ సమయంలోనే ఆ అబ్బాయి, ఆమె మాట్లాడటంలేదని, ఆమెతో యితరులు మాట్లాడటంలేదని, కేవలం సంజ్ఞల ద్వారానే ఒకర్నొకరు అర్థం చేసుకోటం జరుగుతున్నదని గమనిస్తాడు. ఆ అమ్మాయి మూగదని, చెవిటిదని తెల్సుకుని విచారిస్తాడు. ఆమె దురదృష్టానికి బయటికి వచ్చిన ఆ అమ్మాయి కూడా తన దయనీయమైన చూపులను అబ్బాయిపై ప్రసరింపచేస్తుంది. ఓ సందర్భంలో పార్కులోని బెంచీపై వాళ్ళిద్దరూ కూర్చుని ఒకరి భావాల నొకరు కాగితం, పెన్సిల్ సహాయంతో, అర్థం చేసుకుంటారు. అబ్బాయి సెర్జీకి అమ్మాయిపేరు నటాషా అని తెలుస్తుంది. మూడేళ్ళ వయస్సప్పుడు జరిగిన విమానదాడి ఫలితంగా తనకు మాట, వినపడటం కుండాపోయాయని, జోలపాట, విమానాలతో వినవచ్చిన బాంబుల శబ్దాలు తప్ప తన కింకేమీ గుర్తులేదని చెప్తుంది. నటాషా తర్వాత చెవిటి—మూగ కళాకారుల ప్రదర్శనలు జరిగే థియేటర్‌కి సెర్జీని తీసుకువెళ్తుంది. ఆ సమయాన అప్పుడక్కడ 'రోమియో జూలియట్' నాటకం రిహార్సల్ జరుగుతుంటుంది. అనంతరం సెర్జీ తాను పాల్గొంటున్న సంగీత కార్యక్రమానికి నటాషాని ఆహ్వానిస్తాడు. అందులో ఎప్పుడో తాను విన్న విమానదాడులు జరిగేటప్పుడు వచ్చే ధ్వనులు ఒక్కసారిగా వినిపిస్తాయి. క్రమంగా శ్రావ్యమైన ధ్వనులు వినిపిస్తాయి. అది అయిన తర్వాత సెర్జీ నటాషాను పార్కులో కలుసుకుంటాడు. అప్పుడు వాళ్ళిద్దరి చూపులూ నిర్మలంగా ఉంటాయి. వాళ్ళిద్దరు అక్కడనుంచి వెళ్ళిపోతున్నప్పుడు మనకు వినిపించే, వారిరువురికీ సంబంధించిన స్వరమేళనము ఎంత శ్రావ్యంగానూ హృదయాన్ని కదిలించేదిగానూ ఉంటుంది.

బంగారు పతకాన్ని పొందిన ఈ చిత్రంలో నటాషాగా విక్టోరియా ఫియోడరోవా, సెర్జీగా వలెన్‌టిన్ స్మిర్‌నిట్‌స్కీ నటన అత్యంత ప్రతిభావంతంగా ఉంది. ఈ చిత్రానికి దర్శ



'ది టూ'లో విక్టోరియా ఫియోడరోవా, వలెన్‌టిన్ స్మిర్‌నిట్‌స్కీ

చలన చిత్రోత్సవం

కుదు మిక్ హెయిల్ బ్రోస్.

హీలవ్స్‌మీ, హీలవ్స్ మీ నాట్

తాహిర్, జ్రుహోలు పసిపిల్లలుగా ఉన్నప్పుడే వాళ్ల తండ్రులు వారిద్దరికీ, ఒకళ్లనొకళ్లు ప్రేమించుకునేపక్షంలో వివాహం చేయాలని నిశ్చయించుకుంటారు. తాహిర్ జ్రుహో లిద్దరూ చలాకాలం మాస్కోలో విద్యాభ్యాసంచేస్తూ ఉండిపోతారు. తాహిర్ వివాన చోదకుడుగా పరిశోధనలు చేసాలికిరిగి వస్తాడు. జ్రుహో సంగీత పాఠశాలలో చదువుతూ మాస్కోలో ఉంటుంది. వాళ్లిద్దరూ కొన్నాళ్ల తర్వాత తమ తండ్రుల్ని చూడడానికి వాళ్ల గ్రామానికి వస్తారు. అప్పటికే తండ్రి ప్రేమించిన జ్రుహో బాబాయి గఫూర్ కూడా వాళ్లింటికి వచ్చి ఉంటాడు. మూఢ నమ్మకాలుగల వృద్ధుడు గఫూర్, తాహిర్ జ్రుహోలు వివాహం చేసుకోడం యిష్టపడడు. తాహిర్ ముఖ్య స్నేహితురాలైన కుద్రత్‌ని జ్రుహో వివాహం చేసుకోవాలనుకుంటున్నదని గఫూర్ తాహిర్‌కి చెప్తాడు. కుద్రత్ గ్యుల్‌నారాలు ప్రేమించుకున్నారని తెల్సిన అందరూ ఈవార్త విని ఆశ్చర్యపోతారు. ఈ సంగతి తెలిసి తాహిర్ జ్రుహోలు తండ్రులుకూడా ఆశ్చర్యపోతారు. అలాంటి పరిస్థితి ఏర్పడినందుకు జ్రుహో చింతిస్తుంది. ఈజాన్య విద్యాశాలలో తాహిర్ కుద్రత్‌ని కలుసుకుని మాట్లాడతానని వెళ్తాడు. తాను గ్యుల్‌నారాను తప్పితే యింకెవ్వరినీ ప్రేమించలేదని కుద్రత్ చెప్తాడు. ఎవర్ని ఎవరు ప్రేమిస్తున్నారు? ఈ పరిస్థితి ఏర్పడడానికి కారకులెవరు? చివరికి గఫూర్‌బాబాయి అవహేళనకు గురవుతాడు. కానీ అతనంటే ఎవరికీ కోపంలేదు. దంపతులైన తాహిర్, జ్రుహోలు; కుద్రత్, గ్యుల్‌నారాలు సంతోషంలో ఆ విషయమే విస్మరిస్తారు. ఇక యిద్దరు తండ్రులూ తమ కలలు ఫలించినందుకు, అందు కనుకూలమైన పరిస్థితులేర్పడినందుకు ఆనందంలో మునిగిపోతారు. ఇక గఫూర్‌బాబాయి విషయం ఎవ్వరూ పట్టించుకునే దెవరు!

ఈచిత్రంలో జ్రుహోగా స్వెలా, అబ్బాసోవా, తాహిర్‌గా బొగుదర్ జూరుబయేవ్‌లు ప్రశంసనీయంగా నటించారు. చిత్రం విసుగు లేకుండా చక్కగా నడుస్తుంది. కంటికింపైన రంగులు, చక్కని ఛాయాగ్రహణం చిత్రానికి మరింత అందాన్ని చేకూర్చాయి. వీనులవిందైన సంగీతాన్ని ఈచిత్రంలో వినవచ్చు. చిత్రానికి దర్శకుడు శ్రీ ఆలీ ఖమ్రాయేవ్ చక్కని ప్రతిభను కనబరిచారు. ఛాయాగ్రహణం బోరిస్ పెరెదిని నిర్వహించారు. —మాధవ్.

'పార్వతీ'లో [illegible]

సినిమా వార్తలు

అంజలీ పిక్చర్స్

అంజలీ పిక్చర్స్ [illegible] శ్రీ పి. ఆర్. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (మాతృ [illegible]) [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. నిర్మాత—దర్శకుడు—శ్రీ పి. ఆర్. [illegible]

[illegible]

[illegible] [illegible] శ్రీ [illegible]. [illegible] [illegible] [illegible]—[illegible]. [illegible] [illegible]—దర్శకుడు—[illegible]

[illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. నిర్మాత శ్రీ పి. ఆర్. రెడ్డి.

[illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]—[illegible]

ప్రసిద్ధ [illegible]

[illegible] - [illegible]


[illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఈ చిత్రంలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

'[illegible]'లో [illegible] [illegible]





[illegible]

[illegible]

...తెలుగు సినిమాలలో ... [illegible]

హిందీ ... 10 లక్షలూ, ... 3 లక్షలూ ... [illegible]

[illegible]

... తెలుగు సినిమా ... [illegible]

"... ఉంటారు?"

"... ఉంటారు."

"... ?"

[illegible]

1958 లో ... సినిమాలో ... [illegible] ... 1963 లో ... [illegible]

[illegible]

— ఎస్. బాబు శ్రీ

[illegible]

యమునకు ఎదురయిన మొదటి ప్రతిబంధకం 'ఒంటరితనం.' ఈ అంశాన్ని సభ్యతకు భంగం కాకుండా ఎలా విడమరిచి చెప్పాలో తెలియటంలేదు.

యమునకు తల్లీ, తండ్రీ ఉన్నారు. అది వేరే విషయం. అవకాశాలు రావటం అన్నా, కనీసం ఒక గుర్తింపు దశకురావటం అన్నా—కేవలం ఆ అమ్మాయి వ్యక్తిత్వం మీద, స్వంత తెలివి తేటలమీద ఆధారపడి ఉంటాయి.

పెళ్లికాని ఆడది—అందులోనూ వయస్సులో వున్న ఒకమ్మాయి కనిపించిందంటే, చూచిన వారంతా ఎవరి చిత్తానికి తోచినట్లు వారనుకొంటారు. మనుష్యులే రకరకాలు కనుక, వారు వెలిబుచ్చే అభిప్రాయాలు కూడా అన్నే రకాలుగా ఉంటాయి. అందునా క్రమాక్రమాలు, న్యాయాన్యాయాల విచక్షణ లేని సినిమారంగంలో ఒంటరిగా ఒక ఆడది కనపడిందంటే...ఆ తరువాతి సంఘటనలు భగవంతునికే తెలియాలి!

యమున అవివాహిత.. 19 ఏళ్ల కన్య 'జీవితం' మీద ఎన్నో ఆశలు పెట్టుకొని, తారను కావాలని కలలు కంటూ, అవకాశాల కోసం అర్రులు చాచటం అందరు గమనించారు. అందరి దృష్టి ఆఅమ్మాయి మీద పడింది. తనకు తెలిసిన ప్రతి ఫిలిం కంపెనీకి యమున తరచుగా వెళ్ళేది. 'యమున' తెలిసిన కొందరు ఆ అమ్మాయి దగ్గరకే వచ్చేవారు, వేషాలను ఆశపెడుతూ!

"ఇది నిజంగా దురదృష్టం. మనిషిని మనిషిగా బ్రతకనియ్యదు యీ ప్రపంచం .. సినిమాప్రపంచం." అన్నది యమున ఒకసారి మాటల సందర్భంలో!

ఎన్ని పరిస్థితులు ఎదురయినా ఎన్ని ఆటంకాలు వచ్చినా తన ధ్యేయాన్ని, తన లక్ష్యాన్ని విస్మరించలేనని ఆ అమ్మాయి మరీ మరీ చెప్పింది.

.ఒకసారి జరిగిన సంఘటన.

ఆఅమ్మాయి ఒకరోజున, ఒకస్టూడియో దగ్గర నిలబడి వుంది, ఎవరో తెలిసిన వాళ్ల కోసం ఎదురు చూస్తూ. ఆ తెలిసినవాళ్ళు కూడా అంత బాగా తెలిసినవాళ్ళు కారు.

కన్నీటి జల్లులు

(30 వ పేజీ తరువాయి)

అంతకు క్రితం రోజున పరిచయం అయిన ఒకరు, యమునను మర్నాడు స్టూడియో కొస్తే, మేకప్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్ చేయిస్తానని, హీరోయిన్ చేస్తానని మాటిచ్చారు. పాపం, యమున యీ జీవితాన్ని ఆరంభించిన కొత్తరోజులవి! తెల్లటివన్నీ పాలేననీ, నల్లటివన్నీనీరేననుకొని,ఆ అమ్మాయి ఆశించిన రోజులవి... అనుకొన్నట్లు, ఆయనెవరో—పెద్దమనిషిట — స్టూడియో వచ్చారట! మేకప్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్ల కోసం ఎదురు చూస్తున్న యమున ఆయన ధోరణి చూచి ఒకసారి నిరాశ చెందింది. ఆశలన్నీ భగ్గున మండిపోయాయి. ఆరోజుకు మేకప్ టెస్ట్, స్క్రీన్‌టెస్ట్ లేవనీ, మరో రోజు పెట్టుకొందామన్న ఆయన, ఆ అమ్మాయిని అదోలాచూడటం మొదలెట్టారు. యమునకు మొదట్లో, సందేహం వెయ్యక పోయినా, క్రమేణా ఆయన మీద అనుమానం వచ్చింది. తనతో రమ్మన్నారట... కలిసి భోజనం చేద్దామన్నారట...ఈ సంగతంతా యమున ఎంతో బాధతో, కనుకొలుకుల్లో కన్నీటిని దాచుకొంటూ చెప్పింది.

మదరాసులో సినిమాలో చేరాలని కాలు పెట్టిన ప్రతివారికీ యీ సమస్య ఎదురవుతూనే వుంటుంది. చిన్నచిన్న వేషాలు వేసే పదిమందితో యిదే సంగతి కదిపాను.దాదాపు యిలాంటి సమాధానాలే చెప్పారు.

* * *

అయితే, యీనాడు మదరాసులో వుంటూ, సినిమాల్లో కొద్దోగొప్పో వేషాలు వేస్తున్న వారి నిజమైన స్థితిగతులేమిటి అన్న ప్రశ్నకు సమాధానం ఎంతో దుర్భరమైనది.

మదరాసులో కాలుపెట్టిన ప్రతి అమ్మాయి సినిమా తార కాలేదు. నాలుగురాష్ట్రాలు — ఆంధ్ర, మద్రాసు మైసూరు కేరళ రాష్ట్రాలనుంచి అమ్మాయిలు యిక్కడికొస్తారు సినిమాల్లో చేరాలని.

వీరిలో కొందరు యిక్కడికి రావటం (యమునలా కాకుండా) చాలా చిత్రంగా జరుగుతుంది. వీరందరికీ సినిమాల్లో చేరాలని ఎంత ఆకాంక్ష, ఆశ వున్నా.. వీళ్ళవూరి పరిస్థితులు అందుకు అనుకూలంగా వుండవు. కొందరికి యిళ్లలో ఎన్నో యిబ్బందులుంటాయి. కొందరికి పెళ్లిళ్ళు కావు. మరికొందరు చిన్నతనం నుంచే గాడితప్పిన జీవితాలకు అలవడి, వింత వింత సాంగత్యాలతో జీవయాత్ర చేస్తుంటారు. ఇలాంటి వారందరికీ మదరాసు ఒక స్వర్గం.. యిదో 'అన్నపూర్ణ' అనీ, ఏ చీకుచింతా లేకుండా బ్రతక వచ్చుననే ఆశతో కొందరు ఒంటరిగా, మరికొందరు జంటలుగా వస్తారు. జంటలుగా వచ్చిన జంటలు ఎన్నోనాళ్ళు నిలవ్వు. గోరువంక ఎగిరిపోవటంతో, 'చిలక'కు సమస్యలే మిగులుతాయి. తాను ఎగిరిపోలేదు. ఎక్కడికని వెళుతుంది? ఏమొహం పెట్టుకొని యింటికి వెళుతుంది? ఇంటికి వెళ్ళి, నలుగురిలో తలెత్తుకుని జీవించలేని స్థితిలో వుండటం కంటే, మదరాసు లాంటి వూళ్లోనే ఏదో పాటుపడటం. మంచిదనే నిర్ణయాని కొస్తారు...?

ఈ నియమం కేవలం కొత్తవారికే వర్తించదు. ఈనాడు ఘనులమనీ, కళాకారులమనీ, నటీమణులమనీ చెప్పుకునే వారిలో కొందరు చెప్పే కబుర్లు చాలా వరకు అసత్యాలే. కాన్వెంటుల్లో చదివామనీ, 'కళారాధన' కోసం చదువు విడిచి యీ రంగానికి వచ్చామని అనే చాలామందికి కళ అంటే తెలియదు, 'కాన్వెంటు' ఎలా వుంటుందో అంతకన్నా తెలియదు. చాలా మంది జీవితం ఒకే రకంగా మొదలవుతుంది. వారి వారి అదృష్టాన్ని బట్టి, ప్రాభవాలని బట్టి ఆదరించిన "ఘనులను" బట్టి వారి 'ప్రగతి' మారిపోయుంటుంది.

* * *


"ఈ మహానగరంలో జీవయాత్ర చేయ్యటం కష్టం. కాలు కదిపితే ఖర్చు. డబ్బులేనిది దమ్మిడీకి చెల్లం" అంటుంది యమున.

కొత్తవారి ఆదాయవ్యయాలు వీటికి మార్గాలు వచ్చే సంచికలో.... !


(సశేషం)

శ్రీ శంభు ఫిలింస్ వారి
సమర్పణ!

తెలుగు సంస్కృతికీ
నాగరికతకూ నుడికారము
దిద్దిన తొలి తెలుగు చక్రవర్తి







శ్రీకాకుళ
ఆంధ్రమహావిష్ణు
కథ



నిర్మాత : దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి . దర్శకత్వం : ఎ.కె.శేఖర్

కథ, మాటలు, పాటలు : పింగళి నాగేంద్రరావు . సంగీతం : పెండ్యాల

పుస్తకాలు

లాల్ బహాదూర్ శాస్త్రి జీవిత చరిత్ర

శ్రీ బాలాంత్రపు శ్యామలరావు రచించిన 'లాల్ బహాదూర్ శాస్త్రి జీవిత చరిత్ర' మా కార్యాలయం చేరినది శాంతికోసం ప్రధానిగా ఉన్న పద్దెనిమిది నెలలు కృషిచేసి ఆ ప్రయత్నంలోనే తాష్కెంటుక వెళ్ళి తాష్కెంట్ ఒప్పందంపై చేసిన సంతకం తడి ఆరకముందే హఠాన్మరణంపాలైన భారతరత్న లాల్‌బహదూర్ శాస్త్రి జీవిత చరిత్రను ఈ పుస్తకంలో సంగ్రహంగా పొందుపరచారు. ఈ పుస్తకాన్ని కీర్తిశేషులైన లాల్‌బహదూర్ శాస్త్రికే అంకిత మిచ్చారు రచయిత.

24 పేజీలు, వెల 50 పైసలు. ప్రతులకు : తెలుగు వెలుగు ప్రచురణలు, అమలాపురం, తూ. గో. జిల్లా.

కాలదోషం

శ్రీ గోరంట్ల రాఘవకవిరచించిన కాలదోషం రెండవ భాగం మా కార్యాలయం చేరింది సామాన్య ప్రజలకు గూడా సులభంగా అర్థమయే రీతిలో సాంఘిక దురాచారములను ఆధునిక జీవితంలోని మృగతృష్ణలను చక్కగ సహజంగా బయటపెట్టే రీతిలో నున్న గేయములు ఇందులో కలవు.

28 పేజలు, వెల 50 పైసలు. ప్రతులకు గోరంట్ల రాఘవకవి, గార (పోస్ట్) ఇలె ందు తాలూకా.

వెంకటేశ్వరా!

శ్రీ బూరెల సత్యనారాయణమూర్తి రచించిన 'వెంకటేశ్వరా!' మా కార్యాలయం చేరింది. ఈ వెంకటేశ్వర శతకం పాఠకులలో భక్తిని రేకెత్తించేవిధంగా చక్కని పద్యములతో నొప్పుచున్నది. ఇందులో 108 పద్యములున్నవి.

వెల . రూపాయి. ప్రతులకు . రామమోహన బుక్ డిపో, సికింద్రాబాద్.

విజయవిపంచి

బాపట్ల కళాశాల ప్రణాళికా వేదిక ప్రచురించిన విజయ విపంచి గేయసంపుటి) మా కార్యాలయం చేరింది. ఇందులో యీనాటి అత్యవసర పరిస్థితిలో యువతీ యువకులకు కర్తవ్యాన్ని ప్రబోధించే రీతిలో విద్యార్థులు, ఉపన్యాసకులూ రచించిన పది గేయాలున్నవి. ప్రతులకు ప్రణాళికా వేదిక, బాపట్ల కళాశాల, బాపట్లకు వ్రాయాలి.

ఈరోజు నుండి నేనూ ఒక టైలర్నే

రచయిత, పబ్లిషరు శ్రీగోగినేని పున్నారావు చౌదరి, మోపర్రు. (తెనాలి తాలూకా) మూల్యము రు. 8—00.

ప్రజలందరికీ దర్జీ పని నేర్పాలనే ఉద్దేశంతో పున్నారావు చౌదరిగారు పై పుస్తకాన్ని వెలువరించారు. ఇందులో పాఠకుల, అభిమానుల ప్రశంసలు, దర్జీ పని నేర్చుకొనటానికి సిద్ధంగా ఉన్న శిష్యులు గురువులవద్ద నడుచుకోదగిన విధానాలని సూచించే సంభాషణలు, ఉదంతాలు, దర్జీపని ప్రారంభంలో నేర్చుకోదగిన చిట్కాలను, కుట్టు పని జ్ఞానం కుషర్టు లనిర్మాణం చేశాకా తెలుసుకోదగిన వివరాలుఉన్నాయి. ప్రతివస్త్రానికీ కావలసిన బొమ్మలు వేశారు. దర్జీపనిమీద ఆసక్తి ఉన్న వారందరికీ ఉపయోగకరంగా ఉండతగిన ఈ గ్రంథములో ఆవృత్తికి సంబంధించిన పరిభాషని వివరించే భాగం ఒకటి ఉంటే ఇంకా బాగుండేది.

ఎ. పి. రావు

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press, 6&7 Thambu chetty Street, Madras-1. Phones Editorial, 21747; Other depts 29766. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



